# మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శుక్రవారం, 24 జనవరి 2025 సంపుటి: 9 సంచిక: 30 పేజీలు: 12 వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA







## దావోస్ నుంచి తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం



# 16 కంపెనీలు.. 1,78,950 కోట్లు

పెట్టుబడుల ఆకర్షణలో మన రికార్డు

- ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించి కంపెనీల రాక
- గతేడాదితో పోలిస్తే ఈసారి మూడింతల రైజింగ్
- రేవంత్ సర్కారు తెచ్చిన సరళతర పారిశ్రామిక విధానం, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీల వల్లే దిగ్గజ సంస్థల భారీ స్పందన


**49,500 ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**



### ఏ కంపెనీ.. ఎంత పెట్టుబడి?

దావోస్‌లో సీఎం రేవంత్ నేతృత్వంలోని మంత్రి శ్రీధర్‌బాబు, తదితరులతో కూడిన తెలంగాణ రైజింగ్ టీం చేసిన కృషి ఫలించింది. మొత్తం 16 కంపెనీలు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టి వేల సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మూడు రోజుల్లో మొత్తంగా ఏ కంపెనీ.. ఎంత పెట్టుబడి పెడుతుంది.. దాని వల్ల ఎన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న అంచనాలు వెలువడ్డాయి. వాటి వివరాలు.. 2లో

హైదరాబాద్, జనవరి 23 (మనం న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన విజయవంతంగా పూర్తైంది. దావోస్‌లో తెలంగాణకు పెట్టుబడుల వెల్లువెత్తాయి. మూడు రోజుల దావోస్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ పలు దిగ్గజ కంపెనీల అధిపతులతో సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారిని కోరారు. దీంతో సీఎం రేవంత్ కృషి ఫలితంగా పెట్టుబడుల సమీకరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సరికొత్త రికార్డు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడులను ఆకర్శించింది. దేశ విదేశాలకు చెందిన 16 ప్రముఖ కంపెనీలు రాష్ట్రంలో మొత్తం దాదాపు రూ.1,78,950 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు కీలక ఒప్పందాలు కుదిరాయి. కాగా, ఈ కొత్త ఒప్పందాలతో రాష్ట్రంలోని 49 వేల 500 మందికి ఉద్యోగ, ఉపాధి ...మిగతా 2లో



### అల్లు అర్జున్ అరెస్టు సబబే

దావోస్‌లో రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 23 (మనం న్యూస్): దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై మరోసారి స్పందించారు. పుష్ప 2 విడుదల సందర్భంగా ...మిగతా 2లో

పటాన్‌చెరువు కాంగ్రెస్‌లో కల్లోలం

## రోడ్డెక్కిన కాంగ్రెస్ లొల్లి

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై మెరుపు దాడి

- ఫర్నీచర్ ధ్వంసం.. బాహాబాహి
- సీఎం రేవంత్ ఫోటో ఏర్పాటు
- మహిపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధానికి ప్రయత్నం
- ఖండించిన ఎమ్మెల్యే.. చేతకాక కాదంటూ వార్నింగ్
- హస్తం గూటికి చేరి బీఆర్ఎస్‌కు పని చేస్తున్నారని కాట ఆరోపణ




హైదరాబాద్ 23, (మనం న్యూస్): పటాన్‌చెరువు కాంగ్రెస్ పార్టీలో కల్లోలం రేగింది. గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంపై అదే పార్టీకి చెందిన కాట శ్రీనివాస్ నేతృత్వంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫర్నీచర్ ధ్వంసం కాగా, అద్దాలు పగిలిపోయాయి. బీఆర్ఎస్ నుంచి గెలిచి హస్తం గూటికి చేరిన ఎమ్మెల్యే గూడెం బీఆర్ఎస్‌కు పనిచేస్తున్నారని ఆరోపిస్తూ కాట శ్రీనివాస్ వర్గీయులు పటాన్‌చెరువు అంబేద్కర్ సెంటర్‌లో ఆయన దిష్టిబొమ్మ దగ్ధానికి ప్రయత్నించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లోని కుర్చీలను ధ్వంసం చేశారు.దీంతో ఇరు వర్గాల నేతలు బాహాబాహీకి దిగారు. పోలీసులు కాట వర్గీయుల ప్రయత్నాన్ని అడ్డుకుని నిరసనకారులను చెదరగొట్టారు. దీంతో పోలీసులకు, కాట వర్గీయులకు తీవ్రవాగ్వాదంతో ...మిగతా 2లో



### మార్చి 6 నుంచి పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్, మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల తేదీలను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మార్చి 6వ తేదీ నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రతి రోజు మధ్యాహ్నం 1.15 ...మిగతా 2లో

## దేశంలో 99.1 కోట్ల మంది ఓటర్లు



ఢిల్లీ: దేశంలో ఓటర్ల సంఖ్య 99.1 కోట్లకు చేరుకుంది. ఇది త్వరలోనే 100 కోట్లకు చేరుకోనుంది. దీంతో బిలియన్ ఓటర్లున్న దేశంగా భారత్ రికార్డు సృష్టించనుంది. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవం నేపథ్యంలో బుధవారం ఎన్నికల సంఘం ఓటర్ల వివరాలను వెల్లడించింది. గత ఏడాది జరిగిన లోక్సభ ఎన్నికల సందర్భంగా 96.88 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. ఆ సంఖ్య ఈ ఏడాదికి వచ్చే సరికి భారీగా పెరిగింది.

మొత్తం ఓటర్లలో 21.7 కోట్ల మంది 18-29 ఏళ్ల మధ్య వయసున్న యువత ఉన్నారు. 2024తో పోలిస్తే 2025లో స్త్రీ, పురుష ఓటర్ల నిష్పత్తిలో తేడా కూడా తగ్గిపోయింది. 24లో ప్రతి వెయ్యిమంది పురుష ఓటర్లకు 948 మంది మహిళలుండగా.. 25 నాటికి అది 954కు పెరిగింది. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లకు చేరుకుంది.

కృష్ణా జలాల కేటాయింపు కేసు

## ఫిబ్రవరిలో విచారిస్తాం



ఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారంలో దాఖలైన పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల విషయంలో ఇవాళ సర్వోన్నత న్యాయస్థానంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేయడంతో.. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కృష్ణా ...మిగతా 2లో


### రాహుల్ గాంధీకి అస్వస్థత

హైదరాబాద్, మనం ప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర అనారోగ్య కారణాలతో ఆయన గురువారం నాడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్‌లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం నాడు ...మిగతా 2లో

తగ్గనున్న పింఛను

## 30 శాతం మేర తగ్గొచ్చు!

పెన్షనర్లలో పెరుగుతున్న ఆందోళనలు



హైదరాబాద్: అసలే అంతంత మాత్రంగా ఉన్న పెన్షన్ మరింత తగ్గనుంది. కొద్ది కాలంగా దీనిపై ఊహాగాలు కొనసాగుతూ పింఛనుదారుల్లో ఆందోళనను పెంచుతున్న విషయం తెలిసిందే. గురువారం ఈపీఎఫ్ఓ పింఛను లెక్కింపు విధానంపై ఇచ్చిన స్పష్టతతో తగ్గింపు ఖాయమే అన్న విషయం తేలిపోయింది. కొత్త లెక్కల ప్రకారం చూస్తే ...మిగతా 2లో

### జూట్ మద్దతు ధర రూ.315 పెంపు

ఢిల్లీ: ముడి జనపనార (జూట్) కనీస మద్దతు ధరను 2025-26 మార్కెటింగ్ సీజన్లో క్వింటాలుకు రూ.315 మేర పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. 2025-26 సీజన్కు ముడి జూట్ (టీడీ-3 రకం) క్వింటాలు ధరను రూ.5,650గా ఖరారుచేశారు. ఇది సాగువ్యయం కంటే 66.8% అదనమని కేంద్ర వాణిజ్య, ...మిగతా 2లో

## మీ పోస్టులు.. దొంగలకు పిలుపులు

- సోషల్ మీడియాలో ఇంటి చిరునామా పెట్టొద్దు
- వ్యూస్ కోసం హోం టూర్స్ వద్దు

2



### భద్రతా దళాలకు దొరికిన మావోయిస్టుల ఆయుధాగారం

భారీగా పేలుడు సామగ్రి స్వాధీనం

ఖమ్మం, జనవరి 23 (మనం న్యూస్): ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలోని దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత చురుగ్గా కొనసాగుతున్న విషయం పాఠకులకు విదితమే. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో పదుల సంఖ్యలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో నేలకొరుగుతున్నారు. దీనిలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో గురువారం 203 కోబ్రా ...మిగతా 2లో

## హైదరాబాద్‌లో హాకర్స్ పాలసీ

కూల్చివేతలతో తెరపైకి ఫుట్‌పాత్‌ల సమస్య

- 2006లో పాలసీ అమలుకు చర్యలు
- రెడ్, గ్రీన్, అంబర్ జోన్ల గుర్తింపు
- అప్పట్లో గుర్తింపు కార్డుల జారీ



3

# ఏ కంపెనీ.. ఎంత పెట్టుబడి..?

**1.** సన్ పెట్రో కెమికల్స్ : భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు.. 7వేల ఉద్యోగాల కల్పన.
**2.** అమెజాన్ వెబ్ సర్వీసెస్: ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు. రూ.60,000 కోట్ల భారీ పెట్టుబడి.
**3.** కంట్రోల్ ఎస్ : అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్. రూ. 10,000 కోట్ల పెట్టుబడితో 3,600 మందికి ఉపాధి
4. జేఎస్ డబ్ల్యూ: రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు.
5. స్కైరూట్ ఏరో స్పేస్: తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు. రూ.500 కోట్ల పెట్టుబడులు
6. మేఘా ఇంజినీరింగ్ మూడు కీలక ఒప్పందాలు:2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్. రూ.15000 కోట్ల పెట్టుబడులు, 5,250 మందికి ఉపాధి.
7. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్: హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్సీఎల్ కొత్త క్యాంపస్. 5వేల మందికి ఉపా
8. విప్రో: హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ. గోపన్‌పల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్. 5వేల మందికి ఉద్యోగాలు.
9. ఇన్ఫోసిస్: హైదరాబాద్లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్. రూ.750 కోట్ల పెట్టుబడులు.. 17,000 ఉద్యోగాలు.
10. యూనిలివర్ కంపెనీ: కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు. దాదాపు వెయ్యి ఉద్యోగాలు.
11. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్: హైదరాబాద్లో అత్యాధునిక డేటా సెంటర్ ఎర్పాటు. 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు. రూ.15,000 కోట్ల పెట్టుబడులు
12. ఉర్సా క్లస్టర్స్: అమెరికాకు చెందిన కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక ఆర్టిఫీషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ. 5000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.
13. బ్లాక్ స్టోన్: ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్ స్టోన్ హైదరాబాద్లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. 4,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.
14.అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ): అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రూ.7,000 కోట్ల పెట్టుబడులు.
15. ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్: ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుగా హైదరాబాద్లో నూతన కార్యాలయం ఏర్పాటు.
16. సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్: సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది.

# 16 కంపెనీలు.. రూ.1,78,950 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాలలో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. తెలంగాణ ఏర్పాటు తరువాత రికార్డు స్థాయిలో పెట్టుబడుల ఒప్పందాలు జరగడం గమనార్హం. గత ఏడాది జనవరిలో సీఎం రేవంత్ బృందం జరిపిన పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అయితే, గతేడాదితో పోలిస్తే ఈసారి పెట్టుబడులు మూడింతలు పెరిగాయని చెప్పవచ్చు. గురువారం దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్న సీఎం రేవంత్ బృందం స్వరాష్ట్రానికి పయనమైంది. శుక్రవారం హైదరాబాద్‌కు తెలంగాణ రైజింగ్ బృందం చేరుకోనుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో దావోస్ పర్యటనలో కుదుర్చుకున్న ఒప్పందాల వివరాలు. సన్ పెట్రో కెమికల్స్ రూ.45 వేల కోట్ల పెట్టుబడులతో భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్‌కర్నూలు,మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు చేయనుంది. ఈ కంపెనీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని 7000 మందికి ఉపాధి లభించనుంది. అమెజాన్ వెబ్ సర్వీస్ రూ.60000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇందులో భాగంగా ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డాటా సెంటర్ల ఏర్పాటుతో భారీగా ఉద్యోగాల కల్పనకు అవకాశం కలుగనుంది. కంట్రోల్ ఎస్ సంస్థ రూ.10000 కోట్ల పెట్టుబడులతో రాప్రష్టంలో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనుంది. 400 మెగావాట్ల సామర్థ్యంతో 3600 మందికి ఉపాధి లభించనుంది.




అలాగే, జేఎస్‌డబ్ల్యు సంస్థ రాష్ట్రంలో మానవరహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్‌ను నెలకొల్పనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలకంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులతో 200 ఉద్యోగాలు రానున్నాయి. స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ యూనిట్‌ను రూ.500 కోట్లతో ఏర్పాటు చేయనుంది. ఇక ప్రముఖ మేఘా ఇంజనీరింగ్ సంస్థతో తెలంగాణ రైజింగ్ బృందం మూడు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్టును నెలకొల్పనుంది. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టమ్ ప్రాజెక్టుతో పాటు అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్ ఏర్పాటుకు సంస్థ రూ.15000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 5250 మందికి ఉపాధి కల్పన జరుగనుంది. కాగా, ఇప్పటికే హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ ప్రాంతంలో హెసిఎల్ టెక్ సెంటర్‌ను నడుపుతున్న హెచ్‌సిఎల్ సంస్థ అదే ప్రాంతంలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మరో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. దీంతో 5000 మంది ఐటీ నిపుణులకు ఉపాధి లభించనుంది. హైదరాబాద్‌లో ఇప్పటికే కార్యాలయాన్ని కలిగి ఉన్న విప్రో సంస్థ కంపెనీ విస్తరణ చేపట్టనుంది. గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్ నెలకొల్పడం ద్వారా కంపెనీ 5000 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఇక హైదరాబాద్‌లో ఇప్పటికే కార్యాలయం కలిగి ఉన్న టెక్కీ దిగ్గజం ఇన్ఫోసిస్ తన క్యాంపస్‌ను విస్తరించనుంది. రూ.750 కోట్ల పెట్టుబడితో పోచారం ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్‌ను నెలకొల్పడం ద్వారా 17000 మందికి ఉద్యోగాలను కల్పించనుంది. ఇక రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో భాగంగా తొలి బోణీ కొట్టిన యూనిలివర్ కంపెనీ కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్‌ను నెలకొల్పనుంది. దీని ద్వారా దాదాపు 1000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించబడతాయి.

# అల్లు అర్జున్ అరెస్టు సబబే

(మొదటి పేజీ తరువాయి)
సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ అరెస్టయి ఆ తరువాత బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటన, తదనంతర పరిణామాలు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగానే తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. తాజాగా దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ ఆంగ్ల మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు మరోసారి స్పందించారు. తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ నేరుగా బాధ్యుడు కాదు కదా అని ప్రశ్నించగా, రెండు రోజుల ముందు అనుమతి కోసం వస్తే పోలీసులు నిరాకరించారు. అయినా థియేటర్ వద్దకు ఆయన వచ్చారు. ఈ క్రమంలో భారీగా అభిమానులు తోసుకుని రావడంతో ఆయనతో వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది వారిని తోసేశారు. ఆ తొక్కిసలాటలో ఒకరు చనిపోయారు. ఒక మనిషి చనిపోవడం ఆయన చేతుల్లో లేకపోవచ్చు. ఒక మహిళ చనిపోతే 10-12 రోజులు బాధిత కుటుంబాన్ని పట్టించుకోలేదు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోయింది అని సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు.

# 30 శాతం మేర తగ్గొచ్చు!

(మొదటి పేజీ తరువాయి)
వచ్చే పెన్షన్లో భారీగా కోతపడనుంది. అధికపింఛను అర్హతలేని ఈపీఎఫ్ఓ పెన్షనర్లకు వర్తింపచేస్తున్న లెక్కింపు విధానాన్నే.. అధిక పింఛను అర్హులకు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఉద్యోగుల పెన్షన్ స్కీం పేరా-12లోని నిబంధనల ప్రకారం 2014 సెప్టెంబరుకు ముందు సర్వీసుకు పార్ట్-1, 2014 సెప్టెంబరు నుంచి పదవీ విరమణ వరకు పార్ట్-2 కింద లెక్కించి తుది పింఛను ఖరారు చేయనుంది. ఈ విధానానికి కేంద్ర కార్మికశాఖ ఆమోదం తెలిపినట్లు ఈపీఎఫ్ఓ ప్రకటించింది. ఈపీఎఫ్ఓ పింఛను విభాగ అదనపు కేంద్ర భవిష్యనిధి కమిషనర్ చంద్రమౌళి చక్రవర్తి దీనిపై ఆదేశాలు జారీ చేశారు.

**30 శాతం కన్నాఎక్కువే తగ్గొచ్చు**

పార్ట్-1, పార్ట్-2 కింద లెక్కించడంతో 30 శాతానికి పైగా పింఛను కోత పడనుంది. గరిష్ఠ వేతన పరిమితి రూ.6,500 నుంచి రూ.15వేలకు పెంచినప్పుడు ఈపీఎఫ్ఓ ఈ నిబంధనను తెరపైకి తెచ్చింది. 2014 సెప్టెంబరు 1కి ముందు చివరి ఏడాది సగటు వేతనం, మొత్తం సర్వీసు కలిపి పింఛను లెక్కించే విధానం అమల్లో ఉండేది. గరిష్ఠ వేతన పరిమితి పెంపు తరువాత చివరి ఐదేళ్ల సగటు వేతనాన్ని తీసుకుని లెక్కించేలా ఉద్యోగుల పెన్షన్ స్కీంకు సవరణ చేసింది.

తర్వాత ఐదేళ్ల సగటు కాకుండా దామాషా పేరిట పార్టుల విధానాన్ని తెచ్చింది. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి 2014 సెప్టెంబరు 1 నాటికి సర్వీసు కాలానికి అప్పటి వార్షిక సగటు వేతనంపై ఆ సర్వీసు ప్రకారం లెక్కించి పార్ట్-1గా ఖరారు చేస్తోంది. 2014 సెప్టెంబరు 1 తర్వాత పదవీ విరమణ నాటికయ్యే సర్వీసుకు చివరి ఐదేళ్ల సగటుతో పింఛను ఖరారుచేసి పార్ట్-2గా లెక్కిస్తోంది. ఈ రెండూ కలిపి పూర్తి పింఛనుగా ఇస్తోంది.

**పూర్తిపింఛను చెల్లించాలని డిమాండ్...**

పింఛను నిధికి నగదు జమ చేస్తున్నప్పుడు గరిష్ఠ వేతన పరిమితి ప్రస్తావన లేనందున పార్ట్-1, 2 కాకుండా 2014 సెప్టెంబరు1కు ముందు ఉన్న నిబంధన అమలు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మరోపక్క ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయాల అధికారులు నిబంధనలకు లోబడి వెంటనే దరఖాస్తుల పరిష్కారాన్ని వేగంగా చేపట్టాలని ఈపీఎఫ్ఓ కేంద్ర కార్యాలయం సూచించింది. అధిక పింఛను ఖరారైన తరువాత పింఛనుదారు అందుకునే పెన్షన్ బకాయిలపై టీడీఎస్ వర్తిస్తుందని వెల్లడించింది.

# రోడ్డెక్కిన కాంగ్రెస్ లొల్లి

(మొదటి పేజీ తరువాయి)
తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు తప్పడంతో వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేశారు. కాగా, క్యాంపు కార్యాలయంపై కాట వర్గీయుల దాడిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. దాడులు చేయడం తనకు చేతకాక కాదంటూ వార్నింగ్ ఇచ్చారు. ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా, రెండు రోజుల క్రితం రెండు వర్గాలుగా విడిపోయిన కొత్త గూడెం నేతలు గాంధీభవన్‌లో పరస్పరం ముష్టిఘాతాలకు దిగిన నేపథ్యంలో గాంధీభవన్ వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

# మార్చి 6 నుంచి పదో తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)
నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను గంటన్నర వ్యవధిలోనే నిర్వహించనున్నారు. ఇక ఎస్సెస్సీ వార్షిక పరీక్షలను మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

ప్రీ ఫైనల్ పరీక్షల తేదీలివే..

మార్చి 6 - ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 7 - సెకండ్ లాంగ్వేజ్
మార్చి 10 - థర్డ్ లాంగ్వేజ్
మార్చి 11 - మ్యాథమేటిక్స్
మార్చి 12 - ఫిజికల్ సైన్స్
మార్చి 13 - బయోలాజిక్ సైన్స్
మార్చి 15 - సోషల్ స్టడీస్

# భద్రతా దళాలకు దొరికిన మావోయిస్టుల ఆయుధాగారం

(మొదటి పేజీ తరువాయి)
బెటాలియన్, సీఆర్పీఎఫ్ 131 బెటాలియన్ ఆధ్వర్యంలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఆపరేషన్ కొనసాగుతున్న క్రమంలో మావోయిస్టుల ఆయుధ డంప్ బయటపడింది. ఇందులో మెటగూడెం, డ్యూలర్ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాల తయారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. 203 కోబ్రాకు చెందిన 5 బృందాలు, సీఆర్పీఎఫ్ 131 బెటాలియన్‌కు చెందిన ఏ, డీ కంపెనీలు కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మెటగూడెం గ్రామం నుంచి 1.5 కిలోమీటర్ల దూరంలో ఒక గుహను తొలుత భద్రతా బలగాలు కనిపెట్టాయి. అందులోని ఆయుధశాలలో ప్యాక్ చేసిన 21 ఐఈడీలు, బహుళ బారెల్ గ్రెనేడ్ లాంచర్ బాంబులు, ఒక జనరేటర్ సెట్, లేత్ మెషిన్ ఉపకరణాలు, భారీ పరిమాణంలో పేలుడు తయారీ పదార్థాలు, తుపాకీ తయారీ పరికరాలు, వైద్య సామగ్రి ఉన్నాయి. ఇంత పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు పెద్ద ఎదురుదెబ్బ అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక సీనియర్ భద్రతా అధికారి అన్నారు. 203 కోబ్రా నుంచి ప్రత్యేక డాగ్ స్క్వాడ్, బాంబు గుర్తింపు బృందాలు వీటిని గుర్తించాయని ఆయన తెలిపారు.

# మీ పోస్టులు.. దొంగలకు పిలుపులు

- **వ్యూస్ కోసం హోం టూర్స్ వద్దు**
- **ఊరికి పోతున్నమంటూ రాయొద్దు**
- **ప్రజలకు తెలంగాణ పోలీసుల సూచన**

**హైదరాబాద్:** సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో నేరగాళ్లు దీన్ని కూడా తమకు ఒక అవకాశంగా మలచుకుంటున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే చాలా మంది తమకు సంబంధించివి ఎప్పటికప్పుడు అప్‌డెట్ అంటు పోస్టులు చేస్తుంటారు. తమ స్టేటతోపాటు తాము ఏం చేస్తున్నదీ, ఎక్కడికి వెళ్తున్నదీ వంటివి మెసేజ్‌లు పెడుతుంటారు. ఇలాంటి వాటిని నేరగాళ్లు తమకు అనుకూలంగా మలచుకునే అవకాశం ఉందని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు సూచిస్తున్నారు.

సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పోస్ట్ చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలంటున్నారు. వ్యూస్ (వీక్షణలు), లైక్స్ కోసం దినచర్యను పోస్ట్ చేయవద్దని, ముఖ్యంగా ఊరెళ్తున్నామంటూ పోస్టులు చేయడం యమ డేంజర్ అంటూ 'ఎక్స్' ద్వారా పోలీసులు సూచిస్తున్నారు. యూట్యూబ్, ఇన్‌స్టా గ్రామ్‌లలో వ్యూస్ కోసం హోంటూర్స్ (ఇంటిని చూపించడం) చేయవద్దని, సోషల్ మీడియాలో ఇంటి చిరునామాను బహిర్గతం చేయవద్దని పోలీసులు పేర్కొంటున్నారు.

# జూట్ మద్దతు ధర రూ.315 పెంపు

(మొదటి పేజీ తరువాయి)
పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ విలేకరులకు వెల్లడించారు. 2014-15లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి క్వింటాలు ధర రూ.2,400 ఉండేదని, ప్రస్తుత ధర.. దానికంటే 2.35 రెట్లు అధికమని తెలిపారు. ఉత్పత్తి వ్యయంపై రైతులకు సగటున 66.8% మేర లాభం వస్తుందని చెప్పారు.

**జాతీయ ఆరోగ్య మిషన్ పొడిగింపు**

జాతీయ ఆరోగ్య మిషన్ను మరో ఐదేళ్లు పొడిగించాలని కూడా క్యాబినెట్ నిర్ణయించింది. ఈ మిషన్ వల్ల గత పదేళ్లలో దేశవ్యాప్తంగా కోట్లమంది ప్రజలు ప్రయోజనం పొందారని గోయల్ చెప్పారు. ఆరోగ్య రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో పురోగతిని క్యాబినెట్ సమీక్షించింది. దీనికి మరో రెండేళ్ల గడువును ఇచ్చేందుకు సమ్మతించింది. 2030 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను ముందే చేరుకోగలమని అధికారులు నివేదించారు. మాతాశిశు సంరక్షణ, వ్యాధుల నిర్మూలన, వైద్యరంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివాటిలో చెప్పుకోదగ్గ అభివృద్ధి కనిపిస్తోందని అధికారిక ప్రకటన తెలిపింది.

# ఫిబ్రవరిలో విచారిస్తం

(మొదటి పేజీ తరువాయి)
ట్రైబ్యునల్‌కు సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు 2014కు ముందే పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల వ్యవహారాన్ని తేల్చాలని 2023 అక్టోబరులో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతుకుముందే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్ను ఆశ్రయించింది. తెలంగాణ భూభాగంలోనే కృష్ణా నది ఎక్కువగా ప్రవహిస్తోందని.. అందుకని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాలని ట్రైబ్యునల్ను కోరింది. లేదంటే వ్యవహారం తేలే వరకు రెండు రాష్ట్రాలకు 50శాతం చొప్పున నీటి కేటాయింపులు చేయాలని ట్రైబ్యునల్లో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ను ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్ విచారణ కొనసాగుతుండగానే మరోసారి కృష్ణా ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఫిబ్రవరి 19 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్ వాదనలు విని తీర్పు ఇవ్వాలని ఏపీ కోరింది. అందుకు అనుగుణంగా స్పందించిన ధర్మాసనం.. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2 గంటలకు వాదనలు వింటామని తెలిపింది. ఆ మేరకు తెలుగు రాష్ట్రాలు, కేంద్రం సిద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు?

- **ప్రభుత్వం అందరికి న్యాయం చేస్తది**
- **సెంటు భూమి లేని పేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా : మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సెంటు భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం మధ్యాహ్నం పానగల్ మండలం గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనన్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లాబ్ధిదారునికి అందాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై అధికారులతో మాట్లాడుతూ కొంతమంది కూలీలు ఎక్కువ కూలీ వస్తుందని ఉపాధి హామీ పనిలో కాకుండా బయట పనికి పోవచ్చని అంతమాత్రాన వారిని అనర్హులుగా చెప్పలేమని చెప్పారు. అందువల్ల ఉపాధి హామీలో కూలీ, జాబ్ కార్డుకు సంబంధం లేకుండా సెంటు భూమి లేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని ఆదేశించారు. బయట ఎవరో చెప్పే మాటలు, దుష్ప్రచారాలను నమ్మవద్దని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇస్తామని తెలిపారు. ఇక, పిల్లలను బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి వసతులు, నాణ్యమైన విద్యా అందిస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు.

కాసుల కోసం.. కన్నింగ్ పని

# వక్రమార్గంలో.. కిడ్నీ స్కాం

- **తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఫైర్**
- **సూమోటోగా స్వీకరించి విచారణ చేస్తాం**
- **బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకుంటాం**
- **మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ మహేశ్ కుమార్ వెల్లడి**

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** హైదరాబాద్ సరూర్ నగర్.. అలకనంద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని పోలీసులు బట్టబయలు చేసిన విషయం తెలిసిందే. కిడ్నీ దాతలతో పాటు ఇద్దరు రోగులను పోలీసులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ అక్రమ కిడ్నీ మార్పిడి రాకెట్ వ్యవహారంపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధ్యులైన వైద్యులపై చర్యలు తీసుకునేందుకు సమాయత్తం అయింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి విచారణ చేయనున్నట్లు మెడికల్ కౌన్సిల్ ప్రకటించింది. అనధికారికంగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేసిన అలకనంద ఆసుపత్రి వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) చైర్మన్ డాక్టర్ మహేశ్ కుమార్ ఫైర్ అయ్యారు. మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ స్పందిస్తూ .. తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కి న్యాయస్థానాన్ని పోలి ఉండే అధికారాలు ఉన్నాయన్నారు. అక్రమ కిడ్నీ మార్పిడి కుంభకోణంలో ఉన్న వైద్యులపై ప్రభుత్వ, పోలీస్ సహకారంతో ఎథికల్, మాల్ ప్రాక్టీసెస్ కమిటీ ఆధ్వర్యంలో విచారణ జరుపుతామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్.. డాక్టర్ నరేశ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా కిడ్నీ మార్పిడి చేయడం, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, నకిలీ వైద్యులను ప్రోత్సహించడం చట్ట విరుద్ధమైన చర్యలన్నారు. అందుకు బాధ్యులు అయిన వైద్యులను అవసరం అయితే శాశ్వతంగా మెడికల్ కౌన్సిల్ నుంచి తొలగిస్తామని తెలిపారు.

# రాహుల్ గాంధీకి అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)
షెడ్యూల్ ప్రకారం మాదిపూర్‌లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని ఆయన చెప్పారు. భారీ బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

# అవిశ్వాసంపై నేడో రేపో.. అమి తుమీ

- **మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం...**
- **తలసాని కీలక వ్యాఖ్యలు**
- **ప్రజా సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామన్నతలసాని**
- **కాంగ్రెస్ వచ్చాక.. హైదరాబాద్ ఫ్లైఓవర్ల నిర్మాణం ఆగిపోయింది?**
- **జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ మంది సభ్యులున్నారని వెల్లడి**

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం అంశంపై.. ఎల్లుండి పార్టీ నిర్ణయం తీసుకుంటుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. గురువారం నాడు తలసాని మీడియాతో మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరంలో ఫ్లైఓవర్ల నిర్మాణాలు ఆగిపోయాయన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
జీహెచ్ఎంసీ కౌన్సిల్లో కాంగ్రెస్ కంటే తమకే ఎక్కువ మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలకు సమావేశాల్లో సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు.

# ఇన్కాయిస్ సేవలకు జాతీయ పురస్కారం

- **విపత్తు నిర్వహణలో ఉత్తమ పనితీరుకు దక్కిన గౌరవమే పురస్కారం**

**హైదరాబాద్, మనం ప్రతినిధిః** హైదరాబాద్‌లోని ఇన్కాయిస్(ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) సేవలకు జాతీయ పురస్కారం లభించింది. ఈ సంస్థకు సుభాష్ చంద్రబోస్ ఆప్ద ప్రబంధన్ అవార్డు దక్కింది. విపత్తు నిర్వహణలో ఉత్తమ పనితీరు చూపించినందుకు ఈ పురస్కారాన్ని అందజేశారు.

INCOIS

# నేతాజీ ఆశయాలు నేటి యువతకు అనుసరణీయం

- **బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి**

**హైదరాబాద్ 23, (మనం న్యూస్)ః** జాతికి స్ఫూర్తినిచ్చిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆశయాలు నేటి యువతకు అనుసరణీయమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం నేతాజీ జన్మదిన వేడుకలు పరాక్రమ దివస్ పేరుతో నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి మాట్లాడుతూ ప్రపంచ వీరుడిగా చరిత్రలో నిలిచిన నేతాజీ తన స్వేదంతో ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి సింగపూర్‌లో తొలిసారి భారత స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రపంచాన్ని ఎదిరించి, జయించి కొంతమంది నాయకులు చేసిన కుట్రలను ఛేదించారనీ, కలకత్తా నుంచి బయలుదేరి దేశ విదేశాల్లో పర్యటించి భారత స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపిరిలూదారని పేర్కొన్నారు.

# అంబేద్కర్, రాజ్యాంగం, దళితులకు భాజపా వ్యతిరేకం కాదు

- సమాజంలో మార్పు తీసుకువచ్చిన ఘనత మోదీదే.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో లో బిజెపి సత్తా చాటుదాం.
- దేశాన్ని నాలుగు ముక్కలుగా చేసేందుకు కాంగ్రెస్ కుట్ర.
- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.
- బూత్ స్థాయి అధ్యక్షులు భాజపాకు మూల స్తంభాలు : మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం.
- దేశం, ధర్మం కోసం పనిచేయాలి: భాజపా జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి.





**చేవెళ్ల, జనవరి 23 (మనం న్యూస్) :** అంబేద్కర్, రాజ్యాంగం, దళితులకు భాజపా వ్యతిరేకం కాదని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్లో నియోజకవర్గంలోని బీజేపీ బూత్ స్థాయి అధ్యక్షులు, మండలాల నూతన అధ్యక్షులకు సన్మాన సభను మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం అధ్యక్షతనలో నిర్వహించారు. అంతకుముందు మహనీయుల విగ్రహాలకు పూలమాలను వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి లక్షలకోట్ల అప్పులు చేసి సీఎం కేసిఆర్ చేతిలో చిప్ప పెట్టిందని వి వరించారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక రాష్ట్రంలో అమలు చేసిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక దివాల తీసే పరిస్థితిలో ఉందన్నారు. 75 సార్లు రాజ్యాంగాన్ని సవరణ చేసిన ఘనత కాంగ్రెస్కే దక్కిందని ఎద్దేవా చేశారు. దేశాన్ని నాలుగు ముక్కలుగా మణిపూర్, కలిస్తాన్, సౌత్ ఇండియా, శ్రీనగర్ విడదీసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. పీఎం మోడీ నాయకత్వంలో దేశం ఐక్యమత్యంగా ముందుకు కదులుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సమాజంలో మంచి మార్పు తీసుకువచ్చిన ఘనత జాతీయ వాదాన్ని పెంపొందిస్తున్న ఘనత మోడీదేనని వివరించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అధిక నిధులు తీసుకువస్తున్నామన్నారు.

చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం సీతారాంపూర్లోని 1100 ఎకరాల ఆలయాల భూములను రైతుల నుంచి రూ.10లక్షలకే తీసుకుని కార్పొరేటర్ కంపెనీలకు ఎకరంకు రూ.2కోట్లకు కేటీఆర్ అమ్ముకున్నారని ఆరోపించారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో భాజపా సత్తా చాటుతుందని త్వరలో ప్రజా చైతన్య యాత్ర చేస్తామని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల ఎంపీ నియోజకవర్గంలో కనీసం నాలుగు ఎమ్మెల్యే స్థానాల్లో భాజపా జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

బూత్ స్థాయి అధ్యక్షులు భాజపాకు మూల స్తంభాలు : మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం.

బూతాస్థాయి అధ్యక్షులు భాజపాకు మూల స్తంబాలని మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం అన్నారు. మోడీని ఆదర్శంగా తీసుకుని సైనికుల్లా పని చె యాలని తెలిపారు. నా ప్రాణం ఉన్నంత వరకు భాజాపాలోనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

దేశం, ధర్మం కోసం పనిచేయాలి: భాజపా జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి.దేశం, ధర్మం కోసం పనిచేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. నాటి అటల్, పీఎం మోదీని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడుద్దామన్నారు. గత తొమ్మిదేళ్ల అందరి సహకారంతో జిల్లాలో పార్టీని పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచె శారని వివరించారు. హిందువులంతా సంఘటితం కావాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో కంజర్ల ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి. పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి (చేవెళ్ల) మాణయ( షాబాద్) శ్రీకాంత్ (మొయినాబాద్), చంద్రకాంత్ (నవాబ్ పెట్), లీలావతి(శంకర్పల్లి), దయాకర్ రెడ్డి(శంకర్పల్లి మున్సిపాలిటీ), నాయకులు రాందేవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బీర్ల నర్సింహ, వెంకట్ రెడ్డి, పాండు రంగారెడ్డి, డా.వైభవ్ రెడ్డి, గణేష్, సామ మాణిక్య రెడ్డి, శర్వలింగం, వెంకట రంగారెడ్డి, వాసు దేవ్ కన్నా, కృష్ణ, శ్రీనివాస్, మధుసుదన్ రెడ్డి , మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి

- సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జనగామ జిల్లా ఇంఛార్జి ఎలమకంటి నాగరాజు

హైదరాబాద్, జనవరి 23 (మనం న్యూస్) : హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ పాల్గొని, జనగాం జిల్లా ఇంఛార్జి గా ఏలమకంటి నాగరాజు ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన సమాచార హక్కుచట్టం గురించి ప్రజలకు, మరి ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే సమాచారం కోసం




దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,అలాగే హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాపాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గౌసుద్దీన్ మహమ్మద్ షేక్, రాజు, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దు..





- సంక్షేమం నిరంతర ప్రక్రియ..
- ఉమ్మడి బాలానగర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని రాజేశ్వర్ రెడ్డి
- బాలానగర్ గ్రామ సభలో గ్రామస్తులకు అభయం

**బాలానగర్ జనవరి 23 (మనం న్యూస్ ):** నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అందించి.. అర్హులను గుర్తించేందుకు గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని, సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఉమ్మడి బాలానగర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మల్ల అశ్విని రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బాలానగర్ గ్రామ సభలో స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్ ల పంపిణి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ది దారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

ప్రజా పాలన దరఖాస్తులు గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కుల గణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఇంతే కాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగుతుంది. అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తాం. సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దని అన్నారు. అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు 'బీ స్మాట్' ఆవిర్భావం

**రంగారెడ్డి జనవరి 23 (మనం న్యూస్):** బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బీ స్మాట్) పేరుతో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంఘ ఆవిర్భావ వేడుకలను ఈ నెల 24వ తేదీన శుక్రవారం



తుర్కయాంజాల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఎ. భరత్కుమార్, సిహెచ్. మీనేందర్ రావులు తెలిపారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 జిల్లాల నుంచి వివిధ పాఠశాలల ప్రతినిధులు హజరై నూతన సంఘం ఏర్పాటుతో పాటు రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఏఐసీసీ కో ఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు హాజరవుతారని వారు తెలిపారు. బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు గుజ్జ సత్యం, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రావు, జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఎన్నికలే దిక్సూచి

- ఎంఈఓ తేజత్ వెంకటేశ్వరరావు.

వాజేడు, జనవరి 23,( మనం న్యూస్): ప్రజాస్వామ్యానికి ఎన్నికలే దిక్సూచి, మూలం, అని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. జనవరి 25 తేదీన జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని వాజేడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే గురువారం స్థానిక సంస్థల్లో ఎన్నికలు అంశాన్ని అంచలంచలుగా జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికల విధానం విద్యార్థులకు తెలియజేయడం ఎంతో ముఖ్యమని మాట్లాడారు. అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. విద్యార్థులు మాక్ పోలింగ్ కార్యక్రమంలో పాల్గొని భవిష్యత్తులో సమాజం మెచ్చే ప్రజాప్రతినిధులుగా మారాలని వెంకటేశ్వరరావు విద్యార్థులను కోరారు.



జరిగే విధానాన్ని విద్యార్థుల చేత నిర్వహించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాప్రతినిధులను ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారని, ఎన్నిక విధానం పరిధిని బట్టి మారుతుందని తెలిపారు. మూడు రోజులు జరిగే మాక్ పోలింగ్ కార్యక్రమంలో నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ ఉపసంహరణ, ఎన్నికలు, ఎన్నికల ఫలితాలు అనే ప్రతి విద్యార్థి విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలలో ఉన్న అంశాలను అనుభవ పూర్వకంగా తెలియపరుస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, ఆనంద్, రవి శ్రీకాంత్ కుమార్ బాబు, ప్రభాకర్, రాజేష్, వైశ్య, అమ్మాజీ రాణి పాల్గొన్నారు.

# నిధులు కేటాయింపు లేక కుంటుపడుతున్న డివిజన్ల అభివృద్ధి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**రంగారెడ్డి జనవరి 23 (మనం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ లో డివిజన్ ల కి ప్రభుత్వం నిధులు కేటాయింపులు లేక పోవడం తో అభివృద్ధి కుంటూ పడింది అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మునిసిపల్ కమిషనర్ ఇలంబర్తికు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఆర్ కె పురం,సరూర్ నగర్ డివిజన్లలో రూ .12 కోట్ల 28 లక్షలతో 23 పనులకు నిధులు కేటాయించాలని కోరారు. నిధులు కేటాయింపులు లేకపోవడంతో సమస్యలు పేరుక పోతున్నాయి అని అన్నారు. గత ప్రభుత్వం లో పెట్టిన ప్రతిపాదనలను కూడా నిధులు విడుదల చేయడం లేదు అని అన్నారు.

# నిత్య జనగణమన కేంద్రంలో నేతాజీ జయంతి ఉత్సవాలు

**హైదరాబాద్, జనవరి 23 (మనం న్యూస్) :** నిత్య జనగణమన కార్యక్రమం 1000వ రోజు దిశగా ఉత్సాహంగా నడుస్తున్నది. నేడు స్వాతంత్ర్య సమరయోధుడు, వీరకిశోరుడు, ఇండియన్ నేషనల్ ఆర్మీ సంస్థాపకుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి. జాతి నేతలకే స్ఫూర్తిమంతుడైన ఈ పోరాట యోధుడి జయంతి ఉత్సవాలు నిత్య జనగణమన కేంద్రం వద్ద విశిష్టంగా జరిగాయి. మాస్టర్ జైకృత్ ప్రత్యేకంగా విచ్చేయగా.. శ్రీమతి శ్యామలాదేవి జూనియర్ కాలేజీ విద్యార్థులు సంధ్య, ఊహ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం మాస్టర్ జై కృత్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. సంధ్య, ఊహతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అటు తరువాత సుభాష్ చంద్రబోస్ గురించి నిర్వాహకులు నేలంటి మధు, వందే ప్రజ శ్రీనివాస్, ఉపేంద్ర ప్రసాద్ దుబే.. జాతి మరువని యోధుడు






సుభాష్ చంద్రబోస్ గురించి, ఆయన సమర శీలత గురించి, ఆయన చేసిన ఎనలేని త్యాగం గురించి, భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. కార్యక్రమం ఆద్యంతం పిల్లల సందడి ఆకర్షణగా నిలిచింది.

# హైదరాబాద్‌లో హాకర్స్ పాలసీ

- కూల్చివేతలతో తెరపైకి ఫుట్‌పాత్‌ల సమస్య
- 2006లో పాలసీ అమలుకు చర్యలు
- రెడ్, గ్రీన్, అంబర్ జోన్ల గుర్తింపు
- అప్పట్లో గుర్తింపు కార్డులు కూడా జారీ
- పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యంతోనే సమస్య
- ఓటు బ్యాంక్ రాజకీయాలతోనే ఆక్రమణలు
- తాజా కూల్చివేతలతో హాకర్స్ పాలసీపై చర్చ

గ్రేటర్ హైదరాబాద్ బ్యూరో, మనం న్యూస్: విస్తరిస్తున్న షాన్ ఏ షహర్ గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో ఫుట్‌పాత్ ఆక్రమణల సమస్య తీవ్రరూపం దాల్చింది. అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేకుండా పోతున్నది. లక్షలాదిగా వచ్చే వాహనాలు.. వేలాది మంది పాదచారుల రాకపోకలకు ఫుట్‌పాత్‌లు అందుబాటులో ఉండటం లేదు. ఈ క్రమంలోనే మరోమారు ఫుట్‌పాత్‌ల సమస్య తెరపైకి వచ్చింది.

ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు.. ఫుట్‌పాత్‌లపై నిర్మాణాలు.. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మరుగు దొడ్ల నిర్మాణాలు.. ఆటో స్టాండ్‌లు..




వాహనాల పార్కింగ్‌లు, దుకాణాలదారుల ఆక్రమణలతో ఫుట్‌పాత్‌లు వినియోగంలో లేకుండా పోతున్నాయి. పాదచారులు ఫుట్‌పాత్‌లపై కాకుండా రోడ్లపై నుంచి నడవాల్సి వస్తున్నది. ఫలితంగా ప్రమాదాలతో పాదచారులు మృత్యువాతపడుతున్నారు. ఈ విషయంలో సరిగ్గా ఒకటిన్నర దశాబ్దం క్రితమే హైదరాబాద్ నగరంలో హాకర్స్ పాలసీ రూపొందించి అమలు చేసేందుకు అప్పటి కమిషనర్ సంజయ్‌జాజూ రెడ్, గ్రీన్, అంబర్ జోన్ల ఏర్పాటుకు చొరవ చూపారు. హాకర్స్ కోసం సూచిక బోర్డులను సైతం ఏర్పాటు చేయడం జరిగింది. ఒకింత కఠినంగా వ్యవహరించి హోటల్స్, ఇతర వ్యాపార సంస్థలు కచ్చితంగా వినియోగదారుల వాహనాల పార్కింగ్ కోసం స్థలం ఉండేలా చేశారు. అయితే ప్రజాప్రతినిధులు, బల్దియా పాలకవర్గం నిర్లక్ష్యం, ఓటు బ్యాంక్ రాజకీయాల కారణంగా చర్యలు అటకెక్కాయి. తాజాగా ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల తొలగింపు విషయంలో చొరవ చూపిస్తూ చర్యలు చేపట్టడంతో మరోమారు ఫుట్‌పాత్ వ్యాపారాలపై చర్చ మొదలయ్యింది.

# వాస్తు కాలనీలో మురుగు పరుగు

- పట్టించుకోని జీ హెచ్ ఏం సీ అధికారులు.

రంగారెడ్డి జనవరి 23 (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ లో నీ వాస్తు కాలనీ లో మురుగు రోడ్డుపై పరుగులు పెడుతున్న జీ హెచ్ ఏం సీ అధికారులు పట్టించుకోవడం లేదు . దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం నుండి మురుగు రోడ్డుపై పరుగులు పెడుతున్న, అధికారులకు వినతి పత్రాలు అందచేసిన ఫలితం లేకుండా పోయింది అని కాలనీ వాసులు వాపోతున్నారు. ఉదయం నీటి వాడకం ఎక్కువ ఉన్న సమయం లో అటు వైపు నుండి నడవ లేక పోతున్నారు. సమస్య ను పరిష్కరించాలి అని కాలనీ వాసులు కోరుతున్నారు.



## ఆంగనంలో మసిగిన కొడివెండి మజిలి

ముట్టుకు మూడు దినాలు,
నట్టింట్లో నడిరాతిరి నర్తనలు
వంటింట్లో గర్జించు గాజులు
చెదిరిపోయిన పూజాదీపాల వెలుగు
ఆంగనంలో మసిగిన కొడివెండి మజిలి



నోచుకోని నవ్వుల వెన్నెల
నిండుగా కదులుతున్న నెత్తుటి గంగ
చప్పర్లో పెరిగిన చీకటి పూలను
అంగట్లో అమ్ముకున్న కాలం కాంతుల్ని

అల్లిన బంగారు కలలకు బదులు
గాజు ముక్కలతో నెత్తురు గుచ్చిన నీడలు
జీవితపు పాదముద్రలను తొక్కి
రాలిపోతున్న మట్టికట్టలా భావాలు

మాటల మజిలీకి సమాధి రాళ్లలా
గుండెల చప్పుళ్లకి సమరపు గజ్జెల్లా
మరువలేని మజిలీల స్వరాల్లా
ఇప్పటికీ విలపిస్తున్న నా ఆత్మ

**- మౌనిక నీరుడి**
9059945330

# నేటి బాలికలే... రేపటి భవిష్యత్తు




ప్రతి సంవత్సరం జనవరి 24 న జాతీయ బాలికా దినోత్సవాన్ని మన దేశంలో జరుపుతారు. ఈ ఏడాది ' విద్య, ఆరోగ్యం, సమానత్వం ద్వారా బాలికల సాధికారత ' ఇతి వృత్తాన్ని ఈ ఏడాది కలిగి ఉంది. భారతీయ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లపై గురించి అవగాహన కలిగించడం, క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్యపై దృష్టి పెట్టే లక్ష్యంతో 2008లో మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తొలిసారిగా జాతీయ బాలికా దినోత్సవాన్ని అమలు చేసింది. బాలికలు గౌరవంగా, సమానత్వంతో, అవకాశాల అందుబాటుతో జీవించగల ప్రపంచాన్ని సృష్టించే ప్రాముఖ్యతను నొక్కిచెప్పడానికి మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వ్యూహాత్మకంగా ఈ తేదీని ఎంచుకుంది. ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖలు బాధ్యత వహిస్తాయి. ఈ రోజున దేశ వ్యాప్తంగా పాఠశాలలు, గ్రామాలు, కమ్యూనిటీలలో బాలల లింగ నిష్పత్తులు, విద్య, బాలికల ఆరోగ్యం వంటి క్లిష్టమైన సమస్యలపై చర్చలలో ప్రజలను నిమగ్నం చేసే కార్యక్రమాలు, చర్చలు, వర్క్ షాపులు జరుగుతాయి. 2015 సం. ఇదే రోజున ప్రధానమంత్రి మోదీ 'బేటీ బచావో బేటీ పఢావో'ను కూడా ప్రారంభించారు.

**జాతీయ బాలికా దినోత్సవం లక్ష్యాలు:**

లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, బాలికలకు సంబంధించిన లింగ మూసధోరణులతో సంబంధం ఉన్న సవాళ్లను పరిష్కరించడం ఈ రోజు ప్రధాన లక్ష్యం. బాలికా విద్య గురించి జ్ఞానం కలిగించి అవగాహనను వ్యాప్తి చేయడం, బాలికలు వారి స్వంత సామర్థ్యాన్ని గ్రహించే అవకాశంతో సాధికారత కల్పించడం, బాలికల హక్కులను పరిరక్షించడం, పోషకాహార లోపం, లింగ హింస, బాల్యవివాహాల నుంచి బాలికలను రక్షించడం లాంటివి ఇతర లక్ష్యాలుగా ఉన్నాయి. ఆడపిల్లల హక్కులకు మద్దతు ఇవ్వడం, వారికి వనరులు అవకాశాలు అందుబాటులో ఉండేలా చూడటం; ఆడ శిశు హత్యలు, బాల్యవివాహాలు, లింగ ఆధారిత హింస, వివక్ష వంటి క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడం లాంటి ఉద్దేశ్యాలు కలిగి ఉన్నాయి. ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా బాలికల సాధికారత, విద్య, పోషకాహారం, ఆరోగ్య రంగంలో బాలికలకు సమాన అవకాశాలను అందించడం యొక్క ప్రాముఖ్యత యొక్క సందేశాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**అనుకూల - ప్రతికూలంశాలు:**



బాలికల విద్య, సాధికారత, భద్రత ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి చేసిన ప్రయత్నాలు మహిళా ఉపాధి పెరుగుదల, బాలికలలో పాఠశాల డ్రాపవుట్ రేటు తగ్గడం, లింగ నిష్పత్తిని మెరుగుపరచడం వంటి సానుకూల ఫలితాలకు దారితీశాయి. ఇప్పుడు ఎక్కువ మంది బాలికలు విద్యను పొందుతున్నారు. ఉన్నత విద్యలో పెరుగుతున్న భాగస్వామ్యం బాలికల్లో అధిక అక్షరాస్యత రేటుకు దోహదం చేస్తుంది. చట్టపరమైన చర్యలు, అవగాహన కార్యక్రమాలు బాల్య వివాహాల ప్రాబల్యాన్ని గణనీయంగా తగ్గించి, బాలికలకు మెరుగైన అవకాశాలను కల్పించాయి. బాలికలు తమ కలలను సాకారం చేసుకోవడానికి, తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి సామాజిక ఎదుగుదలకు చురుకుగా దోహదం చేయడానికి సాధికారతను పొందుతున్నారు. ఇంతటి గణనీయమైన విజయాలు పురోగతి ఉన్నప్పటికీ, భారతదేశంలో బాలికల స్థితి ఆందోళన కలిగించే విషయంగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం, పిల్లల లింగ నిష్పత్తి 0-6 సంవత్సరాల వయస్సు గల 1,000 మంది బాలురకు 914 మంది బాలికలు ఉన్నారు. ఈ అసమానత మగ పిల్లల పట్ల సామాజిక ప్రాధాన్యతల నుండి ఉద్భవించింది. ఇది బాలికల భ్రూణహత్యలు, శిశుహత్య వంటి పద్ధతులకు దారితీస్తుంది. దాదాపు 36.8% మంది బాలికలు చట్టబద్ధమైన 18 సంవత్సరాల కంటే ముందే వివాహం చేసుకుంటున్నారు. బాల్యవివాహం, ఇంటి బాధ్యతలు, సరైన సౌకర్యాలు లేకపోవడం వంటి అంశాలు బాలికల్లో డ్రాపవుట్ రేటు పెరగడానికి కారణమవుతున్నాయి. పోషకాహార లోపం, తగినంత ఆరోగ్య సంరక్షణ బాలురతో పోలిస్తే బాలికలకు అధిక మరణాల రేటు, తక్కువ ఆయుర్దాయంకు దోహదం చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలలో నాణ్యమైన విద్యకు పరిమిత ప్రాప్యత, సరైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం, పెరుగుతున్న లింగ ఆధారిత హింసాత్మక సంఘటనలు, పరిమిత ఉద్యోగావకాశాలు, వేతన అసమానతలు సవాళ్ళుగా ఉన్నాయి.

**భారతదేశ ప్రస్తుత లింగ నిష్పత్తి :**

2024 లో భారతదేశ జనాభా సుమారు 144 కోట్లు. ఇందులో 74.339 కోట్ల పురుషులు, 69.829 కోట్ల మహిళలు ఉన్నారు. జనాభాలో పురుషులు 51.56%, స్త్రీలు 48.44% ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫలితంగా సుమారు 4.508కోట్ల మంది పురుషులు మిగులు ఉన్నారు. స్త్రీ పురుష నిష్పత్తిలో ప్రపంచవ్యాప్తంగా 236 దేశాల్లో భారత్ 214వ స్థానంలో ఉండటం లింగ అసమతుల్యతను సూచిస్తోంది. 1000 మంది మహిళలకు 1065 మంది పురుషులు ఉన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2021-22 ప్రకారం. జాతీయ లింగ నిష్పత్తి 1000 మంది పురుషులకు 1020 మంది మహిళలు ఉన్నారు. కేరళలో ప్రతి 1,000 : 1084 నిష్పత్తితో అత్యధికంగా ఉంది. అత్యల్పంగా హర్యానాలో ఈ నిష్పత్తి 1000: 879 గా ఉంది. పుదుచ్చేరిలోని మాహే జిల్లాలో అత్యధిక లింగ నిష్పత్తి 1000 మంది పురుషులకు 1176 మంది మహిళలు ఉన్నారు. డామన్ జిల్లాలో అత్యల్ప లింగ నిష్పత్తి ఉంది, ప్రతి 1000 మంది పురుషులకు 591 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. స్టాటిస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ 2023 నివేదిక ప్రకారం లింగ నిష్పత్తి 1,000 మంది పురుషులకు 952 మంది మహిళలకు మెరుగుపడుతుందని భావిస్తున్నారు.

**బాలికల కోసం ప్రభుత్వ పథకాలు:**

బేటీ బచావో బేటీ పడావో, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, ఖేలో ఇండియా స్కీమ్, కిరణ్ పథకం, నేషనల్ న్యూట్రిషన్ మిషన్, సుకన్య సమృద్ధి యోజన, సీబీఎస్ఈ ఉడాన్ స్కీమ్, బాలికా సమృద్ధి యోజన లాంటి పథకాలు అమలులో ఉన్నాయి. దేశంలో లింగ అసమానత్వం, బాలల లింగ నిష్పత్తి (సీఎస్ఆర్)లో క్షీణత సమస్యను పరిష్కరించడం కోసం 2015 జనవరి 22న హర్యానాలోని పానిపట్ లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'బేటీ బచావో బేటీ పఢావో' పథకాన్ని ప్రారంభించారు. లింగ వివక్ష సమస్యను పరిష్కరించడంతోపాటు ఆడపిల్లలకు విలువనివ్వడం, వారికి హక్కులూ అవకాశాలను అందించేలా సాంస్కృతిక పరివర్తనను ప్రోత్సహించడంలో - ప్రభుత్వ సంస్థలు, పౌర సమాజం, ప్రసార మాధ్యమాలు, ప్రజలను బేటీ బచావో బేటీ పడావో పథకం ఏకీకృతం చేసింది. 2014-15లో జనన స్థాయిలో జాతీయ లింగ నిష్పత్తి (ఎస్ ఆర్ బీ) 918గా ఉండగా, 2023-24 నాటికి 930కి పెరిగింది. సెకండరీ స్థాయిలో బాలికల స్థూల నమోదు నిష్పత్తి 2014-15లో 75.51% ఉండగా, 2023-24 నాటికి 78%కి పెరిగింది.

ఆస్పత్రుల్లో ప్రసవాలు 61% నుంచి 97.3%కి పెరిగాయి. మొదటి మూడు నెలల్లో ప్రసవానంతర సంరక్షణ కోసం చేసుకున్న నమోదులు గణనీయమైన స్థాయిలో 61% నుంచి 80.5%కి పెరిగాయి. ఇవన్నీ బేటీ బచావో బేటీ పఢావో పథకం సాధించిన కీలకమైన విజయాలు.

**(జనవరి 24 జాతీయ బాలికా దినోత్సవం)**

**- కింజరాపు అమరావతి**
82472 86357

# ప్రపంచ ఉపాధి పోకడ తీరుతెన్నులు




ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉందని కార్మిక మార్కెట్లు పూర్తిగా కోలుకోవడం కష్టమని జనవరి 16 వ తేదీనాడు విడుదల చేసిన ప్రపంచ ఉపాధి సామాజిక దృక్పథం పోకడలు 2025 నివేదిక తెలిపింది. ప్రపంచ.ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాలను అతివ్యాప్తి చేయడం వల్ల ఏర్పడే కార్మిక మార్కెట్ అంతరాయ పరిధి పరిణామాలను నివేదిక కవర్ చేస్తుంది. కార్మికుల సమూహాలలో ప్రపంచ నమూనాలు, ప్రాంతీయ వ్యత్యాసాలు ఫలితాలను విశ్లేషిస్తుంది. ఉత్పాదకత, ఉద్యోగ నాణ్యత, ఉద్యోగ అవకాశాలపై వివిధ సంక్షోభాల ప్రభావం ఈ పోకడలు ప్రపంచవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని ఎలా దెబ్బతీస్తాయనే దానిపై నివేదిక ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది.

**ఉపాధి వృద్ధి చెందింది:**

2024లో శ్రామిక శక్తికి అనుగుణంగా ప్రపంచ ఉపాధి వృద్ధి చెందిందని, నిరుద్యోగ రేటును 5 శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. యువత నిరుద్యోగం స్వల్పంగా మెరుగుపడి 12.6 శాతంగా ఉంది. అనధికారిక పని, పని పేదరికం మహమ్మారి పూర్వ స్థాయికి తిరిగి వచ్చాయి. తక్కువ ఆదాయ దేశాలు మంచి ఉద్యోగాలను సృష్టించడంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న వాతావరణ మార్పుల వ్యయాలు, అపరిష్కృత రుణ సమస్యలు వంటి సవాళ్లను నివేదిక ఎత్తిచూపింది, ఇవి కార్మిక మార్కెట్లను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. 2023, 2022లో వరుసగా 3.3, 3.6 శాతంగా ఉన్న ఆర్థిక వృద్ధి 2024లో 3.2 శాతానికి పడిపోయింది.2025లో కూడా ఇదే స్థాయిలో వృద్ధి నమోదవుతుందని మధ్యకాలికంగా క్రమంగా క్షీణత నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉంది. వేతనాల విలువను తగ్గిస్తుంది, నివేదిక కనుగొంటుంది. వాస్తవ వేతనాలు కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు ఇప్పటికీ మహమ్మారి ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి కోలుకుంటున్నాయి. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉందని ఇది వేతనాల విలువను తగ్గిస్తుందని నివేదిక పేర్కొంది. కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో నిజమైన వేతనాలు మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు మహమ్మారి, ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి ఇంకా కోలుకుంటున్నాయి.

**శ్రామిక శక్తి భాగస్వామ్యం:**

తక్కువ ఆదాయ దేశాలలో కార్మిక శక్తి భాగస్వామ్య రేట్లు తగ్గాయని, అధిక ఆదాయ దేశాలలో, ప్రధానంగా వృద్ధ కార్మికులు, మహిళల్లో పెరుగుతున్నాయని నివేదిక కనుగొంది. ఏదేమైనా, లింగ అంతరాలు విస్తృతంగా ఉన్నాయి, శ్రామిక శక్తిలో తక్కువ మంది మహిళలు ఉన్నారు, ఇది జీవన ప్రమాణాలలో పురోగతిని పరిమితం చేస్తుంది. యువతలో భాగస్వామ్యం గణనీయంగా పడిపోయింది, చాలా మంది విద్య, ఉపాధి,శిక్షణ (నీట్)లో లేరు. ఈ ధోరణి ముఖ్యంగా



అల్పాదాయ దేశాలలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ యువకుల నీట్ రేట్లు మహమ్మారికి ముందు చారిత్రక సగటు కంటే దాదాపు 4 శాతం పాయింట్లు పెరిగాయి. ఇది వారిని ఆర్థిక సవాళ్లకు గురిచేస్తుంది. తక్కువ ఆదాయ దేశాలలో నీట్ రేట్లు 2024 లో పెరిగాయి. యువకులు 15.8 మిలియన్లు (20.4 శాతం), యువతులు 28.2 మిలియన్లు (37.0 శాతం) చేరుకున్నారు, ఇది 2023 నుండి వరుసగా 5,00,000 మరియు 7,00,000 పెరుగుదలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 2024 లో 8.58 కోట్ల యువకులు (13.1 శాతం), 17.33 కోట్ల యువతులు (28.2 శాతం) నీట్ కు హాజరయ్యారు.

**గ్లోబల్ జాబ్స్ గ్యాప్:**

పని చేయాలనుకుని ఉన్నా కానీ ఉద్యోగం లేని వ్యక్తుల అంచనా సంఖ్య 2024 లో 40.2 కోట్లకు చేరుకుంది. వీరిలో 18.6 కోట్ల మంది నిరుద్యోగులు, 13.7 కోట్ల మంది తాత్కాలికంగా పనికి అందుబాటులో లేనివారు, 7.9 కోట్ల మంది నిరుత్సాహపరులైన కార్మికులు ఉద్యోగాల కోసం వెతకడం మానేశారు. మహమ్మారి తర్వాత ఈ అంతరం క్రమంగా తగ్గుతున్నప్పటికీ వచ్చే రెండేళ్లలో ఇది స్థిరపడుతుందని భావిస్తున్నారు.

**గ్రీన్, డిజిటల్ రంగాల్లో కొత్త అవకాశాలు:**

గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీల్లో ఉద్యోగ వృద్ధికి ఉన్న అవకాశాలను ఈ అధ్యయనం గుర్తించింది. సోలార్, హైడ్రోజన్ విద్యుత్ పెట్టుబడులతో ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన ఉద్యోగాలు 1.62 కోట్లకు పెరిగాయి. ఏదేమైనా ఈ ఉద్యోగాలు అసమానంగా పంపిణీ చేయబడ్డాయి. దాదాపు సగం తూర్పు ఆసియాలో ఉన్నారు. డిజిటల్ టెక్నాలజీలు కూడా అవకాశాలను అందిస్తున్నాయని, అయితే ఈ పురోగతి నుండి పూర్తిగా ప్రయోజనం పొందడానికి చాలా దేశాలకు మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు లేవని నివేదిక పేర్కొంది.

**వినూత్న పరిష్కారాలు :**

సామాజిక న్యాయం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గౌరవప్రదమైన పని, ఉత్పాదక ఉపాధి అవసరమని ఐఎల్వో పేర్కొంది. ఇప్పటికే దెబ్బతిన్న సామాజిక ఐక్యత, పెరుగుతున్న వాతావరణ ప్రభావాలు, పెరుగుతున్న అప్పులను నివారించడానికి, కార్మిక మార్కెట్ సవాళ్లను ఎదుర్కోవడానికి, న్యాయమైన, మరింత సుస్థిరమైన భవిష్యత్తును సృష్టించడానికి ఇప్పుడు చర్యలు తీసుకోవాలి అని తెలిపింది.

**ఉత్పాదకతను పెంచాలి:**

ఆర్థిక వృద్ధి, ఉద్యోగాల కల్పనకు తోడ్పడేందుకు నైపుణ్య శిక్షణ, విద్య, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టాలి.

సామాజిక రక్షణను విస్తరించడం: అసమానతలను తగ్గించడానికి సామాజిక భద్రత, సురక్షితమైన పని పరిస్థితులకు మెరుగైన ప్రాప్యతను అందించాలి.

**ప్రైవేట్ నిధుల ఉపయోగం:**

తక్కువ ఆదాయ దేశాలు స్థానిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి రెమిటెన్స్ లు, డయాస్పోరా నిధులను ఉపయోగించుకోవచ్చు.

**మనదేశంలో :**

దక్షిణాసియాలో సాపేక్షంగా అధిక వృద్ధి రేట్లను సూచిస్తూ నివేదిక భారతదేశ వృద్ధి పనితీరు ద్వారా నడపబడుతుందని పేర్కొంది.

2024లో జీడీపీ 6.2 శాతం, 2025లో 5.8 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసిన దక్షిణాసియాలో జీడీపీ పనితీరుకు భారత్ వృద్ధి ఊతమిస్తోంది అని తెలిపింది.2024లో 6.9 శాతంగా, 2025లో 6.4 శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. మానిటరీ పాలసీ సడలింపు, బలమైన దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులే భారత్ వృద్ధికి కారణమని అంతర్జాతీయ మానిటరింగ్ ఫండ్ వంటి అంతర్జాతీయ సంస్థల అధ్యయనాలను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది.


**- జనక మోహన రావు దుంగ**
8247045230

# మానవ గుర్తింపు మసకబారుతున్నదా !



వ్యక్తులు, పౌర సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి నమోదు చేసుకోవడానికి విద్య అనే పదునైన సాధనం దోహదపడుతున్నది. విద్య మనందరి ప్రాథమిక హక్కు. విద్య లేని వాడు వింత పశువు అన్నారు పెద్దలు. నేడు అత్యాధునిక శాస్త్రసాంకేతికత అద్భుతాలను సృష్టిస్తూ భూగోళాన్ని కుగ్రామంగా మార్చి వేసింది. ప్రపంచ 820 కోట్ల మానవాళి క్షణాల్లో స్మార్ట్ఫోన్ లేదా అంతర్జాల వేదికల్లో కలుసుకోగలుగుతున్నారు. కృత్రిమ మేధ లేదా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)తో పాటు ఆటోమేషన్ వలయంలో చిక్కి నేటి ఆధునిక మానవుడు తనను తాను మైమరిచి పోతున్నాడు. ఆధునిక విద్య కొరవడిన వ్యక్తి మూగ, చెవిటి వాడిగా మిగిలిపోయే దుస్థితులు వచ్చాయి. ప్రజా సంక్షేమ వారధి విద్య మాత్రమే అని తేలిపోయింది. డబ్బుతో సాధించలేనివి విద్యతో సుసాధ్యం అవుతున్నాయి. విద్యావంతుల జనాభా కలిగిన దేశం అభివృద్ధి పథంలో వడి వడిగా పయనిస్తున్నది. నాణ్యమైన విద్య కల్పించాల్సిన బాధ్యత ప్రధానంగా ప్రభుత్వాల పైన, తర్వాత ప్రైవేట్ సంస్థల పైన ఆధారపడుతున్నది.

విద్య ద్వారా విషయపరిజ్ఞానం, వివేకం, నైపుణ్యాలు, జీవన విలువలు, సాధారణ జ్ఞానం అందుతాయి. ప్రజా సమస్యలకు చక్కటి పరిష్కారాలు, సరళ జీవన విధాన రీతులకు విద్య దోహదపడుతుంది. పేదరిక నిర్మూలన, లింగ సమానత్వం, అసమానతల తొలగింపు, సామాజిక సమ్మిళిత అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక ప్రగతి పరుగులు, కుటుంబ సంక్షేమం లాంటిప్రధాన ప్రయోజనాలు విద్య వల్ల ఒనగూడుతాయి. విద్య ప్రాముఖ్యతను సాధారణ ప్రజలకు వివరించడానికి, సమాజ చైతన్యానికి ప్రతి ఏట 24 జనవరి రోజున ఐరాస నేతృత్వంలో 2019 నుంచి ప్రపంచ దేశాలు అంతర్జాతీయ విద్యా దినోత్సవం జరుపుకుంటున్నాయి. అంతర్జాత విద్యా దినోత్సవం-2025 ఇతివృత్తంగా ఏఐ - విద్య : ఆటోమేషన్ ప్రపంచంలో మానవ గుర్తింపును సంరక్షించడం అనే అంశాన్ని తీసుకున్నారు. అత్యాధునిక ఏఐతో పాటు ఆటోమేషన్ రంగం కలిసి మానవుడి జీవన సరళిని సమూలంగా మార్చు వేసే స్థాయి వచ్చింది. మనిషి కనుగొన్న ఏఐ-ఆటోమేషన్ పరిజ్ఞానాలు మానవ గుర్తింపు లేదా హ్యూమన్ ఐడెంటిటీని ప్రశ్నార్థకం చేస్తున్నట్లు తోస్తున్నది. మానవ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారాలతో ఐరాస సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన సుసాధ్యం అవుతున్నది. ఇలాఅత్యాధునిక విద్యతో మానవ ప్రగతి వాయు వేగంతో పరుగులు పెడుతున్నది. విద్య ప్రాధాన్యాలను అవగాహన పరచడం, యువత/బాలలకు నాణ్యమైన విద్యను




అందించడం, సృజనకు పదును పెట్టడం, వినూత్న అవిష్కరణలకు పట్టం కట్టడం, సమాజ స్థితిగతులు/సవాళ్లను అధ్యయనం చేయడం, జీవనశైలిని మార్చడం, సామాజిక సంబంధాలను ప్రభావితం చేయడం, మన వ్యక్తిగత వివరాలను బహిర్గతం చేయడం, మనిషి ఆలోచనలను కట్టడి చేయడం, జ్ఞాపకశక్తిని పలుచబరచడం, సంక్లిష్ట సమస్యలకు సత్వర పరిష్కారాలు చూపడం, ఆలోచనాసామర్థ్యాలను తగ్గించడం లాంటి చర్చలను అంతర్జాతీయ విద్యా దినోత్సవ వేదికగా నిర్వహించాలి. మానవుడు అందించిన ఏఐ, కల్పన (అల్గారిథమ్స్) గణిత సాంకేతిక సూచనలతో పని చేస్తున్న టెక్నాలజీ, మానవ ఆలోచనలు, భావోద్వేగాలు, సృజన, వినూత్న అవిష్కరణలు, అవగాహనలను ఏ నాడు అధిగమించలేదని, మానవ గుర్తింపును లేదా మానవ చాతుర్యాలను మసకబార్చడం అసాధ్యమని తెలుసుకోవాలి. శాస్త్ర సాంకేతిక సృష్టి మనిషి ఇచ్చే ఆదేశాల మీద మాత్రమే ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి. విద్యా వృక్షపు వేర్లు చేదుగా ఉన్నప్పటికీ అది అందించే పండ్లు మాత్రం తియ్యగా ఉంటాయి. ప్రపంచ సానుకూల మార్పులకు సరైన విద్య అనే పదునైన ఉపకరణం మాత్రమే. విద్యలో పెట్టుబడికి అత్యధిక వడ్డీ చెల్లించబడుతుంది. అజ్ఞాన చీకట్లను చిదిమే ప్రకాశవంతమైన దివ్వె విద్య మాత్రమే. ఒక వ్యక్తి విద్యావంతుడు అయితే అనేక అపూర్వ అవకాశాలు ఆయన వెంట పడతాయి. ఇలాంటి అత్యంత శక్తివంతమైన విద్యను అందరూ సొంతం చేసుకొని, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ అభివృద్ధికి కృషి చేయాలని సవినయంగా కోరుకుందాం. విద్యను అందరికీ అందుబాటులో ఉంచుదాం.

**(24 జనవరి అంతర్జాతీయ విద్యా దినోత్సవం)**

**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

## రాజకీయం ( నానీలు )



రంగుల చిత్రం
ప్రతి చిత్రంలో ఒక
కథ
ప్రతి కథకు
ఒక విచిత్రం

మాట వరుస
రంగుల కళ
రాత మాత్రం
వీడిపోని వెలవెల

వాగ్దానం
ఒక వింత వరం
అమలు పరచడం

ఒక విధి చిత్రం

తొలి సంతకం
తోక లేని పిట్ట
మరు మాట
చిరునామా లేని
ఉత్తరం

కుర్చీల మోత
పదవుల పందెం
వరుస క్రమంలో
పట్టింపుల పంతం

ఒక పరామర్శ
ముందస్తు ఓటు
ఒక విమర్శ
కర్తవ్యానికి వేటు

పథకమంటే
పథకం ప్రకారం
చేయడం
పాలనంటే

పంపకాల పరం

సమసమాజం
మాటలో భాగం
అసమానత
నిరంతర భావం

రాజకీయం
ఒక ముఖ చిత్రం
ప్రతి జెండా
ఒక రంగులరాట్నం

**- నరెద్దుల రాజారెడ్డి**
9666016636

**ఎడిట్ పేజీ కోసం మీ మీ వ్యాసాలు, సామాజిక విశ్లేషణలు manamlekhalu@gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**

**– ఎడిటర్**

## స్వేచ్ఛకు ముంగిళి!

చదువు అంటే - వర్తమాన బతుక్కి
భవిష్యత్ బంగారు మెరుగులు దిద్దడం!
సాంఘిక దురాచారాలకి చరమగీతం పాడడం
కులం నిగ్గు తేల్చడం
మతం మత్తు విదిల్చడం
సైన్సుని నమ్మడం, మూర్ఖపు వాదనల్ని
తార్కిక వాదంతో మట్టుబెట్టడం
చదువు అంటే - స్వనిర్విచిత స్వేచ్ఛావాదం

**- బాలాజీ పోతుల**
8179283830

## మరుపు అనివార్యం



కొన్ని పాద ముద్రలు
ఆదర్శ చరిత్ర ఆనవాళ్ళుగా నిలిచిపోతాయి

పుట్టుక మొదలు గిట్టే వరకూ
ఆటుపోటుల సంద్రంలో
ఈదులాడక తప్పదు

ప్రతీ ప్రయాణంలో
మైలు రాళ్ళు వున్నట్లుగా

బ్రతుకు గమనం లోనూ ఎన్నో గీటురాళ్ళు
మన స్వచ్ఛతను లిఖిస్తుంటాయి

కదిలి పోయే కాలం వెంట
ఎన్ని స్మృతులు తచ్చాడుతాయో

ఓ ఆశయం కోసం ఆవిరైన బ్రతుకులు
అమృత స్మృతుల్ని మిగిల్చి పోతాయి

భద్రంగా కూడేసుకున్న బ్రతుకు తాలూకు
కలలు ముక్కలవ్వటం
ఎవ్వరూ తీర్చలేని వెలతి

బాధలు ఎప్పుడూ వందశాతం గ్రంథస్థం కావు
దృశ్యాలను చూసే కళ్ళు
మనసును తోడుక్కున్నప్పుడే
స్వప్నాలు శిథిల మవ్వటం కనిపిస్తాయి

భౌతికంగానో మానసికంగానో
గాయపడ్డ ప్రాణాలు తెరిపిన పడాలంటే..

అనివార్యంగా మరుపు లేపనాలు
మళ్లీ మళ్లీ రాసుకుంటూ వుండాలి

ఎవ్వరైనా ఇప్పుడు చెయ్యాల్సింది ఒక్కటే..
హృదయ కుహరం అహరహం

కొత్తదనాలు తొడిగెట్టు
ఆనందాల్ని పోగు చేసుకోవాలి..!

**- డా. కటుకోఝ్వల రమేష్**
సెల్:994903327

## సెల్లు ఫోను

తను మెత్తగా పిలిచింది
'రానూ' అన్నాను
బద్ధకం
కుబుసం విడిచిన
నాగరాజులాగా
వొళ్ళంతా సర్రున పాకుతున్నది
జూలు పెంచుకున్న
సోమరితనం
కాలు కదలనివ్వదు
అడుగు ముందుకు పడని
మనసు
మన్ను తిన్న పాము
సముద్రం ఒడ్డున కూర్చుని
వచ్చీపోయే అలలు
లెక్కపెడుతున్నట్టు
అరచేతి అద్దం
కొండంత పుస్తకం
యూట్యూబ్
రీల్సు వీడియోల
కలెగూర గంప
ఎంత తోడుతున్నా
నీళ్ళూరుతున్న ఊటబావి
మంచికే ప్రాణమయితుందో
చెడుకే స్నేహమయితుందో
తను ఎంత ముద్దుగా అడిగింది

వారానికి ఒక్కరోజు
నాడు ఏడడుగులు నడిచినట్టు
మార్కెట్ కెళ్ళి కూరగాయల
దుకాణాలన్నీ
కలియ తిరుగుదామని
వెళ్ళాల్సింది
అలా అలా ఆమెతో నడుస్తూ
పోయిన రోజులు
గత కాలపు తీపి ముచ్చట్లు
ఎన్నో ఏరుకునే వాడిని

వెన్నెల గొడుగేసుకుని
ఈ వీధి ఆ వీధి దాటుకుంటూ
మాటల పూదోటలో
అనుభూతులు
నెమరేసుకుంటూ పోయే వాడినే

ఛ...
ఈ సెల్లు ఫోన్ వలలో పడి
దాచుకోవాల్సిన అనుభవాలు
పంచుకోవాల్సిన జ్ఞాపకాలన్నీ
చేజారిపోతున్నాయి.

**- గజ్జెల రామకృష్ణ**
8977412795

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కొత్తపల్లి, జనవరి 23 (మనం న్యూస్ ):** ప్రజలందరూ ఓపికతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ఇందిరమ్మ గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై నరేందర్ రెడ్డి మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతులకు పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని రైతు కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12, ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాళ్లు రప్పలు వ్యవసాయ యోగ్యత లేని భూములకు కొండలకు గుట్టలకు రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు ఇందులో నిజమైనటువంటి రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇస్తామని ఆనాడు కేసీఆర్ ఘోరంగా ప్రజలను మోసం చేసి వంచించారన్నారు. దశలవారీగా ఏందిరమ్మ ఇళ్లకు బిల్లులను చెల్లిస్తామని చెప్పారు. పూర్తిగా స్థలం లేని వారికి ఏం చేయాలనని ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది అన్నారు. ప్రజలందరూ ఎవరు ఆందోళన చెందకుండా ఓపికతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకొని సంక్షేమ ఫలాలను పొందాలని పిలుపునిచ్చారు. గత బి ఆర్ ఎస్ పాలన అవినీతిమయంగా మారిందని విమర్శించారు. టిఆర్ఎస్ దొంగల ముఠా లక్షల కోట్లు దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. అందుకే ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ విశ్వసనీయత కోల్పోయిందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, ఏఈఓ సూచ్చారిత, పంచాయతీ సెక్రటరీ మహేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు దీకొండ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ దోమటి అశోక్,యూత్ అధ్యక్షుడు గంగయ్యా, టెంపుల్ చైర్మన్ రాజయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**బోయిన్ పల్లి , జనవరి 23 (మనం న్యూస్ ):** బోయిన్ పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేతాజీ 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టిన మహనీయుడు నేతాజీ అని, ఆయన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నేటి తరం విద్యార్థులు యువత నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ నేతాజీ దేశం గర్వించ దగ్గ గొప్ప మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్,ఉపాధ్యక్షులు మెట్టు రాకేష్, షాన్,సురేష్ బాబు,మల్లేష్ ,మధు ,బాబు తదితరులు పాల్గొన్నారు.



## హ్యాండ్ బాల్ పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించిన వివేకానంద విద్యాలయం విద్యార్థి

**గంగాధర, జనవరి 23 ( మనం న్యూస్):** రాష్ట్రస్థాయి జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో వివేకానంద విద్యాలయం విద్యార్థి ఎల్. సాయి చరణ్ గోల్ మెడల్ సాధించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 ఆధ్వర్యంలో ఈనెల 18 నుండి 20 వరకు కరీంనగర్ జిల్లాలోని డా. బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన టోర్నమెంట్ లో కరీంనగర్ జట్టు తరపున గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయం విద్యార్థి ఎల్. సాయి చరణ్ పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ జట్టు అత్యంత ప్రతిభ కనబరచి ఫైనల్ లో వరంగల్ జట్టు తో తలపడి ప్రథమ స్థానంలో గోల్ మెడల్ సాధించాడని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ పర్రెం లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుడి అనంతరెడ్డి అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో పాల్గొని పథకాలు సాధించేలా కృషి చేసినందుకు పాఠశాల పి. ఈ. టి శివాజీ ని కూడా అభినందించారు.విద్యార్థులు భవిషత్ లో ఎన్నో ప్రతిభలను చూపి క్రీడారంగంలో మరింత రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, నర్సింగరావు, పాఠశాల అధ్యాపక బృందం ఆశాభావం వ్యక్తం చేసి అభినందించారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిఐఈఓ వెంకటరమణ..

**కల్వకుర్తి జనవరి23(మనం న్యూస్):** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నాగర్ కర్నూల్ జిల్లా డిఐఈఓ వెంకటరమణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి, అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలను, రికార్డులను విద్యార్థుల హాజరు యూనిట్ టెస్టు పరీక్షల రిజల్ట్స్,వార్షిక పరీక్షలకు ప్రిపరేషన్ , విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఇంటర్ బోర్డు కమీషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచడమే కాక ఫలితాల శాతాన్ని పెంచాలని డిఐఈఓ సూచించారు.కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగర్ కర్నూల్ జిల్లాలో చక్కటి విద్యను అందిస్తు ప్రిన్సిపాల్ లెక్చరర్స్ సమిష్టి కృషితో మంచి ఫలితాలను సాధిస్తుందని,భవిష్యత్తులో జరగబోయే వార్షిక పరీక్షల్లో 100% రిజలట్స్ తేవాలని ఆదేశించారు.కళాశాలకు కావాల్సిన సైన్సు ప్రాక్టికల్స్ మౌళిక సౌకర్యాలు, సీసీ కెమెరాలు ఏర్పాటును పరిశీలించారు.అనంతరం స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు రెగ్యులరుగా హాజరై,భయం లేకుండా బాగా చదవాలని పరీక్షలు మంచిగా వ్రాసి 100% రిజలట్స్ తీసుకొని కల్వకుర్తి కళాశాలకు ఇంకా మంచి పేరు తేవాలన్నారు. ప్రిన్సిపాల్ రాంరెడ్డి కళాశాలలో విద్యార్థులకు చక్కటి యూనిఫామ్,ఐడి కారడ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేస్తున్న అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు,అధ్యాపకులు సదానందం గౌడ్,మహబూబ్ అలీ,మల్లేష్ భీమేష్,రాజేష్ , బాలరాజు,శ్రీనివాస్ , మల్లికార్జున్,పరశురాం, శ్రీనివాస్,జుబేర్,గిరిబాబు, లక్ష్మీకాంత్ సాగర్,తదితరులు పాల్గొన్నారు .



# మీ రచనలు మా అందరికీ ఆదర్శం

- మీ రచనలతో ప్రజలను మేల్కొల్పండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- 3 పుస్తకాలను ఆవిష్కరించిన బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో,జనవరి23( మనంన్యూస్):** గురువారం ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల సెమినార్ హాలులో డాక్టర్ గంద్ర లక్ష్మణరావు రచించిన ''రామాయణ కల్పవక్షం - లోకానుశీలనం'', డాక్టర్ మండలోజు నర్సింహాస్వామి రచించిన ''డాక్టర్ వెల్చాల కొండల్ రావు జీవితం - వాఙ్మయ సేవ'', ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ ''ఫ్రాగ్రన్స్ ఆఫ్ లైఫ్'' పేరిట రచించిన ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,ప్రముఖ రచయితలు డాక్టర్ వెలిచాల కొండల్ రావు, డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ రచనలు తమకు ఆదర్శమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వారి రచనలు తమకు పాఠాలే కాకుండా అప్పుడప్పుడు గుణపాఠాలు కూడా అవుతాయని వ్యాఖ్యానించారు. సమాజంలో నైతిక విలువలు, కుటుంబ బంధాలు పతనమవుతున్నాయని, రచయతలు, కవులు తమ రచనలతో మళ్లీ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరిగే చెడును, అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ధర్మం అనేది ఆధారంగా రచనలు, కవిత్వాలు రాయాలని కోరారు. ముగ్గురు ఉద్దండులు (తోపులు) రచించిన పుస్తకాలను నాలాంటి సామాన్యుడి చేతుల మీదుగా ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు.

## దేశ స్వాతంత్ర పోరాటంలో నేతాజీది కీలకపాత్ర

- మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ




**కరీంనగర్ బ్యూరో,జనవరి23 (మనంన్యూస్):** సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలోని చొప్పదండి రోడ్డులో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ , డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ , అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి , వైద్యుల అంజన్ కుమార్, అర్ష మల్లేశం లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం కీలక పాత్ర పోషించారని తెలిపారు., ఆజాద్ హింద ఫౌజ్ ను స్థాపించి దేశ స్వాతంత్రం కోసం ఎంతగానో పాటు పడ్డారని ఆయన చూపిన బాటలో నేటి యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల సుజిత్ కుమార్, అజీమ్ మహమ్మద్, ముస్తాక్ అహ్మద్, కలువల రాంచందర్, అమీర్, కుర్ర పోచయ్య, విక్టర్, పెద్ది గారి తిరుపతి, వంగల విద్యాసాగర్, రోళ్ళ సతీష్, సలీముద్దీన్, ముక్క భాస్కర్ , షబానా మహమ్మద్ అనీఫ్, ముల్కల కవిత యోనా, సత్తినేని శ్రీనివాస్, యనమల మంజుల, దీకొండ శేఖర్, దండి రవీందర్, పర్వత మల్లేశం ,హసీనా ,బషీర్, మాదాసు శ్రీనివాస్ ,మహమ్మద్ చాంద్, స్వప్న శ్రీ , కాడే రఘు, అశోక్, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన కాసారం ప్రజల చిరకాల స్వప్నం

- 2 కోట్ల 50 లక్షల తో కాసారం- గర్షకుర్తి గ్రామాల కు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి
- బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జనవరి 23, ( మనం న్యూస్):** గంగాధర మండలం కాసారం గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది. గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. కాసారం నుండి గర్శకుర్తి వరకు బీటీ రోడ్డు వేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులు మంజూరి చేయించారు. అధికారులను, కాంట్రాక్టర్ ను సమన్వయం చేస్తూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన కాసారం రోడ్డును పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. ఏ నాయకుడు కూడా రోడ్డు నిర్మాణం పై దృష్టి పెట్టలేదు.చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మేడిపల్లి సత్యం రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించి మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. గురువారం గంగాధర మండలం కాసారం వద్ద నూతనంగా వేసిన రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం విలేకరులతో మాట్లామాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని పల్లెల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కాసారం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం కాసారం గర్షకుర్తి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆరోజు ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు వారు తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పదంలో నిలుపుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కాసారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి, బుర్గు గంగన్న, అట్ల రాజశేఖరరెడ్డి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితేపల్లి కిషన్, కోల ప్రభాకర్, గంగాధర సుదర్శన్, మ్యాక వినోద్, వేముల అంజి, గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య, కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రాంరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, ఆముదాల రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్, అంగిరేకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ప్రజాపాలన దరఖాస్తులా?



- లబ్ధిదారుల ఆశలను నీరుగారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**వీణవంక-జనవరి23(మనంన్యూస్)** పేరుకుమాత్రమే ప్రజాపాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినట్టువుందని, లబ్ధిదారుల ఆశలను నీరుగార్చడమే తప్పా ప్రభుత్వం ఇచ్చిన హామీని ఏ ఒక్క టి అమలు చేసేటట్టులేదని హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చల్లూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఎన్నిదఫాలుగా దరఖాస్తులు పెట్టుకోవాలని, దరఖాస్తులు పెట్టుకోవడమే తప్పా ప్రజలకు ఒరిగేదేమిలేదన్నారు. రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేయడం పూర్తి అయిందని చెబుతున్నా చల్లూర్ గ్రామంలో 50శాతం మంది రైతులకు రుణమాఫీ ఇప్పటికి అమలు కాలేదని అన్నారు. రుణమాఫీపై ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అందరికి జరిగిన రుణమాఫీ వివరాలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలని సవాల్ విసారారు. ఖరీఫ్,రబీ సీజన్‌ల రైతుబందు డబ్బులు ఇంకా అందలేదని రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. రైతు భరోసా పథకాన్ని వానకాలం,యాసంగి కలిపి ఎకరానికి రూ. 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 6లక్షల ఇళ్ల హామీ ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేకపోయారన్నారు. అర్హులైన పేదలందరికి ఇళ్లను మంజూరు చేయాలని, రేషన్‌కార్డుల విషయంలో ఆధాయపరిమితి పెంచినా అర్హులందరికి కార్డులు అందడంలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు రూ.4వేలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయకపోవడమేమిటని ప్రశ్నించారు.ప్రభుత్వం మోసాలపై ఆధారపడి ప్రజలను విస్మరిస్తుందని, ప్రజాసమస్యలను ప్రశ్నించేవారిని అరెస్టులు చేయడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్‌రావు, సింగిల్‌విండో చైర్మెన్ విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మాడ వనమాల సాదవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పంచాయతీరాజ్ ఈఈ మృతి

**కరీంనగర్ బ్యూరో,జనవరి23( మనంన్యూస్):** కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్ చంద్రశేఖర్ (59) గురువారం గుండెపోటు మరణించారు. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన చంద్రశేఖర్ ఉద్యోగరీత్యా కరీంనగర్ లోని విద్యానగర్ లో నివాసం ఉంటున్నారు.ఉదయం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ ను హుటాహుటిన అపోలో రీచ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆయన తుది శ్వాస విడిచారు.

### చంద్రశేఖర్ మృతిపట్ల కలెక్టర్, ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

గుండెపోటుతో పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ మరణించిన విషయం తెలుసుకున్న మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి హుటాహుటిన అపోలో రీచ్ కు చేరుకొని ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మరణానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. చంద్రశేఖర్ మృతిపట్ల వారు సంతాపం ప్రకటించారు. ఆస్పత్రిని సందర్శించిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.అలాగే ఈఈ ఆకస్మిక మృతి విషయాన్ని తెలుసుకున్న పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజినీర్ లచ్చయ్య, క్వాలిటీ కంట్రోల్ ఈఈ సూర్యప్రకాశ్ తోపాటు పలువురు డిప్యూటీ ఈఈలు, ఏఈలు,మినిస్టీరియల్ స్టాఫ్ ఉద్యోగులు ఆస్పత్రికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు.



# గ్రామసభలో అర్హుల పేర్లు వెల్లడించిన అధికారులు

**ముత్తారం, జనవరి 23( మనం న్యూస్):** ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజా పాలన గ్రామసభను అధికారులు నిర్వహించి అర్హుల జాబితాను వెల్లడించారు . ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలపై అర్హులైన వారి పేర్లను అధికారులు చదివి వినిపించారు. అయితే ఈ పథకాలలో రేషన్ కార్డుల జాబితాలో వందల మంది దరఖాస్తులు చేసుకోగా 71మంది పేర్లు జాబితాలో వచ్చాయని,అవి కూడా అర్హులకు కాకుండా అనర్హుల పేర్లు వచ్చాయని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లకు ముత్తారం గ్రామంలో 1267 మంది దరఖాస్తు చేసుకోగా అందులో నుండి ప్రజాపాలన గ్రామసభలో 641 మంది జాబితాను చదివి వినిపించారు దీంతో గ్రామసభ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు కుడా రావడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది అరులైన వారి పేర్లు జాబితాలోకి రాకపోవడంతో ప్రజలు అధికారులను నిలదీశారు దీనిపై ముత్తారం ఎంపిడిఓ సురేష్ ను ముత్తారం కార్యదర్శి నరేశ్ ను చరవాని ద్వారా సంప్రదించగా పొంతనలేని సమాదానాలు తడపడుతూ చెప్పారు ఇవ్వి అస్సలు ప్రజాపాలనలో ప్రజలు చేసిన దరఖాస్తులేనా లేక అంతకుముందు చేసిన దరఖాస్తుల అనేది వారికీ కూడా పూర్తి సమాచారం లేదు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా ఇండ్లు స్థలం లేని వారిని విడిచిపెట్టి ఇండ్లు భూమి జాగలు ఉన్నవరివి పేర్లు కూడా వచ్చాయి.అధికారుల నిర్లక్ష్యంతో చనిపోయిన వారిని కూడా బ్రతికించి ఉన్నట్లు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో వారి పేర్లు రావడం ఎవరి నిర్లక్ష్యం దీనికి సమాధానం ఎవ్వరు చెప్పుతారు ఈ సర్వే విజయవంతంగా పూర్తి అయినట్టు ఎంపీడీవో ప్రకటించారు అసలు సర్వే పూర్తయినట్టు లేదని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు చనిపోయిన వారిని కూడా బతికించారు కాబట్టి ఈ సర్వేను పూర్తి చేశారా మధ్యలోనే వదిలేశారా.ఈ జాబితా చూస్తే పూర్తి సర్వే చేయలేదని ప్రజలకు అర్థం అవుతుంది ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ పోలీస్ పనిచేస్తుంది

**రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్**





**మెదక్, 23 , జనవరి-2025:** గురువారం డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించడానికి మెదక్ జిల్లాకు విచ్చేసిన డిజిపి డాక్టర్ జితేందర్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్, అనంతరం పండితులు వేదమంత్రాలతో డీజీపీకు స్వాగతం పలికారు సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకంతో ప్రారంభించారు. తదుపరి పోలీస్ కవాతు లో పాల్గొన్న డిజిపి డాక్టర్ జితేందర్ గౌరవ వందన స్వీకరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాకు మంచి పరే గ్రౌండ్ రావడం శుభ సూచికం అన్నారు పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు.పోలీసులు క్రమశిక్షణ తో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుంది చెప్పారు.పోలీసులకు సంబంధించిన ప్రతి విషయన్ని ప్రభుత్వం దగ్గర తీసుకువెళ్తానన్నారు సరెండర్ లివులు బిల్లుల కోసం 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం రిలీజ్. చేయడం జరిగిందని చెప్పారు.ఆరోగ్య భద్రతకోసం కూడా 75 కోట్లు విడుదలైనట్లు డిజిపి తెలిపారు.మీకోసం నేనున్నాను డీ జి పి.. మెదక్ పోలీస్ శాఖకు భరోసా కల్పించారు.అమీన్పూర్, రాయపోల్, చేగుంట, నార్సింగి,మండల కేంద్రాలలో కొత్త బిల్డింగు ల మంజూరుకు. ఇతర కొత్త మండల కేంద్రాలలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకుంటాం . అన్నారు. మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నిబద్ధత క్రమశిక్షణ గల అధికారిగా ప్రథమ స్థానంలో నిలుస్తారన్నారు.నేను నిర్మల్ ఏసీపీగా ఉన్నప్పుడు ఆయన కడెం ఎస్పీగా పనిచేశారని చెప్పారు.అప్పటినుండి మెదక్ ఎస్పీ ఉదయ కుమార్ రెడ్డి పనితీరు తెలుసన్నారు ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ పోలీసులు క్రమశిక్షణ గల పోలీసులుగా పేరు సంపాదించుకున్నారు అని అన్నారు ప్రజల శాంతిభద్రత పరిరక్షణ విషయంలో పోలీసులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారు అని వివరించారు.నక్సల్స్ సమస్యల మీద నార్కోటిక్ డ్రగ్స్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని పేర్కొన్నారు.తెలంగాణ పోలీసు పటిష్టంగా ఉంది టెక్నాలజీని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని కేసును త్వరితన ఛేదించేందుకు కృషి చేస్తున్నాం. అన్నారు. పోలీస్ శాఖ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది అని చెప్పారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరిగిన వందకు డయల్ చేయాలి అన్నారు.అర్బన్ ఏరియాలో అయితే పోలీసులు పది నిమిషాలు సంఘటన స్థలానికి చేరుకుంటారు గ్రామీణ ప్రాంతాల్లో అయితే 15 నిమిషాలు సంఘటనకు చేరుకుంటారు. అన్నారు. పోలీస్ సేవలు ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు రాష్ట్రంలో వందకు డయల్ సేవలందించేందుకు 2000 వాహనాలు అందుబాటులో ఉన్నాయి. అని వివరించారు ఏ సమస్య ఉన్న వందకు డయల్ చేయాలి...సైబర్ క్రైమ్ డిజిటల్ క్రైమ్1930 సంప్రదించాలన్నారు ఈ నెంబర్ను ప్రజలందరూ తక్షణమే రిజిస్ట్ చేసుకోవాలి అని తెలిపారు.సైబర్ క్రైమ్ తో 180 కోట్ల రూపాయలు రికవరీ చేశాం అని చెప్పారు. 300....కోట్లను వేరే అకౌంట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్నము అని తెలిపారు.ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 వంటలు సేవలందిస్తుంది అని అన్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పోలీసులంటే 24 గంటలు డ్యూటీలు ఉండే వ్యక్తులు..ప్రతిపక్ష నాయకులకు పోలీసులకు బందోబస్తు కల్పించే రక్షకులు. 24 గంటలు పని చేస్తారు. అన్నారు.కష్టపడి పని చేసే పోలీసులకు పోలీస్ కానిస్టేబుల్ కొన్ని సమస్యలు ఉన్నాయన్నా రు.పోలీస్ మిత్రులకు మెడికల్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. 13 నెలలు కొత్త బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి..యూనిఫామ్ సర్వీస్ లో ఉండి వారికి వారి సమస్యలు చెప్పుకోలేక భయపడుతున్నారు. టి ఏ, డి ఎల్ కూడా రావడం లేదు అన్నారు.దీన్ని మొదటి ప్రాధాన్యతగా చూడాలి. అని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి కొన్ని పోలీస్ స్టేషన్ భవనాలు చాలా పెండింగ్లు ఉన్నాయి. కొత్త పోలీస్ స్టేషన్ లు కూడా కావాలన్నారు. మాసాయి పేట, నార్సింగి, హవేలీ ఘన్ పూర్, మండలలకు కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి. అని చెప్పారు మెదక్ పట్టణానికి ఒకే పోలీస్ స్టేషన్ ఉంది.అమీన్ పూర్ కు ఒక ఎకరం స్థలం కూడా కేటాయించడం జరిగింది ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు.రాయపోల్ పోలీస్ స్టేషన్ అద్దెభవన్లో నడుస్తుంది అక్కడ కూడా నూతన పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణం. అవసరం ఉంటుందన్నారు.కొన్ని ప్రాంతాల్లో సీసీటీవీలు పని చేయడం లేదని మండల కేంద్రంలో సిసిటీవీ నిర్వా హనకు సహకరించాలని డిజిపి ని ఎంపీ కోరారు. పోలీసులకు డ్యూటీ తో పాటు శారీరక శ్రమ అవసరం అని అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, పోలీస్ శాఖ ఉన్నతాధి కారులు జిల్లాలో అన్ని మండలాల ఎస్సైలు , కానిస్టేబుల్స్ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# నిరసన... నిలదీత





**చిన్నకోడూరు, జనవరి 23, మనం న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ తదితర పథకాలకు సంబంధించి నిర్వహిస్తున్న గ్రామ సభలు నిరసన, నిలదీతలతో సాగుతున్నాయి. లబ్ధిదారులు జాబితాలో తమ పేర్లు లేవంటూ అధికారులను ఎక్కడికక్కడ నిలదీస్తుండగా వారికి తోడు బిఆర్ఎస్ శ్రేణులు కలవడంతో నిరసనలు ముదిరి పాకాన పడుతున్నాయి. ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఏ విధంగా సమాధానాలు చెప్పాలో అర్థంకాక అధికారులు తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎవరికి ఇండ్లు ఇస్తారు, ఎవరికి రేషన్ కార్డులు ఇస్తారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులో నిర్వహించిన గ్రామ సభలో అధికారులు సోమిరెడ్డి, ఆర్.ఐ. మల్లికార్జున్ లు గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఎవరినడిగి మీకు నచ్చినట్టు సర్వే చేశారు? సర్వే చేసినప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు లిస్టులో రావాల్సి ఉండగా కేవలం కాంగ్రెస్ అనుయాయులకు మాత్రమే పేర్లేలా వచ్చాయంటూ కొందరు ప్రశ్నించగా వృత్తిరీత్యా ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్న కొందరి పేర్లు లిస్టులో వచ్చాయంటూ కొందరు గ్రామస్తులు అధికారులను ప్రశ్నలతో నిలదీశారు. వీరికి తోడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ నిలదీశారు. 1033 మంది దరఖాస్తులు చేసుకుంటే 400 మంది పై చిలుకు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులుగా ఎలా ఫోటోలు తీస్తారని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులలో ప్రజలకు మొండిచేయి చూపించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవాలనే ఉద్దేశం తప్ప ప్రజలకు లబ్ధి చేకూర్చాలనే ఏమాత్రం ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ప్రజలను అయోమయానికి గురి చేయకుండా తగిన గౌరవం ఇవ్వాలన్నారు. ఇది గ్రామ సభలా... లేక కాంగ్రెస్ సభలా... అంటూ గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. గ్రామసభల్లో పోలీసులకు పనేంటని, ఎవరేమి మాట్లాడినా పోలీసులతో పక్కకు నెట్టివేయించడం ప్రజలను కించపరచడమేనంటూ విమర్శించారు.

**గంగాపూర్ లో అదనపు కలెక్టర్ పరిశీలన**

గంగాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభను అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పరిశీలించారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో లబ్ధి చేకూరకుండా చూడాలని, అర్హులకు మాత్రమే ప్రభుత్వ ప్రతిఫలాలు అందాలన్నారు. ప్రతి ఒక్కరికి అధికారులు సమాధానం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# సంక్షేమమే మా లక్ష్యం

- **పేదోళ్లకు సొంతిండ్లు**
- **రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**



**సంగారెడ్డి, జనవరి 23, మనం న్యూస్ ప్రతినిధి:** సంక్షేమమే తమ అభిమతమని, దశల వారీగా ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే దిశగా కృషి చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఒక్కో హామీని అమలు చేస్తూ సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని నేరెడిగుంట గ్రామంలో ప్రజాపాలన, గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొనగా పలువురు సంక్షేమ పథకాలకు సంబంధించిన పథకాలకు దరఖాస్తులను అందజేశారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. 1994లో అప్పటి ప్రభుత్వ హయాంలో భూములు లేని వారికి ఐదెకరాల స్థలం కేటాయించిందని, ప్రస్తుతం అది ఖాళీగా ఉన్నందున వెంటనే సమగ్ర స్థల దర్యాప్తు చేపట్టాలని ఆర్డీఓ పాండుకు సూచించారు. అట్టి స్థలంలో ఇంటి స్థలాలు లేని వారికి స్థలాలు ఇచ్చిమరీ గృహ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పింఛన్లకు అర్హులైన వారికి తప్పనిసరిగా రాబోయే రోజుల్లో పెన్షన్లు అందజేస్తామని, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితాలు సేకరించి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. నేరెడిగుంట గ్రామంలో 127 మందికి రైతు రుణమాఫీ ఇంకా అమలు కావాల్సి ఉందని, మాఫీకి సంబంధించిన విషయంపై స్పందించి త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. నేరెడిగుంట నుండి బ్రాహ్మణపల్లి చౌరస్తాకు వెళ్లే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని, ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే పిహెచ్.సీ.లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందులత మల్లేశం, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జోగిపేట ఆర్డీఓ పాండు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

- **కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ**

**సిద్దిపేట అర్బన్, జనవరి 23, మనం న్యూస్:** సిద్దిపేట నియోజకవర్గ పరిధిలో నిర్మిస్తున్న సిద్దిపేట- ఎల్కతుర్తి జాతీయ రహదారిలో భాగంగా రాజ్ గోపాల్ పేట గ్రామం వద్ద సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్ తోకూడిన డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని ఇటీవల గ్రామ ప్రజలు మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును కోరారు. ఈ సందర్భంగా కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీకి సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని లేఖ రాశారు. ప్రజాప్రయోనాల దృష్ట్యా, ఒక కి.మీ. సెంట్రల్ లైటింగ్, ఫుట్ పాత్ తో కూడిన డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని లేఖలో కోరారు.

# నేడు ప్రైవేటు పాఠశాలల కొత్త సంఘం ఏర్పాటు



- **ఉపాధ్యాయులకు సౌకర్యాల కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం**
- **నాయకులు జగ్గు మల్లారెడ్డి**

**సిద్దిపేట, జనవరి 23, మనం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మొదలుకొని నేటి వరకు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యమవుతూ ట్రస్మా పేరుతో నిర్వహించిన ఉపాధ్యాయ సంఘ కార్యక్రమాలన్నీ రాబోయే రోజుల్లో బీ- స్మార్ట్ (బడ్జెట్) సంఘం పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి తెలిపారు. ఒక వైపు ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే మరో వైపు విద్యార్థులకు నాణ్యమైన విద్య, అందుబాటులో ఫీజులు అనే లక్ష్యంతోనే ముందుకు సాగనున్నట్లు తెలిపారు. బడ్జెట్ పాఠశాలల సంఘం పేరుతో నేడు తుర్క యాంజాల్ లోని శుభం కన్వెన్షన్ లో తొట్టతొలి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సమావేశానికి రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరవుతున్నారన్నారు. సిద్దిపేట నుండి కూడా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు తరలి రావాలని కోరారు. గురువారం నాడు స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘం ఆవిర్భావ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిసి సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ ఏ. వివిన్ రెడ్డి, ఏఐసిసి కో ఆర్డినేటర్ కత్తి వెంకట స్వామి, టీపీసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డిలు హాజరవుతున్నారన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూనే ప్రజలకు అందుబాటులో ఉండేలా ఫీజులను తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రతినిధులు భగవాన్ రెడ్డి, సత్యం, శ్రీకాంత్, రవిందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వెంకటేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో...ఏ.సి.బస్సుల్లో హైదరాబాద్‌కు

- **ఏడాదిలోనే 134 కోట్ల మంది ప్రయాణం**
- **త్వరలోనే ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాల భర్తీ**
- **రిటైర్డ్ ఉద్యోగులకు కార్గో సేవల్లో చోటు**
- **రాత్రి వేళల్లో జిల్లాల నుంచి బస్సు సౌకర్యం**
- **రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్,జనవరి 23,(మనం న్యూస్):** హుస్నాబాద్ ప్రజలు భవిష్యత్తులో ఏ.సి.బస్సుల్లో హైదరాబాద్‌కు పోయే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామని రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ బస్‌స్టేషన్‌ను రూ.2 కోట్లతో అధునీకరించడంతో గురువారం రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ సుమారు రూ.2 కోట్లతో హుస్నాబాద్ బస్టాండ్ పునరుద్ధరణ చేసి గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఆనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలందరికీ తెలవాలనే ఉద్దేశ్యంతోనే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఆర్టీసీలో మహాలక్ష్మీ పథకం కింద 134 కోట్ల మంది మహిళలను రూ.4500 కోట్ల విలువ గల డబ్బులను మహిళలు ఆదా చేసుకున్నారని చెప్పారు. గత డిసెంబర్ 9 నుంచి రవాణా చేస్తూ, యాక్సిడెంట్‌ల శాతాన్ని తగ్గిస్తూ బస్సులో పూర్తి శాతం ప్యాసింజర్లను ఎక్కించుకుని ప్రయాణం నడిపిస్తున్నటువంటి డ్రైవర్లు, కండక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల శ్రమతోనే ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. 134 కోట్ల మంది ఏడాదిలో ప్రయాణం చేయడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ బస్సు డిపో ఏర్పడ్డ నాడు తొలి డి.ఎమ్.గా ఉన్న వ్యక్తి ఇవ్వాళ ఈ.డి.గా ఉండటంతో డిపో అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బస్సుల సౌకర్యం జిల్లా కేంద్రాల నుంచి రాత్రి రావడానికి రావడానికి, పోవడానికి, ఇతరత్రా పాఠశాలల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బస్సులు నడిపిస్తామని పేర్కొన్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న బస్సు డిపో నష్టాల నుంచి రూ.41 లక్షల ఆదాయం లాభంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. వంద మంది బస్సులు ఎక్కితే 69 మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. 31 మంది మగవాళ్లు మాత్రమే టిక్కెట్ తీసుకుని ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మీ స్కీంతో బస్సుల రద్దీ పెరగడంతో కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేసారు. గతంలో 1350 బస్సులు పోతే ఒక్క బస్సు కూడా బీఆర్ఎస్ సర్కార్ కొనలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదిలోనే 1000 బస్సులు కొనుగోలు చేసామని, మహిళా సంఘాలతో 600 బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో 3500 మంది రిటైర్‌మెంట్ అయ్యారని ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులకు డ్రైవర్లు, కండక్టర్లు, ఇతరత్రా పోస్టుల పేరు మీదుగా నియామక ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ములుగు, పెద్దపల్లి జిల్లా కేంద్రాలకు బస్సు డిపోలను కేటాయించమని తెలిపారు. బస్సుల యొక్క ఆదరణ పెరిగిందని...మా ఊరికి బస్సు కావాలని ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగిందన్నారు. సీఎం, సహచర మంత్రులంతా కలిసి రాష్ట్రంలో అవసరమైనన్ని బస్సులు కొనుగోలు చేసి ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు పోవాలని, మహిళలు ఉచిత ప్రయాణం పొందేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో పొగమంచు కాలుష్యంతో అక్కడ ప్రజలు నివసించే పరిస్థితి లేకుండా అయ్యిందన్నారు. హైదరాబాద్ అట్లా కావొద్దు అని ఎలక్ట్రికల్ బస్సులు కొత్తవి తీసుకువచ్చి హైదరాబాద్ పెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రయాణికుల సౌకర్యం, కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ ఈ మూడు నినాదాలతోటి ఆర్టీసీని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల బకాయిలు చెల్లించామని, ఆర్టీసీ కార్మికులకు ఎక్కడా కూడా ఇబ్బంది లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీసీలో ఉండి చనిపోయిన కుటుంబాలకు కారుణ్య నియమాకాలు ఇస్తున్నామని స్పష్టం చేసారు. తప్పకుండా ఆర్టీసీని ఢిల్లీకి వెళ్లినపుడు మన రాష్ట్రంలో తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగిందన్నారు. రవాణా పరంగా ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవాలని రవాణా శాఖ పరంగా అనేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మీ ప్రాణాలు రక్షించుకోవడమే కాదు..మీ తప్పిదం వల్ల ఎదుటి వారి ప్రాణాలకు ఇబ్బంది కలిగించవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు ఓపికతో చట్టపరమైన ఖాకీ డ్రెస్సు వేసుకుని బస్సు నడుపుతూ ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేర్చుతున్నారని తెలిపారు. ఆర్టీసీ కుటుంబ సభ్యులందరినీ భాగస్వామ్యం చేసి కార్గో సేవలు ప్రారంభించామన్నారు. ఆర్టీసీలో రిటైర్డ్ అయితే కార్గో సేవల్లో ఉద్యోగం చేసేందుకు అక్కడి అధికారులను కలవాలని సూచించారు. అంతకుముందు సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్టీసీ ఈ.డి.ఖాన్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ-రవీందర్, కౌన్సిలర్ కోమటి స్వర్ణలత-సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్టీఏ కొండల్ రావు, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.



# ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అవకాతవకల్ వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

**జనవరి 23 మనం న్యూస్ త్రిపురారం మండలం:** 22-01-2025 తేదీన గ్రామసభ పది గంటల సమయంలో జరిగింది.ఈ కార్యక్రమం గ్రామంలోని బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు రావలసిన సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు,చెందాల్సిన వారికి చెందకుండా ప్రభుత్వ ఉద్యోగస్తుల తల్లిదండ్రులకు ఎన్నారై కుటుంబ సభ్యులకు అధిక భూమి ఉన్న కేటాయించడం అందువలన రేపటినుండి 23-01- 2025 నుండి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చెందాలని గ్రామపంచాయతీ దగ్గర నిరాహార దీక్ష చేస్తున్నట్లు.అర్హత ఉన్న పేదలకు కాకుండా అనార్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చాయని మరల సర్వే నిర్వహించి పేదలకున్యాయం చేయాలనిఅర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసి తీసుకోవాలని వంగాల విజయ్ తెలిపారు.ఈదీక్ష అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు తెలిపారు.





# వివిఎస్ లక్ష్మీపురంలో దేవుని మాన్యం కబ్జా

- అక్రమంగా విక్రయించిన గ్రామానికి చెందిన వ్యాపారులు
- దేవున్ని మాన్యం కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి
- మాన్యం భూమి రక్షణ కోసం ఒక్కటైన గ్రామస్తులు

**మహబూబాబాద్, జనవరి 23 (మనం ప్రతినిధి):** మహబూబాబాద్ మండలంలోని విఎస్ లక్ష్మీ పురం గ్రామంలో శ్రీ ఆంజనేయ దేవాలయ మాన్యం భూమి కబ్జాకు గురైంది. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యాపారాలు దర్జాగా విక్రయించి సొమ్ము చేసుకున్న వైనం ఆలస్యంగా వెలుగుచూసింది. తక్షణమే స్పందించిన గ్రామస్తులు దేవున్ని మాన్యం భూమిని కాపాడేందుకు ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గురువారం మీడియా తో మాట్లాడుతూ... గ్రామకంఠానికి చెందిన భూమిని దేవాలయ అభివృద్ధి కోసం కేటాయించారని గ్రామానికి చెందిన పూర్వీకులు, పెద్దలు పేర్కొన్నారు. కబ్జాకు గురైన మాన్యం భూమిని రక్షించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరుతున్నారు. అట్టి భూమిలో రామాలయం నిర్మాణం చేపట్టాలని, అలాగే శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంను అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ గ్రామ కంఠానికి చెందింది కాబట్టి దీనిపై అందరికి హక్కు ఉంటుంది ఇందుకోసం అందరూ పోరాడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు సురుగు ఐలయ్య, ఆకుల యాకాంతం, పరకాల గుట్టయ్య, పరకాల శ్రీనివాస్, పుణ్యపూర్తి వీరేంకులు, పచ్చిపాల ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు పట్ల ఆందోళన వద్దు

**గ్రామసభలలో చదివిన జాబితా ఫైనల్ కాదు • గ్రామసభల్లో అందించిన దరఖాస్తులను విచారించాకే తుది జాబితా తయారు**

- విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారానికి 9 కోట్లు మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తిరుమలాయపాలెం, జనవరి 23(మనం న్యూస్):** సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. తిరుమలాయపాలెం మండలం కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, తిప్పారెడ్డిగూడెంలో 15 లక్షలతో, జల్లేపల్లి గ్రామంలో 30 లక్షలతో, హైదర్ సాయిపేట గ్రామంలో 25 లక్షలతో, పడమటితండ గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు, జోగులపాడు గ్రామంలో 35 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, చంద్రుతండ గ్రామంలో 13.30 లక్షలతో,మహమ్మదాపురం గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కేశవపురం గ్రామంలో రాబోయే 5 రోజులలో హైటెన్షన్ విద్యుత్ వైర్లకు సంబంధించి పనులు ప్రారంభమవుతాయని అన్నారు. 4 పథకాల అమలుకు సంబంధించి నిర్వహించిన గ్రామ సభలలో చదివిన జాబితా ఫైనల్ కాదని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే బాధ్యత తనదని అన్నారు. గ్రామ సభ జాబితాలో పేరు లేకపోతే ఆందోళన అవసరం లేదని అన్నారు.జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రారంభమవుతాయని, ఈ పథకాలకు అర్హుల ఎంపిక నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. గ్రామ సభలలో చదివే జాబితాలో అనర్హులు ఉంటే లిఖిత పూర్వకంగా సమాచారం అందిస్తే విచారించి తొలగించడం జరుగుతుందని అన్నారు. తిప్పారెడ్డిగూడెంలో పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్డులు నిర్మాణం చేయనున్నట్లు, ఇంటి మీద నుంచి వెళ్ళే విద్యుత్ లైన్ల తొలగింపు, విద్యుత్ లైన్ ఎక్స్ టెన్షన్ పనులు మంజూరయ్యాయని, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు మళ్ళీ వేసుకునేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా గ్రామసభలలో ప్రజల మధ్య వివరాలను తెలియజేసి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతున్నదని అన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు, అవసరమైన లింక్ రోడ్డు, వరదలో పాడైన రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తానని అన్నారు. ప్రజలు గతంలో చెప్పిన విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారం కోసం సుమారు 9 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం మోపిన అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జనవరి 26 నుంచి ఎకరానికి 12 వేలు వ్యవసాయ యోగ్యమైన భూములకు అందిస్తామని అన్నారు. భూమిలేని కూలీల కుటుంబానికి సంవత్సరానికి 12 వేల సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.హైదర్ సాయిపేట గ్రామంలో మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యమైతే బిల్లులు రావడం ఆలస్యం అవుతుందని అన్నారు. గతంలో మంజూరు చేసిన పనులతో పాటు నేడు శంకుస్థాపన చేసిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. జోగులపాడు గ్రామంలో 20 లక్షలతో జీపి భవనం, 15 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామంలో సాగుకోసం ఏర్పాటు చేసిన మోటర్ కు విద్యుత్ సరఫరా చేసే విధంగా 4 పోల్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ బాబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ. సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందచేయాలి



- గ్రామసభలో ఎంఎల్‌సి తాతా మధుసూదన్

**ముదిగొండ, జనవరి 23(మనం న్యూస్):** ఇంటింటా నిర్వహించిన సర్వేలో నిజమైన లబ్ధిదారులను గుర్తించిన వారికి తక్షణమే పథకాలు అందజేయాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ప్రజాపాలనలో నాలుగు ఎజెండాలు పెట్టి నడిపిస్తున్నారని, కనీసం వీటినైనా సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏదో పని కారణంగా సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా ఇంటి దగ్గర లేని వారిని గుర్తించి వారు దరఖాస్తులు కూడా పరిగణనలోకి తీసుకోవాలని మండల అధికారులను ఆయన సూచించారు. ఇచ్చిన పథకాలపై కలెక్టర్, మంత్రులు దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే అవి సాధించేంత వరకు శాసనమండలిలో ప్రజల తరఫున తమ వాణీని వినిపిస్తానని ఆయన అన్నారు. గ్రామసభలో ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్సీ మొరపెట్టుకున్నారు. కొన్ని దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన తహశీల్దార్, ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లారు. తాత మధుసూదన్ వెంట మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకటి, సీనియర్ నాయకులు బంకా మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె కాజా, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం, శంకర్, నాగార్జున, కొమ్మూరి రమేష్, పొనుకుల కోటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# పేరాయిగూడెం గ్రామసభలో వసతులు నిల్

- ఇబ్బందులు పడ్డ ప్రజలు

**అశ్వారావుపేట, జనవరి 23(మనం న్యూస్):** పేరాయిగూడెం పంచాయితీలో నిర్వహించిన గ్రామసభలో కనీస వసతులు లేకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది.కార్యక్రమానికి వచ్చిన ప్రజల సంఖ్యను అంచనా వేయడంలో అధికారులు విఫలమవడంతో నీడ కోసం టెంట్లు,కూర్చోవడానికి కుర్చీలు సమకూర్చలేకపోయారు.దీనివల్ల ఎండ తీవ్రతకు చిన్నపిల్లలు,మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తొలుత గ్రామసభ సజావుగా సాగినా,అనంతరం రసాభసగా మారింది. అధికారులు చదివిన జాబితాలో అర్హులైన కొందరి పేర్లు లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కనీస వసతులు కూడా కల్పించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.అధికారుల హామీ:అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందజేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ప్రజలు కొంతమేరకు సర్దుమణిగారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయం

- న్యాయమూర్తి జి.భానుమతి
- నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు
- ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, పాలు, పండ్లు, రొట్టెలు, పంపిణీ




**పాల్వంచ, జనవరి 23(మనం న్యూస్):** నేతాజీ యువజన సంఘం సేవలు అభినందనీయమని న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ జి భానుమతి అన్నారు. గురువారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, న్యాయమూర్తి జి.భానుమతి హాజరయ్యారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు,ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ముందుగా నేతాజీ యువజన సంఘం నాయకులతో కలిసి ఆమె సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జి.భానుమతి మాట్లాడుతూ.. నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రోగులకు పాలు, పండ్లు, రొట్టెల పంపిణీ అభినందనీయమన్నారు. నేతాజీ యువజన సంఘం తమ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపర్చాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ సోమరాజు దొర, ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నామ బుచ్చయ్య, కొండలరావు, నేతాజీ యువజన సంఘం లీగల్ అడ్వైజర్ మెండు రాజమల్లు, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఏవి రాఘవ, ఎండి అబ్దుల్ రజాక్, జె. స్టాలిన్, ఎండి రావూఫ్, జారె బిక్షం, ఓం ప్రకాష్, ముగిది శ్రీరామ్, మీసాల సత్యం, ఎండి ఆసిఫ్, జె.రమణ. సద్దాం, రామినాయుడు, వివిధ సంఘాల నాయకులు సయ్యద్ రషీద్, ఎండి మంజూర్, బండి ఎల్లారావు, డోలి శ్రీనివాస్, శనగ రామచంద్రరావు, ఎండి మస్తాన్ ఖురేషి, ఉబ్బెన శ్రీను, ఎండి యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



# నాగుపల్లి గ్రామ సభలో రసా బస

## వాగ్వాదానికి దిగిన ప్రజలు

**అశ్వారావుపేట, జనవరి 23(మనం న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం నాగుపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామసభ రస బసగా సాగింది. నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు కోసం నాగుపల్లి లో గ్రామసభ నిర్వహించారు. నాగుపల్లి ప్రజలు ఎంపీడీవో, నాగుపల్లి గ్రామ సెక్రెటరీనాగేంద్రబాబు ఏ ఈ ఓ వినోద్ కుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మీద నాగుపల్లి గ్రామస్తులు అందరూ కలిసి రేషన్ కార్డులు వచ్చిన పేర్లు మరియు ఇందిరమ్మ ఇండ్లకు వచ్చిన పేర్లు సెక్రటరీ నాగేంద్రబాబు, మండల డెవలప్మెంట్ ఆఫీసర్ పేర్లు చదివాక నాగుపల్లి ప్రజలు మొత్తం తిరగబడి అధికారులను ఏమీ పని చేయనీయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు గురించి ఒకరు కూడా పట్టించుకోకుండా అధికారుల మీద వాగ్వాదానికి దిగారు. నాగుపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభ రాష్ట్ర రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో చేస్తుంది అనుకుంటే గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతతో లాస్ట్ కి గ్రామ సభ జరక్కుండా ఆగిపోయింది నాగుపల్లె ప్రజలందరూ మళ్లీ సర్వే చేసి ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేచి న్యాయం చేయాలని నాగుపల్లి ప్రజలు కోరుకుంటున్నారు.

# అర్హులయిన లబ్దిదారులందరికీ పదకాల వర్తింపు



- లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయండి
- గ్రామసభలో ఎం ఎల్ ఏ వెంకట్రావు

**చర్ల, జనవరి 23 (మనం న్యూస్):** అర్హులయిన లబ్దిదారులందరికీ ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తామని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేసారు. గురువారం చర్ల మండలం దేవరాపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు రకాల పథకాలు అర్హులయిన ప్రతి ఒక్కరికీ అందుతాయని, ఈ విషయంలో ఆందోళన చేందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పథకాల మంజూరు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలలో తమ పేరు రాకపోతే ఆందోళన చెందవద్దన్నారు. పదకాలు మంజూరు కాని పక్షంలో అదికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పథకాల మంజూరు విషయంలో ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మవద్దని అన్నారు. రాజకీయ లబ్దికొరకు చేసి ఇటువంటి ప్రచారాలను పట్టించుకోవద్దని పేర్కొన్నారు.

పదకాలకు లబ్దిదారుల ఎంపికలో అదికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ఆదేసించారు. ప్రతి గ్రామసభలో స్దానికుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. నిష్పక్షపాతంగా వ్యవహరించి అర్హులకు నష్టం జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. మండల ప్రత్యేక అదికారి రాంప్రసాద్, వ్యవసాయ అదికారిణి లావణ్య, పంచాయతీ కార్యదర్శి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇద్దరు కుమార్తెలతో సహా తల్లి ఆత్మహత్య



**మధిర,జనవరి 23(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో వివాహిత తన ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్యకు పాల్పడింది. ఒక దొంగతనం కేసులో భర్తను షేక్ బాజీని ఖమ్మం పోలీసులు అదుపులో తీసుకున్నట్లు గురువారం ఇద్దరు కానిస్టేబుళ్లు నిదానపురం గ్రామానికి వచ్చి అతని భార్య ప్రేజాకు తెలిపారు. ఈ కేసుపై ఆమెను ప్రశ్నించారు. దీంతో అవమానంగా భావించిన ప్రేజా (35 ) తన ఇద్దరు కుమార్తెలు మెహక్(6), మెనురూల్ (7) లను చంపి ఉరి వేనుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.



# సంక్షేమ పథకాల స్వర్ణ యుగం నడుస్తుంది

- ప్రజల మొహాలలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యం
- మధ్యవర్తులను నమ్మి మోసపోకండి
- ఎవరు డబ్బులు అడిగినా పోలీస్ శాఖకు సమాచారం అందించండి
- సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



**కరకగూడెం, జనవరి 23 (మనం న్యూస్):** సంక్షేమ పథకాల స్వర్ణయోగం నడుస్తుంది, ప్రజల మొహాలలో చిరునవ్వు చూడడం ప్రభుత్వ లక్ష్యం మధ్యవర్తులను నమ్మి మోసపోకండి సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరం జరుగుతూనే ఉంటుంది అని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేసి ప్రతి పేద బడుగు బలహీన కుటుంబాలకు ఈనెల జనవరి 26 ఘనతంత్ర దినోత్సవం నాడు ప్రతి పేద కుటుంబానికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియని అని లిస్టులో పేరు రాని వారు ఎవరు నిరుత్సాహ పడకూడదని ఈ నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 వందల ఇల్లు నా కోటాలో వచ్చాయని ప్రతి ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తగా పెళ్లి అయిన వారికి రేషన్ కారడ్స్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజాపాలన గ్రామసభలో ప్రజలే అర్హులను గుర్తించాలని తెలియజేశారు.నా నియోజకవర్గంలో పేదవాడు అయితే చాలు పార్టీలకు అతీతంగా అన్ని ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఆయన అన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

పథకాలు ఇప్పిస్తాం డబ్బులు ఇవ్వమని ఎవరు అడిగినా తక్షణమే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని అటువంటి వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేస్తారని ఆయన తెలిపారు. పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల అందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాజకీయాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆడబిడ్డలు అక్క చెల్లెమ్మలు సంతోషంగా ఉండాలని సంక్షేమ పథకాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు నిరంతరం ప్రజలకు అందుతాయని ఎవరు అధైర్య పడకుండా ఎటువంటి సమస్యలు ఉన్న మీ ఎమ్మెల్యేగా మీ ఇంటి సభ్యునిగా నాకు తెలియచేయాలని అని కోరారు.ఈ కార్యక్రమానికి కరకగూడెం తహసిల్దార్ నాగప్రసాద్,ఏడుల్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ, విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి, సిడిపిఓ విజయలక్ష్మి, పంచాయతీ ప్రత్యేక అధికారి మోహన్ బాబు,మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుసేన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు పోలబోయిన శ్రీవాణి, మాజీ సర్పంచ్ తోలేం నాగేశ్వరావు,నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

- ప్రజా సంక్షేమ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి
- అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే హామీల అమలు
- అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు
- నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి









ప్రజా సంక్షేమ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి...

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...

**కల్వకుర్తి జనవరి23(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాపాలనలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,లు పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద గ్రామంలో ఎంపీడీఓ వెంకట్ రాములు అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్,లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంతో పాటు 500 రూపాయలకే వంట గ్యాస్ ను అందిస్తున్నామని తెలిపారు.నిరుపేద రైతులకు ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరానికి 12వేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత రేవంత్ సర్కార్ దని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి 5లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గత పాలకుల పాలనలో అప్పుల కుప్పగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రగతి వైపు నడుపుతు ప్రజా సంక్షేమ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాది పాలనలోనే అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ సర్కార్ రైతు భరోసాను పార్టీలకతీతంగా ప్రతి రైతుకు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని గత పాలకులు 7.5లక్షల కోట్ల అప్పులు చేశారని దుయ్యబట్టారు.గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు,పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని మండిపడ్డారు.రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే కల్వకుర్తి నియోజకవర్గానికి 189 కోట్లకు పైగా నిధులను మంజూరు చేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.కుర్మిద్ద గ్రామ నాయకులు కోరిన విధంగా గ్రామ అభివృద్ధి పనులకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇబ్రహీం,మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్,కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలేపు కొండల్, రమాకాంత్ రెడ్డి,మాజీ సర్పంచులు దామోదర్ గౌడ్, పుట్ట శేఖర్,రవి,మాజీ ఉప సర్పంచ్ విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి పత్రికలు

- క్యాలెండర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసర్ వెంకట్ రెడ్డి, భుజ్యా నాయక్



**బాలానగర్ జనవరి 23 (మనం న్యూస్) :** ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తాయని అందులో దినపత్రిక పాత్ర అమోఘమని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేవీఆర్ వెంకట్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, పార్టీ సీనియర్ నాయకులు పాత్లావత్ భుజ్యా నాయక్ తదితరులు అభిప్రాయపడ్డారు. గురువారం తెలంగాణ లెజెండ్ దినపత్రిక కేలండర్ ఆవిష్కరణను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి సమాజంలో పత్రికలు లేని సమాజాన్ని ఊహించలేమని పేర్కొన్నారు. ప్రపంచంలో ఇక్కడ ఏ మూలకు ఏమి జరిగినా పత్రికల ద్వారా మీడియా ద్వారా సోషల్ మీడియా ద్వారా క్షణాల్లో ప్రజలకు చేరవేస్తుందని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని మంచి అని చెప్పాలని చెడును చెడు అని పత్రికలు చెప్పినా నాడే నిజమైన పత్రికకు గౌరవం దక్కుతుందన్నారు. పాత్రికేయులు చేస్తున్న కృషిని వారు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ గౌడ్, పెదరేవల్లి యాదయ్య గౌడ్, కిషన్ నాయక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకులలో ఉద్యోగ దరఖాస్తులకు ఆహ్వానం

**కల్వకుర్తి జనవరి 23(మనం న్యూస్):** కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పిజిటి బయో సైన్స్,టీజీటీ సైన్స్ పోస్టులకు అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళా అభ్యర్థినిల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్మయి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీటీ బయోసైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు.టీజీటీ సైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టు డిగ్రీతో పాటు బీఈడీ పూర్తిచేసి టెట్ పరీక్ష పాసైన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు.పూర్తి అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళ అభ్యర్థినిలు ఈనెల 30వ తేదీ లోపు కల్వకుర్తి పట్టటణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7331170833,9666959372 ఫోన్ నెంబర్లపై సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# లక్ష్మారెడ్డి ని కలిసిన బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



**కరీంనగర్ టౌన్,జనవరి23 (మనంన్యూస్)** :కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య గురువారం కరీంనగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు పి ఆర్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మల్క కొమురయ్యని విశ్రాంత ఉపాధ్యాయులు, బిజెపి నాయకులు, నరహరి లక్ష్మారెడ్డి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, కర్రప్రభాకర్ రెడ్డి, పొరెడ్డి నరేందర్ రెడ్డి శాలువాతో సత్కరించారు.

# నగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణం అభివృద్ధి



- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ఉద్యోగ, ఉపాధి ఆకాశాల కల్పనపై ప్రేత్యేక దృష్టి

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 23 (మనంప్రతినిధి):** నగరాలు, మహానగరాలకు ధీటుగా కొత్తగూడెం పట్టణాన్ని అభివృద్ధి చేసి మెరుగైన సౌకర్యాలతో కార్పొరేట్ స్థాయి ఆవాస ప్రాంతంగా తీర్చి సిద్ధేందుకు కృషి జరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 11వార్డుల్లో రూ.6.32కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. పూర్తయిన పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతం, గిరిజన పల్లెలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్య, వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితికి తావివ్వబోమన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, నూతన పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు బాటలుపడతాయన్నారు. విమానాశ్రయం ఏర్పాటుకు తొలి అడుగుపడిందని, అందుకు సంబందించిన పనుల వేగవంతంకోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ, నాణ్యతతో నిర్మాణాలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మోరే రూప, నీలావతి, మమత, ఉమారాణి, శ్రీవల్లి, సత్యభామ, భండారి, వనజ, బోయిన విజయ్ కుమార్, ధర్మరాజు, సత్యనారాయణాచారి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పల్లపోతు సాయి, అబిద్, ఫహీమ్, పిడుగు శ్రీనివాస్, జె గట్టయ్య, నేరెళ్ల రమేష్, ధనలక్ష్మి, గడ్డం ప్రభాకర్, గుత్తుల శ్రీనివాస్, రాకేష్, ఇర్ఫాన్, కె కిశోర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్
- వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్





**కరీంనగర్ బ్యూరో,జనవరి23( మనంన్యూస్):** నగరంలోని పద్మానగర్ లో దాదాపు రూ.బు14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాజీమంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావులతోకలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ నగరంలో రూ.14 కోట్లతో నిర్మించిన ఈ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన మంచి మార్కెట్ ఎక్కడా లేదని,కరీంనగర్ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు.నగరంలోని ఇతర వార్డుల్లోనూ ప్రజల సౌకర్యార్థం ఈ మార్కెట్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ లో 24 గంటలపాటు మంచి నీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకుకేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ , రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ రావు హాజరు కాబోతున్నారని తెలిపారు.అనంతరం కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డులో నిర్వహించే సభకు ప్రజలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

**కరీంనగర్ కు నేడే కట్టర్ రాక.**

24 గంటలపాటు తాగునీటి సరఫరాను ప్రారంభించనున్న కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం 10.30 గంటలకు కరీంనగర్ కు రానున్నారు. 9.30 గంటలకు హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి నేరుగా పొంగులేటి, పొన్నంతో కలిసి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ప్రత్యేక హెలికాప్టర్ లో కరీంనగర్ లోని స్పోరట్స్ స్కూల్ కు చేరుకుంటారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అక్కడ కట్టర్ కు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం సంజయ్ తో కలిసి నేరుగా ఆర్ అండ్ బి గేస్ట్ హౌజ్ కు వస్తారు. అక్కడి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం బండి సంజయ్, రాష్ట్ర మంత్రులతో కలిసి ఉదయం 11 గంటలకు తెలంగాణ చౌక్ కు విచ్చేసి రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం వద్దకు వెళతారు. రూ.22 కోట్లతో నిర్మించిన స్పోరట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుండి హౌజింగ్ బోర్డు కాలనీకి వెళతారు. కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీ పరిధిలో రోజంతా మంచి నీళ్లను సరఫరా చేసే చారిత్రక కార్యక్రమాన్ని బండి సంజయ్ తో కలిసి ప్రారంభించనున్నారు. ఇకపై హౌజింగ్ బోర్డు కాలనీ పరిధిలోని 2,660 ఇండ్లకు ప్రతిరోజు 24 గంటలపాటు తాగునీటిని సరఫరా కానుంది. ఇప్పటి వరకు దేశంలోని ఒకటి, రెండు పట్టణాల్లో మాత్రమే ఇటీవల 24 గంటలపాటు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఏ పట్టణంలోనూ 24 గంటలపాటు నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న దాఖలాల్లేవు. కరీంనగర్ ఆ రికార్డును సాధించబోతోంది. రూ.18 కోట్ల వ్యయంతో చేపట్టిన నిరంతరాయ మంచి నీటి సరఫరా పనులన్నీ పూర్తయ్యాయి. తద్వారా తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన ఘనత కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కబోతోంది. ఈ కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమ్మర్ వాడి హైస్కూల్ కు చేరుకుని స్మార్ట్ డిజిటల్ క్లాస్ రూంను ఆరంభిస్తారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. బహిరంగ సభ అనంతరం నేరుగా కరీంనగర్ బైపాస్ రోడ్డులోని డంప్ యార్డ్ ను సందర్శిస్తారు. అక్కడి నుండి నేరుగా హెలిప్యాడ్ వద్దకు చేరుకుని హైదరాబాద్ వెళతారు. సాయంత్రం 4 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాష్ట్ర విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖలపై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షిస్తారు. అనంతరం తిరిగి ఢిల్లీ బయలుదేరి వెళతారు.

# ఎట్టకేలకు పూర్తయిన గ్రామసభ




**ఇనుగుర్తి, జనవరి 23 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేసి అర్హులైన వారికే లబ్ధి చేకూరాలని శపథం పట్టి గ్రామ సభలో మాత్రమే అర్హులను ఎంపిక చేయవచ్చని దృష్టిసారించి ఈ నెల 21 నుంచి అన్ని గ్రామాలలో గ్రామ సభలు కొనసాగుతున్నాయి. గురువారం రోజు ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇనుగుర్తి గ్రామసభ ఏర్పాటు చేయగా దానిలో సంబంధిత అధికారులు పాల్గొని అర్హుల జాబితాను గ్రామ ప్రజల ముందు ఉంచారు.దానిలో భాగంగా జీవో నెంబర్ 7 ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. ఇనుగుర్తి గ్రామంలో 1775 మంది ఇల్లు నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోగా అందులో 718 మంది ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకొనుటకు అర్హులుగా గుర్తించి,110 మంది ని ఖాళీ స్థలం లేని వారిని ఇల్లు కట్టుకొనుటకు అర్హులుగా గుర్తించారు. ఈ విధంగా గుర్తించిన ఆ జాబితాను గ్రామసభ లోచదివి వినిపించారు. అదేవిధంగా రైతు భరోసా లో వ్యవసాయ భూములు మరియు చెరువు శిఖం కింద ఉన్న భూములు మరియు అటవీ ప్రాంతంలో ఉన్న భూములను మొత్తం 66 ఎకరాలను తీసివేసి మిగిలిన భూమికి యధావిధిగా రైతు భరోసా పథకం అమలయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు 76 రేషన్ కార్డులను జాబితా అర్హుల జాబితాలో తెలియపరచగా ఇదివరకే ఆన్లైన్లో కుటుంబ పిల్లల చేర్పుల కొరకు దరఖాస్తు పెట్టుకున్న వారి వివరాలు కూడా సరిచేసి చేస్తామని తెలియపరిచారు.అదే విధంగా 90 మందికి రైతు ఆత్మీయ భరోసా అమలయ్యే అర్హత జాబితాను కూడా వివరించారు ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు రైతు రుణమాఫీ విషయం ప్రస్తావన తీసుకురాగా సంబంధిత వ్యవసాయ అధికారి మహేందర్ మాట్లాడుతూ ఐఓబి ఇనుగుర్తి బ్యాంకు పరిధిలో 1637 మంది రైతులు ఉండగా ఇప్పటికీ 766 మందికి రుణమాఫీ అయిందని 117 మంది రుణమాఫీ కావడానికి సిద్ధంగా ఉన్నారని, మిగతావారు వివిధ కారణాలవల్ల రుణమాఫీ కాలేకపోతుందని వాటి వివరాలు కూడా తెలియపరిచారు. ఈ సందర్భంగా జాబితా లో లేకుండా అర్హత కలిగిన వారు,మా పరిస్థితి ఏమిటి అని అధికారులను ప్రశ్నించగా ఈ నాలుగు పథకాల ప్రక్రియ అనేది నిరంతరం కొనసాగేదని రైతు వేదిక ముందు కౌంటర్లు ఏర్పాటు చేశామని వాటిలో నూతన దరఖాస్తులు అందజేస్తే తిరిగి సర్వేలు నిర్వహిస్తామని అధికారులు మాటిచ్చారు.ఆ క్రమంలోనే నాలుగు సంక్షేమ పథకాలలో అర్హత ఉండి కూడా అనర్హులుగా ఉన్న వారందరూ తిరిగి దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి,ఆర్ ఐ నర్సిహ్మ రావు,విలేజ్ స్పెషల్ ఆఫీసర్ హరి ప్రసాద్, ఏవో మహేందర్పంచాయతి సెక్రటరీ గోపు లక్ష్మీకాంత్, ఏఈఓ భాస్కర్, పిఏసిఎస్ చైర్మన్దీకొండ వెంకన్న,ఫీల్ అసిస్టెంట్ గుజ్జునూరి లక్ష్మయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము వీరితోపాటు వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐ వి వై లో అట్టహాసంగా ప్రారంభమైన స్పోర్ట్స్ ఫియస్తా వేడుకలు




- ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటల పోటీలు

**కరీంనగర్ టౌన్,జనవరి23( మనంన్యూస్)** నగరంలో సీతారాంపూర్ పరిధిలోని ఐ వి వై పాఠశాలలో స్పోర్ట్స్ ఫియస్తా వేడుకలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైర్మన్ పసుల మహేష్ డైరెక్టర్ పసుల జయశ్రీ , కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ,ప్రిన్సిపల్ కోలమాలతి సమక్షంలో వేడుకగా జరిగాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అసైన్ మెంట్, రీజినల్ మేనేజర్ ఆఫ్ సౌత్ జి ఆర్ ఎస్ సుధాకరన్ పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి 2025 స్పోరట్స్ ఫియస్తా ను ఒలంపిక్ టార్చ్ (దీపపుంజం )ను వెలిగించి లాంచనంగా ప్రారంభించారు .అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ,శారీరక దృఢత్వానికి ఎదుగుదలకు ముఖ్యమని సచిన్ టెండూల్కర్ , డి గుకేష్ లాంటి గొప్ప ఆటగాళ్లను స్ఫూర్తిగా తీసుకొని ఆడితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు .చైర్మన్ పసుల మహేష్ ,కో చైర్మన్ శ్రీ పాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ స్పోరట్స్ ఫియస్తా మూడు రోజుల పాటు జరుగుతుందని ఇందులో భాగంగా క్రికెట్ ,బాస్కెట్ బాల్ ,చదరంగం అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించామని వారు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు తరగతుల వారీగా టీం బోల్ట్ ,టీం మెస్సి ,టీం ధోని ,టీం జార్డన్ జట్లుగా ఏర్పడి ఈ పోటీలలో పాల్గొని ఆటలు ఆడడంతో పాఠశాల ఆవరణమంతా పండుగ వాతావరణం నెలకొంది .ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పీఈటీలు కూడా ఈ వేడుకలో భాగస్వామ్యం అయ్యారు పాఠశాల యాజమాన్యం గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు దేశభక్తికి సంబంధించిన ఆటల పాటల పోటీలు నృత్య ప్రదర్శన లు

నిర్వహించారు..ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**కొత్తపల్లి ,జనవరి 23 (మనం న్యూస్):**కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామ శివారు బైపాస్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ లోని వావిలాలపల్లి ప్రాంతానికి చెందిన బండారి రాజు (19) కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన దండి అభిషేక్ (19) లు బుధవారం రాత్రి తమ స్నేహితుడి పుట్టినరోజు వేడుకకు వెళ్లి వస్తామని ఇంట్లో తెలిపి రాత్రి 9 గంటల ప్రాంతంలో బయలుదేరారు తిరుగు ప్రయాణంలో మల్కాపూర్ బైపాస్ రోడ్డు మార్గం నుండి వెళ్తుండగా ద్విచక్ర వాహనం అతివేగం, నిర్లక్ష్యంతో నడిపి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మరణించారు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున జరిగినట్లు అంచనా వేస్తున్నారు. దుర్మరణం చెందిన యువకుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కొత్తపల్లి ఎస్ఐ ఎస్ సాంబమూర్తి తెలిపారు.



# ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తుంది




**వీణవంక-జనవరి23(మనంన్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు నల్ల కొండాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన అధికారులతో కలిసి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్రప్రభుత్వం శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని కొండాల్‌రెడ్డి అన్నారు. అంతకు ముందు మండల తాసిల్దార్ గుర్రం శ్రీధర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని వారు దరఖాస్తులను ఇవ్వాలని, అధికారులు ప్రతీ ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అచ్చుత్, గ్రామ కార్యదర్శి సందీప్, మండల అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు



ప్రయాగ్‌రాజ్,జనవరి 23: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా తో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కళకళలాడుతోంది. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతోందని తెలిపింది. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని వెల్లడించింది. గురువారం మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపింది.

మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది సంగమంలో స్నానాలు ఆచరించారు. 1.7 కోట్ల మంది పౌష్ పూర్ణిమ వేడుకలో పాల్గొన్నారు. దీంతో పండుగల వేళలో స్నానాల ప్రదేశంలో భక్తుల సంఖ్యపై పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమలులో ఉండవు. అయితే.. ఈ సారి కుంభమేళాకు 45 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు 10 కోట్ల మందికి పైగా భక్తులు వచ్చినట్లు తెలుస్తోంది.

# లాస్ ఏంజెలెస్లో మళ్లీ కార్చిచ్చు

## గంటల్లో వేల ఎకరాలకు మంటలు

కాలిఫోర్నియా,జనవరి 23: అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఇటీవల చెలరేగిన కార్చిచ్చు ఇంకా శాంతించడం లేదు. దీనికి తోడు తాజాగా మరో ప్రాంతంలో కొత్తగా మంటలు చెలరేగాయి.



దీంతో మళ్లీ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కాస్టాయిక్ లేక్ సమీపంలోని కొండల ప్రాంతం నుంచి అగ్నికీలలు విస్తరిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇవి కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే 8వేలకు పైగా ఎకరాలకు వ్యాపించినట్లు తెలిపారు. దీంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే నివాసాలను ఖాళీ చేయాలని హెచ్చరించారు. కాస్టాయిక్ లేక్ సమీపంలో బుధవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కొన్ని గంటల వ్యవధిలోనే ఈ అగ్నికీలలు 39 చదరపు కిలోమీటర్ల మేర ఉన్న చెట్లను, పొదలను బూడిద చేశాయని అధికారులు వెల్లడించారు. తాజాగా కార్చిచ్చు మొదలైన ప్రాంతం.. ఇటీవల అగ్నికి ఆహుతైన ఈటన్, పాలిసేడ్స్‌కు కేవలం 64 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ ప్రాంతాల్లో మంటలు ఇంకా ఆరలేదు. దీనికి తోడు, దక్షిణ కాలిఫోర్నియా నుంచి వీస్తున్న బలమైన గాలులు మరింత ప్రమాదకరంగా మారాయి. గాలి బలంగా వీస్తుండటంతో మంటలు ఒక చోటు నుంచి మరో చోటుకు వేగంగా వ్యాపిస్తున్నాయి. అగ్నికీలల తీవ్రత దృష్ట్యా మంటలను అదుపు చేయడం అతి కష్టంగా మారిందని అధికారులు వెల్లడించారు. అయితే, అగ్నిమాపక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. తాజా కార్చిచ్చుతో దాదాపు 50వేల మందికి పైగా ప్రజలు నివాసాలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం ఇక్కడ గంటకు 67 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) నాటికి ఇది గంటకు 96 కిలోమీటర్లకు పెరగొచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే విమానాలతో వాటర్ బాంబులను జారవిడుస్తూ మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజెలెస్లోని హాలీవుడ్ సహా పలు ప్రాంతాల్లో భీకర కార్చిచ్చు చెలరేగిన సంగతి తెలిసిందే. ఆ మంటల ధాటికి 14వేల నిర్మాణాలు బూడిదయ్యాయి. 28 మంది ప్రాణాలు కోల్పోయారు. పాలిసేడ్స్లో మంటలను 68శాతం అదుపు చేయగా.. ఈటన్లో ఫైర్ను 91 శాతం అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ, గాలుల కారణంగా ఇవి మళ్లీ తీవ్రమవుతున్నాయి.

# మీ దగ్గర విద్యుత్ కోతలు ఎన్ని గంటలు?

- కేజ్రీవాల్

ఢిల్లీ,జనవరి 23: దేశ రాజధాని నగరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోన్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఆప్ పాలనలో ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చేశారని, 24గంటల విద్యుత్ అందించడంలేదంటూ యూపీ సీఎం, బీజేపీ నేత యోగి ఆదిత్యనాథ్ ఆరోపించిన నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అదేస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం ఆయన పశ్చిమ ఢిల్లీలోని హరినగర్‌లో తమ పార్టీ అభ్యర్థి తరపున నిర్వహించిన ప్రచార సభలో మాట్లాడుతూ.. పొరుగు రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో కరెంటు కోతల అంశాన్ని లేవనెత్తారు. ఐదేళ్లలో ఢిల్లీలో 24గంటలూ విద్యుత్ సరఫరా చేశామన్న కేజ్రీవాల్.. యూపీలో ఎన్ని గంటలు కోతలు ఉంటాయని యోగి ఆదిత్యనాథ్‌ని ప్రశ్నించారు.''నేను చాలా మందిని అడిగా. ఢిల్లీలో 24 గంటలూ విద్యుత్ అందుబాటులో ఉందని వారు నాకు చెబుతున్నారు. ఆప్ సర్కార్ ఢిల్లీలో పదేళ్లుగా ఉంది. కేవలం ఐదేళ్లలోనే ఢిల్లీకి 24గంటలూ నిరాటంకంగా విద్యుత్ సరఫరా అందించేలా చూసుకున్నాం. యూపీలో పదేళ్లుగా భాజపా 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం అధికారంలో ఉంది కదా! యోగిజీని నేను వినయంగా అడగాలనుకొంటున్నా.. యూపీలో ఎన్ని గంటలు విద్యుత్ కోతలు ఉంటాయి?'' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

# చేదు నిజాన్ని క్షమాపణ మార్చలేదు

## ట్రంప్ నిర్ణయంపై న్యాయమూర్తులు

వాషింగ్టన్, జనవరి 23: క్యాపిటల్ హిల్‌పై దాడి నిందితులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించడాన్ని పలువురు న్యాయమూర్తులు తప్పుబట్టారు. క్యాపిటల్ హిల్ భవనంపై దాడి



చేసిన తన మద్దతుదారులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ నిర్ణయాన్ని ముగ్గురు ఫెడరల్ న్యాయమూర్తులు ఖండించారు. అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ అనంతరం ట్రంప్ 2021 జనవరి 6 నాటి దాడుల్లో పాల్గొన్న 1500 మందికి క్షమాభిక్షను ప్రకటించారు. దీనిపై న్యాయమూర్తి తాన్యా చుట్కాన్ స్పందిస్తూ.. 'ఆ చేదు నిజాన్ని ఏ క్షమాపణ మార్చలేదు. శాంతియుతంగా జరగాల్సిన అధికార మార్పిడిలో చోటుచేసుకొన్న ఉల్లంఘనను సరిదిద్దలేరు'అని వ్యాఖ్యానించారు. '2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ఎలాంటి మోసం జరగలేదు. శాంతియుతంగా జరగాల్సిన అధికార బదిలీకి నాడు ఓడిపోయినవారు ఆటంకం కలిగించడం సరికాదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావచ్చు' అని జడ్జి బెరిల్ హావెల్ అన్నారు. ఇలాగే.. మరో న్యాయమూర్తి కొలీన్ కొల్లార్ కోటెల్ సైతం ట్రంప్ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఈ కేసుకు సంబంధించిన వీడియోలు, విచారణ రికార్డులు, జ్యూరీ తీర్పులను భద్రపరిచినట్లు తెలిపారు. 2021 జనవరి 26న అమెరికా అధ్యక్షుడిగా జో బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు వాషింగ్టన్ క్యాపిటల్ భవనంలో కాంగ్రెస్ సమావేశమైంది. అయితే, ఇది జరగడానికి కొన్ని గంటల ముందు ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ ఆవేశపూరితంగా ప్రసంగించారు. దీంతో వారు వేలాదిగా క్యాపిటల్ భవనంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించారు. ఈ ఘటనలో 140 మందికి పైగా పోలీసు అధికారులు గాయపడ్డారు. దాడుల్లో పాల్గొన్న 1,500 మందిపై వాషింగ్టన్ ఫెడరల్ కోర్టులో అభియోగాలు నమోదయ్యాయి. ఆ ఛార్జిషీట్‌లో ట్రంప్ పేరు కూడా ఉంది.

# రెండు వాదనలూ నచ్చాయ్: ట్రంప్

వాషింగ్టన్, జనవరి 23: హెచ్1బీ వీసాపై రిపబ్లికన్ పార్టీలో వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా తనకు రెండు వైపుల




వాదనలూ నచ్చాయని ట్రంప్ తెలిపారు. సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తానూ కోరుకుంటున్నట్లు చెప్పారు. దేశ వ్యాపారాలను విస్తరింపజేసేందుకు తమకు సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలని, అది హెచ్1బీ వీసాతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

కాగా జన్మతః లభించే పౌరసత్వాన్ని రద్దుచేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. డెమోక్రాట్ల పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాలు చేస్తూ రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఉత్తర్వులను వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు.

# ఆన్‌లైన్‌లోనూ పిల్లలపై లైంగిక వేధింపులు

- ప్రతి 12 మంది చిన్నారుల్లో ఒకరికి ఈ పరిస్థితి
- 'లాన్సెట్'లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడి



ఢిల్లీ, జనవరి 23: ప్రపంచ వ్యాప్తంగా గతేడాది ప్రతి 12 మంది పిల్లల్లో ఒకరు ఆన్‌లైన్ లైంగిక వేధింపులకు గురైనట్లు 'ది లాన్సెట్ చైల్ అడోలిసెంట్ హెల్త్ జర్నల్'లో ప్రచురితమైన అధ్యయనం తెలిపింది. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్, యూకే, చైనా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు 2010 నుంచి 2023 మధ్య 123 అధ్యయనాలను సమీక్షించారు.

వాటి ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఎనిమిది మంది పిల్లల్లో ఒకరు అంతర్జాలంలో ఫొటోల ఆధారంగా జరిగే లైంగిక వేధింపుల బారిన పడుతున్నట్లు గుర్తించారు. అదే సంఖ్యలో లైంగిక కార్యకలాపాలను బహిర్గతం చేయడానికి వారిని ఒప్పిస్తున్నట్లు తేలింది. దీనికి సంబంధించి దక్షిణ ఆసియాలో ప్రస్తుతం సాక్ష్యాధారాలు పరిమితంగా ఉన్నాయని.. లేదా వాటి ఉనికి లేకపోవచ్చని.. దీనిపై మరింత అధ్యయనం జరగాల్సి ఉందని పరిశోధకులు తెలిపారు.

# నిరుద్యోగాన్ని అంతం చేస్తా: కేజ్రీవాల్

ఢిల్లీ,జనవరి 23: దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో.. రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈక్రమంలోనే తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నిరుద్యోగులను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లలో ఢిల్లీలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు ఆయన గురువారం ఓ వీడియోను విడుదల చేశారు. 'యువతకు ఉపాధి కల్పించడమే నా ప్రాధాన్యత. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు మా బృందం ఓ ప్రణాళికను రూపొందిస్తోంది. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం రెండేళ్లలో 48 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది.



అంతేకాక.. మూడు లక్షలకు పైగా ప్రైవేటు రంగ ఉద్యోగాలను కల్పించాం. ఉపాధి ఎలా సృష్టించాలో మాకు బాగా తెలుసు. ప్రజల మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఢిల్లీలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తా' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

# నాకు క్షమాభిక్ష అధికారం ఉన్నా కూడా..

వాషింగ్టన్,జనవరి 23: అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత వైట్‌హౌస్‌లో ట్రంప్ తొలిసారి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జోబైడెన్ తన కుమారుడు, తన కుటుంబ సభ్యులు, పలువురు అధికారులకు క్షమాభిక్ష ప్రసాదించుకున్నారని విమర్శించారు. తొలిసారి అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో తనకు తాను క్షమాభిక్ష ప్రసాదించుకునే అధికారం ఉన్నా దాన్ని వినియోగించుకోలేదని వెల్లడించారు. ప్రస్తుతం జైల్లో ఉన్న దేశభక్తులను కాపాడేందుకే తాజాగా ఈ అధికారాన్ని వాడుకొన్నట్లు స్పష్టంచేశారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ సేవలకు సంబంధించి కాబోయే అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. 'ఉమ్మడి సంస్థలో 50 శాతం వాటా ఉండాలని నేను



కోరుకుంటున్నాను. దానికి వారు అంగీకరిస్తే మేమే టిక్‌టాక్‌ను రక్షిస్తాము. ఉత్తమంగా నడిపించే వారి చేతుల్లోకి అది వెళుతుంది. అప్పుడే దాని సేవలను అనుమతిస్తాం'' అని ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదే అంశంపై ఇంటర్వ్యూలో మాట్లాడారు. భద్రతాపరమైన ఆందోళనలను తోసిపుచ్చారు. ''మనకు చైనా వస్తువులు చాలా ఉన్నాయి. వాటిని ఎందుకు ప్రస్తావించరు. టిక్‌టాక్ విషయానికొస్తే.. దానిని ఎక్కువగా వాడేది యువతే. చైనా వారి మీద నిఘా పెట్టడం వల్ల ఉపయోగం ఏముంటుంది..? యువత చూసేది క్రేజీ వీడియోలే కదా..!'' అని అన్నారు.

# మిస్టరీ మరణాలు.. అంటువ్యాధి కారణం కాదు

- కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

ఢిల్లీ,జనవరి 23: జమ్మూకశ్మీర్‌లో చోటు చేసుకుంటున్న మిస్టరీ మరణాలపై కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. వీటికి అంటువ్యాధి కారణం కాదని వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.



జమ్ముకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో నెలన్నర వ్యవధిలో 17 మంది అనూహ్యరీతిలో ప్రాణాలు కోల్పోయారు. ''ఈ మరణాలకు బ్యాక్టీరియా, వైరస్ కారణంగా కాదని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. కొన్ని విషపూరిత పదార్థాలను గుర్తించాం. అవి ఏమిటో నిర్ధరించే దిశగా దర్యాప్తు జరుగుతోంది. ఇతర కోణాలను కూడా వదిలిపెట్టడంలేదు. ఏదైనా కుట్ర ఉందని తేలితే.. తగిన చర్యలు తీసుకుంటాం'' అని మంత్రి వెల్లడించారు.

ఇదిలాఉంటే.. బుధాల్ గ్రామాన్ని ఇప్పటికే అధికారులు కంటైన్మెంట్ జోన్‌గా ప్రకటించారు. ఇకపై గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ, ప్రైవేటు సమావేశాలు జరపకూడదని నిషేధాజ్ఞలు జారీ చేశారు. అయితే, బాధిత కుటుంబాలు, వారి సన్నిహితులు ప్రభుత్వ అధికారులు అందించే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని.. వారి ఇళ్లలో ఉన్న ఇతర పదార్థాలను వినియోగించకూడదని హెచ్చరికలు జారీ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా బాధిత కుటుంబాల ఇళ్లలోని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకొని పరీక్షించాలని ప్రభుత్వం ఆదేశించింది. 11 మందితో కూడిన బృందం ఈ మిస్టరీ మరణాలపై దర్యాప్తు చేస్తోంది.

# డంపింగ్ యార్డులా మారిన ఢిల్లీ

ఢిల్లీ ,జనవరి 23: దేశ రాజధాని ఢిల్లీని ఆప్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌గా మార్చేసిందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. విదేశాల నుంచి అక్రమ వలసలను అడ్డుకోవడంలో విఫలమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలో బీజేపీ ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ''బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను ఆప్ ప్రభుత్వం కల్పిస్తోంది. ఢిల్లీని డంపింగ్ యార్డుగా చేసింది. యమునా నదిని మురికి కాలువగా మార్చింది. కుంభమేళా సందర్భంగా మంత్రులతో కలిసి ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించా. ఇక్కడున్న యమునా నదిలో కేజ్రీవాల్ మునగగలరా..? దీనికి ఆయన నైతికంగా సమాధానం చెప్పాలి'' అని సీఎం యోగి డిమాండ్ చేశారు. ''నొయిడా-గాజియాబాద్ రోడ్లకు ఢిల్లీలోని అధ్వాన రహదారులకు చాలా తేడా ఉంది. ఢిల్లీలో మురుగు పొంగి పొర్లిపోతోంది. నీటి సమస్య కొరత ఢిల్లీ ప్రజలను వేధిస్తోంది. 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. అంతేకాకుండా ప్రజల నుంచి మూడు రెట్లు ఛార్జీలు వసూలు చేస్తోంది. సోషల్ మీడియా, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అబద్ధాలు చెప్పడమే ఆప్ నేతలకు పని'' అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ రాజధానిలో హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ శాయశక్తుల ప్రయత్నిస్తోంది. మరోవైపు.. కాంగ్రెస్, భాజపా అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.

# రేపిస్టులనేసరికి కోపం పొడుచుకొచ్చింది..

- మస్క్ సారీ చెప్పాల్సిందేనంటున్న పాక్..!

ఇస్లామాబాద్, జనవరి 23: ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్‌కు చెందిన శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ విభాగం స్టార్లింక్ పాకిస్థాన్‌లో అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. దీనికి సంబంధించిన అనుమతులు కావాలంటే మస్క్ క్షమాపణలు చెప్పాల్సిందేనని పాక్ డిమాండ్ చేస్తోంది. ఈ ప్రపంచ కుబేరుడిపై దాయాది దేశానికి అంతకోపం ఎందుకు పొడుచుకొచ్చిందంటే..?

ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవల అనుమతి కోసం స్టార్లింక్ పాకిస్థాన్‌లో దరఖాస్తు చేసుకుంది. దానిని అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ అంశంపై ఐటీ, టెలికమ్యూనికేషన్‌కు సంబంధించిన సెనెట్ కమిటీ, అధికారుల మధ్య చర్చ జరిగింది. అనంతరం కమిటీ ఛైర్మన్ పల్వాషా మహమ్మద్ ఖాన్ మీడియాతో మాట్లాడారు. ''ఇటీవల మస్క్ చేసిన పాకిస్థాన్ వ్యతిరేక వ్యాఖ్యలను పలువురు చట్టసభ్యులు ఖండించారు. ఆయన క్షమాపణలు చెప్పాలి. ఇది ముందస్తు షరతు అని మేం చెప్పడం లేదు. కానీ చర్చల్లో ఇది ఒక భాగంగా ఉండాలి. మేం ప్రభుత్వానికి సిఫారసులు మాత్రమే చేయగలం'' అని తెలిపారు.

బ్రిటన్‌లో 'గ్రూమింగ్ గ్యాంగ్స్'అంశం కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. వీటి వెనక బ్రిటిష్ పాకిస్థానీల హస్తం ఉందని ఆరోపణలు ఉన్నాయి. దీనిని ఉద్దేశించి ఇటీవల మస్క్ ఓ పోస్టు పెట్టారు. 2008-2013 సమయంలో పాకిస్థాన్ మూలాలు ఉన్న వ్యక్తి ఓల్ హోమ్లా లైంగిక వేధింపుల గ్యాంగ్‌లను నడిపినా అప్పట్లో క్రౌన్ ప్రాసిక్యూషన్ హెడ్‌గా ఉన్న ప్రస్తుత ప్రధాని పట్టించుకోలేదని ఆరోపించారు. ఇదిలాఉంటే.. ఈ గ్రూప్‌ను ఆసియా గ్రూమింగ్ గ్యాంగ్ అంటూ జరుగుతోన్న ప్రచారాన్ని భారత ఎంపీ ప్రియాంక చతుర్వేది ఇదివరకు



ఖండించారు. పాకిస్థాన్ గ్రూమింగ్ గ్యాంగ్స్ అని పిలవాలని కోరారు. ఆ పోస్టు నిజమేనంటూ మస్క్ బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఇవన్నీ పాపం పాక్‌ను బాధించాయి..!

అసలు ఏమిటీ గ్యాంగ్లు..

బ్రిటన్‌లోని నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టు చిల్డ్రన్ ప్రకారం.. పిల్లలు, కౌమారదశలోని వారితో గుర్తు తెలియని వ్యక్తులు లేదా తెలిసిన వారైనా సరే సంబంధాలు పెట్టుకోవడం, భావోద్వేగాలను ఉపయోగించుకొని వారిని వాడుకోవడం, వేధింపులకు పాల్పడటాన్ని గ్రూమింగ్ అంటారు. ముఖ్యంగా పిల్లలు, యవ్వన దశలోని వారిని లైంగిక అవసరాలు తీర్చుకోవడానికి, లేదా ఇతర అవసరాలకు వాడుకోవడానికి, మానవ అక్రమ రవాణా చేయడానికి ఈ సంబంధాలు పెట్టుకొంటారు. ఈ క్రమంలో చాలా మంది వ్యక్తులు కలిసి గ్యాంగ్ వలే పనిచేస్తారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిచయాలు, ఆన్‌లైన్ వేదికలుగా వీరు బ్రిటన్‌కు చెందిన పిల్లలను తమ వలలో వేసుకుంటున్నారు.

## ఆందోళన చెంద వద్దు..
# అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందుతాయి

- **ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బి ఎల్ ఆర్ )**







**అడవిదేవులపల్లి: జనవరి 23 మనం న్యూస్:** ఎవ్వరూ ఆందోళన చెందొద్దు అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలు.. అందుతాయని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బి ఎల్ ఆర్ )అన్నారు.గురువారం నాడు ఆడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతువేదిక నందు అధికారులు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై అర్హుల జాబితా పై ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ ఆయన పాల్గొని మాట్లాడుతూ.. నిజమైన అర్హులను ప్రజా సమక్షంలో ప్రజల చేత ఆమోదం చేయించి ప్రతీ పేద వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందకూడదని అన్నారు .. ఇది నిరంతర ప్రక్రియ కాబట్టి జాబితాలో పేర్లు రాని వారు తమ దరఖాస్తులను అధికారులకు అందజేయగలరని తెలిపారు గత పాలకులు చేసిన సంక్షేమ పథకాల దుర్వినియోగం కాకుండా, గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా చేసేందుకు ఈ ప్రజా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతుంది అని అన్నారు... ఒక ప్రణాళిక బద్ధంగా అందరికీ న్యాయం జరుగుతుంది అని అన్నారు.. అదేవిదంగా ఈ గ్రామం గుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము సత్రశాల వేళ్లే మార్గం అస్తవ్యస్తమూగ ఉండటం తో అటవీ శాఖ పరిమిషన్ తో మట్టి తో రోడ్డును చదును ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

రెండు రాష్టల మధ్య కృష్ణ నది పై బిడ్జి ఏర్పాటుకు ఇరువురు సీఎం ల దృష్టికి తీసుకువెళ్లి నట్లు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలో బిడ్జి ఏర్పాటు కృషి చేస్తామని అన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పొదిలా శ్రీనివాస్, అధికారులు ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్. ఐ శ్యామ్ సుందర్, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి రుషేంద్ర మణి, కార్యదర్శి దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: డిఎస్పి శివరామ్ రెడ్డి

**చండూరు జనవరి 23 (మనం న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడపటం మూలంగా రోడ్డు ప్రమాదాలు అనేకం చోటు చేసుకుంటున్నాయని, మానవుడు తయారు చేసిన మందును తాగి భగవంతుడు ఇచ్చిన బతుకును బలిపెట్టవద్దని నల్గొండ డిఎస్పి శివరామ్ రెడ్డి వాహనదారులను కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా జరిగే దుష్ఫలితాలను తెలిపే అవగాహన కరపత్రాలను చండూరు మండలానికి చెందిన సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి ముద్రించగా నల్లగొండ డిఎస్పీ కార్యాలయంలో గురువారం

డిఎస్పీ శివరామ్ రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక స్ప ృహతో రోడ్డు ప్రమాదాల నిర్మూలనకై తమ వంతు బాధ్యతగా కృషి చేస్తున్న కాసాల వెంకట్ రెడ్డిని ఈ సందర్భంగా డిఎస్పి అభినందించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ దూదిరాజు,సమాచార హక్కు చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు కర్నాటి శ్రీహరి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జాన్ పహాడ్ దర్గా ఉరుసు ఉత్సవాలు



**జాన్‌పహాడ్:** పాలకీడు మండలంలోని జాన్పాడు దర్గా నందు ఉరుసు ఉత్సవాలు గురువారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు దర్గా ముజావర్ జానీ బాబా దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గంధం ఊరేగింపు కార్యక్రమానికి భక్తులు లక్షలాదిమంది తరలి వస్తారని అన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి గంధం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు,.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకలు అర్హులకు లబ్దిచేకూరెందుకు గ్రామ సభలు





**అడవిదేవులపల్లి, జనవరి 23,మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మ భరోసా,పథకాల కార్యక్రమంపై గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు మండల ఇంచార్జి ఎంపీడీఓ మోసిన్ బిన్ అహ్మద్ తెలిపారు.గురువారం నాడు అడవిదేవులపల్లి,మొల్కచర్ల, బాల్నేపల్లి, చిట్యాల, ముదిమాణిక్యం,చాంప్లాతండా, గ్రామ పంచాయతీ లలో అధికారులు గ్రామ సభలు ఏర్పాటు చేసినారు.

అడవిదేవులపల్లి గ్రామ పంచాయతీ లో జరిగిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హజరై మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఇబ్బందులు పడకుండా దరఖాస్తులు ఇవ్వ వచ్చునని తెలియజేసినారు. అలాగే బాల్నేపల్లి గ్రామ పంచాయతీ లో జరిగిన సమావేశంలో ఇంచార్జి ఎంపీడీఓయం.డి,మోసిన్ బిన్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, దుర్గయ్య, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ అడ్వొకెట్ కంచు కొమ్ముల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు,ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామ నోడల్ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ పంచాయతీ కార్యదర్శులు ,గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు,అందరూ పాల్గొనడం జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**చండూరు జనవరి 23 (మనం న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని 'గురువారం పరాక్రమ దివస్' సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నేతాజీ వీరోచిత పోరాటపటిమ, పరాక్రమాన్ని గుర్తు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు బోస్ అని అన్నారు. 'పిరికి మాటలు మాట్లాడకండి, వినకండి, ఎదుటివారికి నూరి పోయకండి, మీరు కూడా పిరికి వారవుతారు' అనే నేతాజీ మాటల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని దేశ సేవకు ఎప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, తడకమళ్ళ శ్రీధర్, సోమ శంకర్, భూతరాజు స్వామి, చెనగాని శేఖర్, కారింగు విజయ్, వేముల పవన్, సోమ రాజు, సంగెపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి భవిష్యత్ కి పదవ తరగతి ఫలితాలే పునాది

- **జ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రయోజకులు కావాలి**
- **పాఠశాలలో అసౌకర్యాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్**



**సూర్యాపేట జనవరి 23 (మనం ప్రతినిధి):** విద్యార్థి భవిష్యత్ కి పదవ తరగతి ఫలితాలే పునాది అని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు.గురువారం జిల్లాలోని చివ్వేంల మండల పరిధిలోని చందుపట్ల (బి) గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల లను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలల్లోని స్టాఫ్ రూమును పరిశీలించారు.అనంతరం పాఠశాల లోని తరగతి గదులను సందర్శించారు. పదవ తరగతి గదిలో జరుగుతున్న తెలుగు క్లాస్ విద్యార్థులతో కొత్త బాట అనే 4 వ పాఠాన్ని దివ్యశ్రీ, నవీన్ చేత చదివించారు. ఆలాగే విద్యార్థులు రాసిన నోట్ పుస్తకాలను వారి చేతి. రాతను పరిశీలించి పరీక్షలలో హ్యాండ్ రైటింగ్ మంచిగా వ్రాసేలా చూసుకోవాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఇంకాముప్పై రోజులు మాత్రమే ఉన్నందున బాగా కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకి మంచి పేరు తేవాలని విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జరగకపోవటం పై ప్రధాన ఉపాధ్యాయుడు బి శ్రీనివాస్ ని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులలో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఆదేశించారు.అనంతరం స్టోర్ రూమ్ ని, మెను రిజిస్టర్, హాజరు పట్టికను పరిశీలించారు, పిల్లల కొరకు తయారుచేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తు విద్యార్థులతో ముచ్చటించారు. సోమ, బుధ, శుక్రవారం లలో గుడ్లు పెడుతున్నారా అని అలాగే మెను ప్రకారం రోజువారీ కూరలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం సాదించాలని అందుకొరకు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ఏదైనా సబ్జెక్ట్ లో వెనుకబడి ఉంటే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల జాబితాపైన ప్రశ్నించిన ప్రభాకర్



**చండూరు జనవరి 23 (మనం న్యూస్):** చండూరు వార్డు సభల్లో ప్రకటిస్తున్న అర్హుల జాబితా పైన అధికారులు స్పష్టత ఇవ్వకపోవడాన్ని చేనేత పరిరక్షణ సేవా సమితి(సిపిఎస్) గౌరవ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ ప్రశ్నించారు. 9వ వార్డులో గురువారం నిర్వహించిన వార్డు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితా కింద 217 మంది పేర్లు అధికారులు చదవగా ఇందులో ఎంతమందికి ఇళ్లు మంజూరు చేస్తారు అని ఆయన ప్రశ్నించారు. ఇదే తుది జాబితా కాదని ఈ జాబితాలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఎంతమందికి ఇళ్లు మంజూరు చేస్తారు అనేది ఇంకా ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని బదులిచ్చారు. ఎన్ని ఇళ్లు మంజూరు అయినా సరే వాటిని ప్రాధాన్యత క్రమంలో నిజమైన అర్హులకే చెందేల చూడాలని ఈ సందర్భంగా ప్రభాకర్ వార్డు కమిటీ సభ్యులను,అధికారులను కోరారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**వేములపల్లి జనవరి 23 ( మనం న్యూస్ ):** ఆసుపత్రికి వైద్య సేవల కోసం వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. రోగులకు వైద్య సేవలు అందించడంతో పాటుగా సాధారణ ప్రసవాలను పెంచేందుకు గర్భిణులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని సుచరిత, సూపర్వైజర్ శాంతమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ అరుణ, స్టాఫ్ నర్స్ శాంత, నాగమణి తదితరులు ఉన్నారు.

## రసా బసగా గ్రామసభ







**మేళ్లచెరువు జనవరి 23 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ఆరు గ్యారంటీల పథకం అమలుకై గురువారం మేళ్లచెరువు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఎన్నడూ లేనంతగా గ్రామ సభకు వందలాదిలో ప్రజలు హాజరయ్యారు. ఈ గ్రామ సభలో పథకాల కు అర్హులైన వారి పేర్లు, తొలగించబడిన వారి పేర్లు, దరఖాస్తు చేసిన వారి పేర్లు ఆద్యంతం పేర్లు చదవడంతోనే గ్రామసభ కాస్త ముగిసిపోయింది. గ్రామసభ జరుగుతుండగానే ప్రజల వాదోప వాదనలతో రసాభసగా మారింది. పథకాలన్నీ అర్హులకు కాకుండా అనర్హులకే కేటాయించారని, కొంతమంది అధికారులు చేతివాటం ప్రదర్శించి తమకు అనుగుణంగా ఉన్న వారి పేర్లను ఎంపిక చేశారని ప్రజలు అధికారులపై ధ్వజమెత్తారు. గ్రామసభ జరుగుతుండగానే జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు హాజరై, పథకాల పనితీరుపై ప్రజలకు తెలియజేశారు. దీనిపై సంతృప్తి చెందని ప్రజలు అడిషనల్ కలెక్టర్ ముందు కూడా తమ వాదాలను విని పించారు. వరదలో మునిగిపోయిన పంటలకు నష్టపరిహారం విషయంలో స్థానిక వ్యవసాయ అధికారి ఒకరు చేతివాటం ప్రదర్శించి, నిజమైన అర్హులకు అన్యాయం చేశాడని కొంతమంది రైతులు సంబంధిత అధికారిపై తిరగబడ్డారు. ఎన్నో ఆశలతో వచ్చిన ప్రజలకు అధికారుల సభ నిర్వహణపై అసంతృప్తి చెందారు. పథకాలు రాని ప్రజలు జిరాక్స్ సెంటర్ల వద్ద పడికాపులు కాస్తూ తమ దరఖాస్తులను సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండలాధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## జన్పహడ్ ధర్గాలో గంధం ఊరేగింపు

**సూర్యాపేట జనవరి 23 (మనం ప్రతినిధి)** నేడు జాన్పాడుదర్గాలో గంధం ఊరేగింపు సందర్భంగా ఆధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. జిల్లా కల్టెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారుల్ని ఆదేశించారు. గురువారం కల్టెక్టరేట్ కార్యాలయం నుండి వేబేక్స్ ద్వార సంబందించిన ఆదికాలతో విసి నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పాలు సూచనలు చేస్తూ 24,25, లలో భక్తులు అధికంగా వస్తున్నందున ఆధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆన్ని సౌకర్యాలు కల్పించాలని భక్తుల లకు ఇబ్బందులు కలగకుండాచుడాలని తెలిపారు. విద్యుత్ నిరంతర సరఫరా.పంచాయతీ సిబ్బంది దర్గా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులు అధిక సంఖ్య లో వస్తారని పోలీసులు బందోబస్తు జాగ్రత్త నిర్వహించాలన్నారు. వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వైద్యులు 24 గం అందుబాటులో ఉండాలన్నారు జాన్పాడ్ దర్గా ఉర్సు కార్యక్రమం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కల్టెక్టర్ పేర్కొన్నారు.

## నేతాజీ జీవితం నేటి యువతకు ఆదర్శం

- **రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని**
- **కడగడ లాడించిన మహోన్నత వ్యక్తి నేతాజీ**
- **బిజెపి హుజూర్నగర్ ఇంచార్జ్ చల్లా శ్రీలత రెడ్డి**



**నేరేడుచర్ల జనవరి 23 మనం న్యూస్:** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భారత స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం నేటి యువతరానికి ఆదర్శమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు హుజూర్నగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణం బిజెపి కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు.జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బ్రిటిష్ వలస పాలకులను తరిమికొట్టడం కోసం ఆజాద్ హింద్ పౌజ్ స్థాపించి సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ దేశాల మద్దతు కూడగడుతూ బ్రిటిష్ సైన్యానికి ముఖ్యమటలు పట్టించిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అంతటి గొప్పటి నాయకుడి ఆశయాలను ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశభక్తితో రాణించాలని ఆమె కోరారు. అనంతరం పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నేతాజీ నీ ఆదర్శంగా తీసుకోవాలని అందరూ దేశ ఐక్యతకు కృషి చేయాలన్నారు. పాటుపడాలని, తెలియజేయగా మండల అధ్యక్షులు గొడ్డేటి పవన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం సాధించడంలో సుభాష్ చంద్రబోస్ త్యాగాన్ని ధైర్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి పార్తనబోయిన విజయ్ కుమార్ పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ళ రామమూర్తి జూలూరి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి పగిడి శ్రీనివాస్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి ,మండల, పట్టణ బూత్ అధ్యక్షులు పుల్లెంల సతీష్ గౌడ్ ఏమిరెడ్డి శంకర్ రెడ్డి కాలం నాగయ్య ఎడవల్లి సైదిరెడ్డి , కాల్వ సైదులు, కిరణ్ కుమార్ కటికోల వినయ్ గౌడ్ , దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గోల్ తండా 3వ అంగన్వాడీ కేంద్రాన్ని విలీనం చేసిన అధికారులు



**అనంతగిరి జనవరి 23 (మనం న్యూస్):** మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో గల మూడవ అంగన్వాడి కేంద్రాన్ని 1వ అంగన్వాడి కేంద్రానికి విలీనం చేసినట్లు సిడిపిఓ పారిజాత తెలిపారు.గురువారం గోల్ తండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను ఆమె సందర్శించగా మూడవ అంగన్వాడి కేంద్రానికి చెందిన టీచర్ విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పలుమార్లు షోకాజ్ నోటీసులు జారీచేశామని తను పద్ధతులు మార్చుకోకపోవడంతో తదుపరి చర్యల నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారికి రిపోర్ట్ చేశామనీ సదురు అంగన్వాడీ టీచర్ అప్స్కాండ్ లో ఉండడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా అదేవిధంగా ప్రీ స్కూల్ పిల్లలు ముగ్గురే ఉండడంతో ఒకటవ కేంద్రంలో విలీనం చేసినట్లు చెప్పారు. పిల్లలకి పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం అందించాలని పిల్లల సంఖ్యను అంగన్వాడీలో పెంచే విధంగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ ప్రెసిడెంట్ ప్రైమరీ ప్రిన్సిపాల్ మోతిలాల్ బానోతు బాబు నాయక్ టీచర్ శ్రీదేవి అంగన్వాడి టీచర్ గంగా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే...

- కొందరు చిల్లర గాళ్లు అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు అలాంటి వారికి భయపడేది లేదు...
- మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...





**వలిగొండ, జనవరి 23(మనం న్యూస్):** గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా గ్రామాలకు వెళ్లి గ్రామసభల ద్వారా వారి సమస్యలను అడిగి తెలుసుకుంటుందని గ్రామంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి నేరుగా ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కాని అది కొందరు గిట్టని వారు గ్రామసభలను అడ్డు తగిలే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి చిల్లరగాళ్లకు భయపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం వలిగొండ, రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయనతో పాటు భువనగిరి నకిరేకల్ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసి ఏ ఒక్క సమస్యను కూడా పట్టించుకోలేని ఆయన ధ్వజమెత్తారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు కావలసిన పథకాలను గతంలో ఎవరు కూడా ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోలేదని కానీ తమ ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ఆర్జీలను స్వీకరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. 10 సంవత్సరాల నుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం తమ ప్రభుత్వం 40 లక్షల రేషన్ కార్డులు ఇచ్చేందుకు సన్నదమయ్యామని ఆయన అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం రుణమాఫీని విస్మరించి రైతులను మోసం చేసిందని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల లోపు రుణమాఫీ చేసి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిందని ఆయన స్పష్టం చేశారు. ఇంకా రైతు భరోసా ద్వారా జనవరి 26 నుండి రైతుల ఖాతాల్లో ఎకరానికి 12000 వేల రూపాయల చొప్పున వేసేందుకు నిధులు సమకూర్చడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అలాగే సన్న, చిన్న కార్ రైతులకు గతంలో పనిముట్లను ఇవ్వడాన్ని విస్మరించిందని కానీ మా ప్రభుత్వం పనిముట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఆయిల్ ఫామ్ తోటలను పెంచేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ తోటల ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని అన్నారు. సన్నాలు పండించిన రైతులకు దేశంలోనే ఎక్కడ లేని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా 500 రూపాయలు బోనస్ కింద ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే కొందరు ప్రభుత్వాన్ని వ్యతిరేకించే విధంగా రైతుల పట్ల ప్రేమ ఉన్నట్లు పనికిమాలిన దీక్షలు చేస్తున్నారని అలాంటివారిని తెలంగాణ రైతులు తిప్పికొడతారని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి, ర్యాలీ దృశ్యం

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందని ఆయన అన్నారు. అలాగే వలిగొండ, రామన్నపేట మండలాల మార్కెట్ అభివృద్ధి కోసం భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి రెండు కోట్లు వేదిక మీదనే అడగగా మంత్రి వెంటనే మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి కాలువలను పూర్తిగా విస్మరించిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఒక్క భీమలింగం కాలువ కోసమే 260 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా పిల్లాయిపల్లి 95 కోట్లు, ధర్మారెడ్డి పల్లి కాలువకు 165 కోట్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. అదేవిధంగా మూసి ప్రక్షాళనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగం మూసి వద్దకు వచ్చి పాదయాత్ర చేపట్టి మూసి కాలుష్యంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా బిల్డింగ్ రోడ్డు నిర్మాణానికి కూడా రెండు కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కాగా ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఆదరించి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గత ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందనుందని అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్గా భీమా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరి రెడ్డి మల్లారెడ్డి ఇంకా డైరెక్టర్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఫంక్షన్ హాల్ కు పెద్ద ఎత్తున ర్యాలీతో వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, మచ్చగిరి గుట్ట చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, నాయకులు భారత రాజ్, బాల్ నరసింహ, పబ్బు ఉపేందర్ బోస్, గరిసె రవి, గంగాపురం సతీష్ గౌడ్, బత్తిని లింగయ్య, సహదేవ్, పలుసం సతీష్ గౌడ్, బిల్దే నాగేశ్వర్, కాసుల వెంకన్న, ఐటిపాముల రవీంద్ర, మాదా శంకర్ గౌడ్, కొండూరు భాస్కర్, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు నిబంధనను ఎత్తివేయాలి



- సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

**పెన్ పహాడ్ జనవరి 23 (మనం న్యూస్):** భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హత పథకం అర్హతకు ఉపాధి హామీ పని ఏడాదికి కనీసం 20 రోజులు చేయాలని నిబంధనలను వెంటనే తొలగించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం సిఐటియు, సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని లింగాల గ్రామంలో ప్రజా పాలన జరిగిన గ్రామ సభలో ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ కు వినతి పత్రం అందించి మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 20 రోజులు పని పొందిని కుటుంబాల లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాల ను ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టిం చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమ ంలో సిపిఎం గ్రామ కార్యదర్శి రణపంగ బుచ్చి రాములు, మాజీ ఉపసర్పంచ్ మామిడి బిక్షం, బిఆర్ఎస్ మండల నాయకుడు రణపంగ నరస య్య, లొడంగి మధు, పుల్లయ్య,ఇంజమూరి వెంక న్న, రణపంగ అనీల్, రణపంగ దేవమ్మ, సైదులు, వివిధ రంగాల కార్మికులు,తదితరులు పాల్గొన్నారు...

## కళాకారుని కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

- పరామర్శించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తానని హామీ



**పర్వతగిరి, జనవరి 23, మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ ,భాష సాంస్కృతిక శాఖ,దేవాదాయశాఖ మరియు చలనచిత్ర ప్రముఖ రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ప్రభుత్వ ఆమోదిత చిందు యక్షగానం కళాకారుడు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన గడ్డం సైదులు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతుండగా వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు , విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు గురువారం పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రామాయణ, మహాభారతం వంటి యక్షగాన ప్రదర్శనలతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అయిన బాల్యవివాహాలు,మూఢనమ్మకాలు పై చైతన్య సదస్సు,ఆశ(ఎయిడ్స్),రైతు సంక్షేమం, ఆపరేషన్ డెంగ్యూ-దోమల నివారణ,కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, జల సంరక్షణ, మన ఊరు-మన చెరువు సంక్షేమ కార్యక్రమాలు పై తెలంగాణా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ,తెలంగాణా రాష్ట్ర-భాష సాంస్కృతిక శాఖ మరియు దేవాదాయశాఖ చలనచిత్ర- (వర్షం,సమ్మక్క సారక్క, అదివిష్ణు) ఆకాశవాణి, దూరదర్శన్,ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన బృందంగా 4 దశాబ్దాలుగా అనేక ప్రదర్శనలు గడ్డం సైదులు చేశారు. అయినప్పటికీ గత పది సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వంలో ఏ ఒక్కరోజు గుర్తింపు ఇచ్చింది లేదు, ప్రస్తుత పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అలాగే జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందే అవార్డును అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొనికి కొమురయ్య,వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు కత్తుల శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ కత్తుల శ్రీశైలం, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలు పాటించాలి

**వరంగల్ జిల్లా జనవరి 23,** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2025 పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిసిపి రవీందర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి ,డిసి ఎస్ ఓ కిష్టయ్య గార్లతో పాటు పెట్రోల్ బంక్ యజమానుల తో సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నో హెల్మెట్ - నో పెట్రోల్ అనే నిబంధనలు పెట్రోల్ బంక్ యజమానులు పాటించాలని అన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు ట్రాఫిక్ నిబంధనల బోర్డులను ప్రదర్శించి వాహనదారులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

ఆర్టీఏ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను అరికట్టాల్సిందిగా ప్రజలకు అవేర్నెస్ కల్పించాలని ఆర్టీఏ అధికారులను ఆదేశించడమైనది. రోడ్డు రవాణా సంస్థ వారు ప్రజల అవేర్నెస్ కల్పించాలని వారు ప్రతి వాహన




శోధకులకు హెల్మెట్ తప్పనిసరి సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని రోడ్డు దాటడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడప కూడదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడ పరాదు, అతివేగం ప్రమాదకరం , నిర్లక్ష్యం ఓవర్టేక్ చేయరాదు అనే స్లొగన్స్ ను అడుగడుగునా ఏర్పాటు చేసేలా రోడ్డు మూల మలుపులకు జాగ్రత్తగా వెళ్లవలసిందిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా ఆర్టీఏ అధికారులకు సూచించారు.ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు డ్రైవింగ్ పైన అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆర్టీఏ అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు పెట్రోల్ బంక్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ పెట్రోల్ బంక్ డీలర్లు, పౌర సరఫర అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ 128వ జయంతి వేడుకలు



జయంతి వేడుకల దృశ్యం

**ఆత్మకూర్(ఎం), జనవరి 23 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షా కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ, అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడే నగేష్, యాస కవిత ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్, లోడి వెంకటయ్య, ఎలగందుల శ్రీనివాస్, లోడి శంకర్, పాశం అనంతరెడ్డి, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, దొంతరబోయిన భాస్కర్, సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ, బూడిద శేఖర్, తవిటి రాజు, ఎలగందుల మహేష్, ఆరే శ్రీకాంత్, చిత్తర్ల అనిల్, బత్తిని ప్రదీప్, మల్లం నవీన్, గుండెగాని కిరణ్, యాస మహేందర్ రెడ్డి, మాధ మచ్చగిరి, గడ్డం సతీష్, నాతి మల్లికార్జున్, గట్టు విశాల్, యాస మహేష్, గడ్డం హరీష్, మాధ నరేష్, పైళ్ల మహేష్, వనం పరమేష్, పైళ్ల మహేష్, ఎలిమినేటి అభినయ్, కందడి మధు, ఎలగందుల వినయ్, ఎలగందుల సాయి, దిగోజు భరత్, ఎండీ అడ్డు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

- రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ
- ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులో ఏవరి జోక్యం ఉండదు
- రుణమాఫీ కానీ రైతులకు తీపి కబురు
- సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలి
- రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హుస్నాబాద్,జనవరి 23,(మనం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని ఏవరూ కూడా ఆందోళన చెందవద్దు అని రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలో 15 వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో పాల్గొన్నారు. ఎల్లమ్మ చెరువు నుంచి పందిళ్ల బ్రిడ్జి వరకు రూ.3 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మించనున్న బి.టి.రోడ్డుకు శంకుస్థాపన చేసారు. 6 వ వార్డులో రైతు వేదిక వద్ద రూ.45 లక్షల నిర్మాణ వ్యయంతో నిర్మించనున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్ర భవనం, రూ.45 లక్షలతో రీడింగ్ రూం నిర్మాణానికి శంకుస్థాపన, ఎల్లమ్మ బజార్ వద్ద రూ.45 లక్షల నిర్మాణ వ్యయంతో మినీ స్పోర్ట్స్ హాల్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం శంకుస్థాపన చేసారు. ఎడ్ల బండి మీద మంత్రి పొన్నంను ఎక్కించి స్వాగతం పలికి రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేసారు. నాగలిని బహుకరణ చేసారు. ఆనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరీలో తన జోక్యం ఉండదని స్పష్టం చేసారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తు స్వీకరించి అర్హులను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు. దానికి అనుగుణంగా సాఫ్ట్‌వేర్‌ను తయారు చేస్తున్నామని తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చిలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ముందు అధికారులు, తన దృష్టికి సమస్యను తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆనంతరం వ్యవసాయ మార్కెట్లో కందుల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రారంభించారు. రైతులందరూ కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా వైశ్యసంఘ అధ్యక్షుడు కొత్త శ్రీను, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ-రవీందర్, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత - సత్యనారాయణ, వాల సుప్రజ, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న లావణ్య-సది, కొంకటి నళినిదేవి, కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి, రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, పట్టణ మాజీ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

మౌళిక వసతులకు రూ.52 లక్షలు... జడ్పీహెచ్ఎస్ పోతారం(ఎస్) పాఠశాలను మంత్రి పొన్నం గురువారం సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.52 లక్షలు మంజూరు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు అదనపు తరగతులు, కాంపౌండ్ వాల్, మరుగుదోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నీటి నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి క్రీడలు, చదువుల్లో సైతం ఉన్నత స్థాయికి చేరేలా బోధించాలన్నారు. మధ్యాహ్న భోజనం రుచికరమైన అందించాలని ప్రిన్సిపల్ మనీలాకు ఆదేశాలు జారీ చేసారు.

## పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత నూరు శాతం పెంచాలి



జూమ్ మీటింగ్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**భువనగిరి, జనవరి 23(మనం న్యూస్):** మార్చి 2025 లో జరగబోవు పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా తయారు చేయాలని గురువారం జిల్లా కలెక్టరు హనుమంతరావు ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఆదర్శ పాఠశాలల, కేజీబీవీలు మరియు సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జూమ్ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగినది. పదవ తరగతి ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని తెలియజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ముఖ్యంగా సి గ్రేడ్ విద్యార్థులను పరీక్షలో ఉత్తీర్ణలయ్యే విధంగా ఉపాధ్యాయులచే తర్ఫీదు ఇవ్వాలని సూచన చేశారు. విద్యార్థులకు పంపిణీ చేయబడిన అభ్యాస దీపికల ద్వారా ప్రాక్టీస్ చేయించాలని, తరచూ స్లిప్ టెస్ట్ లు పెట్టి వారిలో పరీక్షల పట్ల భయం తొలగించాలని సూచించారు. ఉదయము మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, సహాయ సంచాలకులు ఎన్ ప్రశాంత్ రెడ్డి, జిల్లా కామన్ పరీక్షల సెక్రటరీ పాండు నాయక్, అకడమిక్ మానిటరింగ్ అధికారి జె శ్రీనివాసులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, కమ్యూనిటీ మొబైల్జింగ్ కోఆర్డినేటర్ లింగారెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్..
# శ్రీలంకను చిత్తు చేసిన భారత్

అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం జరిగిన మ్యాచ్ లో శ్రీలంకను భారత్ 60 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి టోర్నీలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (49; 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకుంది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక.. భారత బౌలర్ల ధాటికి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 58 పరుగులకే పరిమితమైంది. లంక టాప్-5 బ్యాటర్లలో ఒక్కరూ రెండంకెల స్కోరు చేయలేదు. ఆరో స్థానంలో వచ్చిన రష్మిక సెవ్వండి (15) టాప్ స్కోరర్. టీమ్ఇండియా బౌలర్లలో షబ్నమ్ 2, జోషిత 2, పరుణికా సిసోధియా 2, ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. భారత బ్యాటర్లలో ఓపెనర్ త్రిష మినహా ఎవరూ పెద్ద స్కోర్లు చేయలేదు. కెప్టెన్ నిక్కి ప్రసాద్ (11), మిథిలా వినోద్



(16), జోషిత (14) రన్స్ చేశారు. కమలిని (5), భవికా (7), ఆయుషి (5) నిరాశపర్చారు. లంక బౌలర్లలో ప్రముది, ఏసేని తలగునె, లిమాన్స తిలకరత్న రెండేసి వికెట్లు పడగొట్టగా.. రష్మిక, చామోడి ప్రభోద, మనుడి నానయక్కర ఒక్కో వికెట్ తీశారు.

## క్రిస్ మార్టిన్‌ను కలిసిన సచిన్..!

'కోల్డ్‌ప్లే' సింగర్ క్రిస్ మార్టిన్ను భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ కలిశారు. లిటిల్ మాస్టర్ స్థాపించిన ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవానికి మార్టిన్ హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. క్రిస్ మార్టిన్ భారత్ లో వరుసగా కాన్సర్ట్ లు నిర్వహిస్తున్నారు. జనవరి 25, 26 తేదీల్లో గుజరాత్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో షో చేయనున్నారు. భారత్లోనే ఉన్న ఆయన.. తాజాగా 'సచిన్ తెందూల్కర్ ఫౌండేషన్' వార్షికోత్సవానికి హాజరయ్యారు. సతీమణి అంజలి, కుమార్తె సారాతో పాటు సచిన్ ఆయనను కలిశారు. ఆ ఫొటోలను క్రికెట్ దిగ్గజం అభిమానులతో పంచుకోవడంతో పాటు.. ఐదేళ్లలో తమ ఫౌండేషన్ సాధించిన విజయాలను వివరించారు. ''క్రీడలు, ఆరోగ్యం, విద్యను చిన్నారులకు అందించిన మా ఫౌండేషన్ ఐదేళ్లు పూర్తి చేసుకుంది. ఇది ప్రారంభమే అయినప్పటికీ పురోగతి పట్ల గర్వంగా ఉంది. భాగస్వాముల దార్శనికతతోనే ఇదంతా సాధ్యపడింది'' అని సచిన్ పోస్టులో పేర్కొన్నారు.




## 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

## రెండో భారత బ్యాటర్‌గా అభిషేక్ శర్మ రికార్డు

ఇంగ్లాండ్ తో ఐదు టీ20ల సిరీస్ లో భాగంగా బుధవారం జరిగిన తొలి మ్యాచ్ లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ సరిగ్గా 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 12.5 ఓవర్లలోనే అందుకుంది. ఓపెనర్ అభిషేక్ శర్మ (79; 34 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్ లు) దంచికొట్టాడు. అతను 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోవడం విశేషం. ఈ మెరుపు ఇన్నింగ్స్ తో టీ20ల్లో ఇంగ్లాండ్ పై భారత్ తరఫున రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలోనే కేఎల్ రాహుల్ (27 బంతులు) రికార్డును బ్రేక్ చేశాడు. 2018లో మాంచెస్టర్ లో జరిగిన టీ20లో ఇంగ్లాండ్ పై రాహుల్ 27 బంతుల్లోనే అర్ధ శతకం చేశాడు. ఈ జాబితాలో యువరాజ్ సింగ్ (12 బంతుల్లో) అగ్రస్థానంలో ఉన్నాడు. 2007 టీ20 ప్రపంచ కప్ లో యువీ ఈ ఫీట్ సాధించాడు.

**వారి కోచింగ్లో రాటుదేలాను**

భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ తన బ్యాటింగ్ లో మెరుగైన ప్రదర్శనకు ముగ్గురి కోచింగ్ దోహదం చేసిందన్నాడు. అందులో చిన్నప్పటి నుంచి ఇష్టపడిన యువరాజ్ సింగ్ ఉన్నాడని వ్యాఖ్యానించాడు. ఎస్ఆర్హెచ్ తరఫున ఆడటం కూడా కలిసొచ్చిందని తెలిపాడు. ''యువరాజ్ సింగ్ తో ఎప్పట్నుంచో కలిసి పని చేస్తున్నా. ఆ తర్వాత బ్రియాన్ లారాతో వర్క్ చేశా. సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున కోచ్ గా ఉన్నప్పుడు నాకు చాలా సాయం చేశాడు. డానియల్ వెట్టోరి కోచింగ్ లోనూ నా నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నా. స్వేచ్ఛగా ఆడమని మాత్రమే చెబుతాడు. షాట్లు కొట్టేటప్పుడు దానిని పాటిస్తా. యువరాజ్, బ్రియాన్ లారా తర్వాత ఇప్పుడు గౌతమ్ గంభీర్ సూచనలు నాపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఎలా ఆడినా నాకు మద్దతుగా నిలిచారు. మెరుగైన ప్రదర్శన చేసేందుకు అవసరమైన సూచనలు ఇస్తారు'' అని అభిషేక్ వెల్లడించాడు.

## ఎదురులేని సినర్

డిఫెండింగ్ ఛాంపియన్ యానిక్ సినర్ (ఇటలీ) ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీఫైనల్ కు దూసుకెళ్లాడు. ఏకపక్షంగా సాగిన క్వార్టర్ ఫైనల్లో అతడు 6-3, 6-2, 6-1తో ఎనిమిదో సీడ్ డిమినార్ (ఆస్ట్రేలియా)ను చిత్తు చేశాడు. ప్రపంచ నంబర్ వన్ సినర్ జోరు ముందు డిమినార్ నిలవలేకపోయాడు. నాలుగో గేమ్ లో బ్రేక్ తో తొలి సెట్లో పైచేయి సాధించిన సినర్.. తొలి, అయిదో గేముల్లో బ్రేక్ లతో రెండో సెట్ ను సొంతం చేసుకున్నాడు. దూకుడు మరింత పెంచుతూ మూడో సెట్లో మూడుసార్లు డిమినార్ సర్వీసును బ్రేక్ చేసి విజేతగా నిలిచాడు. తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సినర్.. మ్యాచ్ లో 27 విన్నర్లు కొట్టాడు. డిమినార్ 26 అనవసర తప్పిదాలు చేశాడు. సినర్ సెమీఫైనల్లో 21వ సీడ్ షెల్టన్ (అమెరికా)ను ఢీకొంటాడు. క్వార్టర్ ఫైనల్లో షెల్టన్ 6-4, 7-5, 4-6, 7-6 (7-4)తో సొనెగో (ఇటలీ)పై విజయం సాధించాడు. మ్యాచ్ లో అతడు 9 ఏస్లు, 54 విన్నర్లు కొట్టాడు. షెల్టన్కు ఇది తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీఫైనల్. మహిళల సింగిల్స్ లో స్వైటెక్ (పోలెండ్)కు ఎదురులేకుండా పోయింది. జోరు కొనసాగిస్తూ ఆమె చాలా తేలికగా సెమీఫైనల్లో ప్రవేశించింది. ఏమాత్రం పోటీ లేని క్వార్టర్ ఫైనల్లో స్వైటెక్ 6-1, 6-2తో ఎనిమిదో సీడ్ ఎమ్మా నవారో (అమెరికా)ను చిత్తుగా ఓడించింది. అయిదు సార్లు ప్రత్యర్థి సర్వీసును బ్రేక్ చేసిన స్వైటెక్.. మ్యాచ్ లో 15 విన్నర్లు కొట్టింది. నవారో 22 అనవర తప్పిదాలు చేసింది. స్వైటెక్ ఇప్పటివరకు టోర్నీలో ఒక్క సెట్ ను చేజార్చుకోకపోవడం గమనార్హం. మొత్తంగా 14 పాయింట్లను మాత్రమే కోల్పోయిందంటేనే ఆమె ధాటి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. స్వైటెక్ ఫైనల్లో చోటు కోసం 19వ సీడ్ మాడిసన్ కీస్ (అమెరికా)ను ఢీకొంటుంది. మరో సెమీఫైనల్లో కీస్ 3-6, 6-3, 6-4తో స్వితోలినా (ఉక్రెయిన్)ను ఓడించింది. తొలి సెట్ కోల్పోయాక కీస్ బలంగా పుంజుకుంది. ప్రత్యర్థిపై ఆధిపత్యాన్ని ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకుంది. మ్యాచ్ లో ఆమె ఆరు ఏస్ లు, 49 విన్నర్లు కొట్టింది.



## సింధు పరాజయం


ఇండోనేసియా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీలో భారత స్టార్ షట్లర్ పి.వి.సింధుకు చుక్కెదురైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లోనే సింధు నిష్క్రమించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్ లో 12వ ర్యాంకర్ సింధు 20-22, 12-21తో తిన్ నుయెన్ (వియత్నాం) చేతిలో పరాజయం చవిచూసింది. 37 నిమిషాల పాటు సాగిన పోరులో భారత క్రీడాకారిణిపై 32వ ర్యాంకర్ నుయెన్ పైచేయి సాధించింది. మిక్స్డ్ డబుల్స్లో ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో జోడీ ప్రిక్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. తొలి రౌండ్లో ధ్రువ్- తనీషా జంట 21-18, 21-14తో అద్నాన్ మౌలానా- ఇందా కాహ్యా (ఇండోనేసియా) జోడీపై గెలుపొందింది. రోహన్ కపూర్- రుత్విక శివాని జోడీ 9-21, 13-21తో గ్రెగొరీ మేర్స్- జెనీ మేర్స్ జంట చేతిలో పరాజయం చవిచూసింది. లక్ష్యసేన్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రవేశించాడు. ఏకపక్షంగా సాగిన తొలి రౌండ్లో లక్ష్యసేన్ వరుస గేమ్ ల్లో 21-9, 21-14తో తకుమ ఒబాయిషి (జపాన్)పై గెలిచాడు. కిరణ్ జార్జ్ 12-21, 10-21తో జిన్ జియోన్ (కొరియా) చేతిలో, ఆయుష్ శెట్టి 19-21, 19-21తో షె యుకి (చైనా) చేతిలో పరాజయం చవిచూశారు.




మనం మూవీ+ manammovie

## విజయ్ 12 అవైటెడ్ టీజర్ ఆరోజున!?

విజయ్ దేవరకొండ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో టాలెంటెడ్ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో భారీ ప్రాజెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి ఒక సరైన ట్రీట్ కోసం అభిమానులు ఎప్పుడు నుంచో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వాటిలో మెయిన్ గా సినిమా టైటిల్ సహా టీజర్ కట్ కోసం కూడా ఒకటి. అయితే దీనిని ఎప్పుడో రివీల్ చేస్తామని మేకర్స్ చెప్పారు కానీ అది ఇంకా రాలేదు. అయితే ఫైనల్ గా దీనికి డేట్ లాక్ అయినట్టుగా తెలుస్తోంది. దీని ప్రకారం ఈ సినిమా టీజర్ ని ఫిబ్రవరి 7న లాంచ్ చేస్తున్నట్టుగా ఇపుడు తెలుస్తోంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది.



## పాత్రికేయురాలిగా 'పూజ!

పాత్రల ఎంపికలో ప్రత్యేకతను చూపిస్తూ.. హిందీ, తమిళ చిత్రాల్లో జోరు ప్రదర్శిస్తున్న కథానాయిక పూజా హెగ్డే. ప్రస్తుతం ఆమె, బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'దేవా'. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రోషన్ ఆండ్రూస్ తెరకెక్కిస్తున్నారు. విడుదల సమయం దగ్గర పడుతున్న వేళ ప్రచార పర్వాన్ని వేగవంతం చేస్తోంది చిత్రబృందం. తాజాగా ఈ సినిమాలోని మోషన్ పోస్టర్ ను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. ఇందులో రౌడీ పోలీసు అధికారిగా సినీ ప్రియులను ఆకట్టుకుంటున్నారు షాహిద్. ఈ సినిమాలో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ గా పూజ కనిపించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాల సమాచారం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రేక్షకుల అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. రాయ్ కపూర్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది.



## ఆర్జీవీకి 3 నెలల జైలు శిక్ష..




సంచలనాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కోసం అందరికీ తెలిసిందే. అయితే తాను లేటెస్ట్ గానే తన గాడి తప్పిన జీవితాన్ని కొత్తగా స్టార్ట్ చేస్తానని భారీ సినిమా కూడా అనౌన్స్ చేశారు. కానీ ఈ మార్పు రాకముందు చేసిన కొన్ని పనులు మాత్రం తనకి ఇపుడు ఎఫెక్ట్ అవుతున్నాయి అని చెప్పాలి. అలా ఓ కేసులో ఇపుడు రామ్ గోపాల్ వర్మ మూడు నెలలు జైల్లో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అయితే మరిన్ని డీటెయిల్స్ లోకి వెళితే 2018 లో రామ్ గోపాల్ వర్మపై మహేష్ చంద్ర మిశ్రా అనే వ్యక్తి వర్మ కంపెనీకి వ్యతిరేకంగా కేసు వేయడం జరిగింది. ఇరువురి నడుమ ఆర్థిక లావాదేవీల విషయంలో వర్మ ఇచ్చిన చెక్ బౌన్స్ కావడంతో మిశ్రా కేసు ఫైల్ చేయగా 2022 లో వర్మ మధ్యంతర బెయిల్ కూడా తెచ్చుకున్నారట.

కానీ కేసు నడుస్తున్నప్పటికీ మధ్యలో వర్మ హియరింగ్ లకు తరచూ గైర్హాజరు అవ్వడం కూడా చేయడంతో ఇపుడు ముంబై అంధేరి కోర్ట్ వారు నాన్ బెయిలబుల్ 3 నెలల జైలు శిక్ష విధించారు. సెక్షన్ 138 ప్రకారం తనకి మూడు నెలల జైలు శిక్షతో పాటుగా 3.72 లక్షల జరిమానా కూడా అంధేరి కోర్టు విధించింది. ఒకవేళ ఈ మొత్తం కానీ కట్టని పక్షంలో మరో మూడు నెలలు జైల్లో ఉండాల్సిందే అని తీర్పునిచ్చినట్టు కన్ఫర్మ్ అయ్యింది.

## బాలయ్య కోసం అనిరుధ్.. ఒకటి కాదు రెండు..?

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన రీసెంట్ మూవీ 'డాకు మహారాజ్' సంక్రాంతి బరిలో రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాను దర్శకుడు బాబీ కొల్లి డైరెక్ట్ చేయగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇక ఈ సినిమా తర్వాత బాలయ్య నెక్స్ట్ చిత్రాలపై సినీ సర్కిల్స్లో చర్చ సాగుతోంది. బాలయ్య చేయబోయే నెక్స్ట్ చిత్రాలకు తమిళ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఒక సినిమాకు కాకుండా బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలకు అనిరుధ్ మ్యూజిక్ ఇవ్వనున్నాడట. ఇప్పటికే బాలయ్య తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' మూవీలో ఓ కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనున్నాడు. ఇక దీంతో పాటు యంగ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో మరోసారి బాలయ్య సినిమా చేయనున్నాడని.. దీనికి కూడా అనిరుధ్ సంగీతం అందించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇలా బ్యాక్ టు బ్యాక్ బాలయ్య చిత్రాలకు అనిరుధ్ సంగీతం అందించబోతున్నాడనే టాక్ వినిపిస్తోంది. మరి ఈ వార్తల్లో ఎలాంటి నిజం ఉందో తెలియాలంటే అధికారికంగా ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



## వివాదంలో సింగర్ మధు ప్రియ..

ఆడపిల్లనమ్మా నేను ఆడపిల్లనాని' అనే సాంగ్ తో గుర్తింపు తెచ్చుకున్న సింగర్ మధుప్రియ. తన మధురమైన వాయిస్ తోనే ఫేమస్ అయ్యారు. అయితే తాజాగా ఆమె వివాదంలో చిక్కుకున్నారు. తన ప్రైవేట్ ఆల్బమ్ కోసం భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో మధు ప్రియ సాంగ్ ను షూట్ చేశారు. అది కూడా ఆలయం గర్భగుడిలో కావడంతో వివాదానికి దారితీసింది. దీంతో మధు ప్రియ తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గర్భగుడిలో సింగర్ మధు ప్రియ ప్రైవేట్ ఆల్బమ్ కోసం షూటింగ్ చేయడంపై భక్తులు మండిపడుతున్నారు. గుడి తలుపులు మూసి గర్భగుడిలో చిత్రీకరణ జరపడంపై మధుప్రియపై విమర్శలు చేస్తున్నారు. గర్భగుడిలో షూట్ కు అనుమతి ఎవరు ఇచ్చారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆలయంలో మధు ప్రియ పాట పాడుతున్న వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

**సంక్రాంతికి వస్తున్నాం సాంగ్ పాడిన మధుప్రియ..**

కాగా.. సింగర్ మధు ప్రియ ఇటీవల రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం మూవీలో గోదారి గట్టుమీద సాంగ్ ను ఆలపించారు. ఈ పాటకు ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే యూట్యూబ్ లో రికార్డ్ స్థాయి వ్యూస్ తో దూసుకెళ్తోంది. ఈ సాంగ్ మేల్ వాయిస్ ను రమణ గోగుల పాడగా.. ఫీమేల్ వాయిస్ మధు ప్రియ పాడారు. ఈ సంక్రాంతికి విడుదలైన వెంకటేశ్ - అనిల్ రావిపూడి చిత్రం బాక్సాఫీస్ వద్ద సక్సెస్ఫుల్ గా రాణిస్తోంది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.